RNI.No. TELTEL/2015/65064

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Warangal, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Guntur




సంపుటి : 10 || సంచిక : 293 || వరంగల్ || శుక్రవారం, మే 09, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12


# ఆపరేషన్ సిందూరే
# మీకు సమాధానం



- దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు
- భారత్ వైపు కన్నెత్తి చూస్తే.. భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే
- ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు.. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు
- కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుంది

**హైదరాబాద్**

ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో చేపట్టిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర - మిగతా3లో



# వారికే హైడ్రా
# అంటే భయం



- హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రానివ్వొద్దనే 'హైడ్రా' తెచ్చాం
- దేశంలోని పలు మెట్రో పాలిటన్ నగరాల్లో జీవించలేని పరిస్థితులు నెలకొంటున్నాయి
- చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా వదలం
- పేదలు తమ కాలనీల వైపు రాకుండా కొందరు బలవంతులు అడ్డుగా గోడలు కడుతున్నారు
- ఆక్రమణదారులను అడ్డుకోవడానికే హైడ్రా
- 960 చెరువులు ఉండాల్సి ఉండగా, 461 చెరువులు కబ్జాలో ఉన్నాయి

**హైదరాబాద్**

పేదోళ్ల ఇళ్ల కూల్చడానికి హైడ్రా తెచ్చామని కొందరు ఆరోపణలు చేస్తున్నారని.. హైడ్రా అనేది కేవలం కూలగొట్టడానికి కాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన హైడ్రా పోలీస్‌స్టేషన్ ప్రారంభత్సోవ సభలో మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా వదలం అని స్పష్టం చేశారు. పేదలు తమ కాలనీల వైపు రాకుండా కొందరు బలవంతులు అడ్డుగా గోడలు కడుతున్నారు. ఆక్రమణదారులను అడ్డుకోవడానికే హైడ్రా" అంటూ ఆయన చెప్పుకొచ్చారు. దేశంలోని పలు మెట్రో పాలిటన్ నగరాల్లో జీవించలేని పరిస్థితులు నెలకొంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాని యొద్దని భావించి హైడ్రాను - మిగతా3లో

# సవాల్ చేస్తే చావుదెబ్బే..



- దేశ సమగ్రతే టాప్ ప్రయారిటీ: రాజ్‌నాథ్ సింగ్
- "మా సార్వభౌమత్వాన్ని ఎవరు సవాల్ చేయలేరు
- ఒక వేళ అలా అనుకుంటే ఊరుకునేది లేదు
- దాడులకు ప్రతి దాడులు తప్పవు.
- భారతదేశ సహనాన్ని పరీక్షించొద్దని పాక్ కు స్ట్రాంగ్ వార్నింగ్




# సంపాదకీయం

## భారత్ గట్టిగా ప్రతీకారం

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడికి 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ దాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్థాన్, పిఒకెలోని తొమ్మిది ఉగ్రస్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత విరుచుకుపడింది. 100 కు పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల స్థావరాలపై మెరుపుదాడులు చేయడంపై పహల్గాం బాధితులే కాదు, యావత్ భారత దేశం హర్షం వ్యక్తం చేస్తోంది. దాయాది శత్రువును ఏమార్చి, అత్యంత పకడ్బందీగా దాడులు చేయడంలో ప్రధాని మోడీ వ్యూహం కీలకంగా పనిచేసింది. మోడీ వ్యూహాన్ని ఎవరూ ముఖ్యంగా పాకిస్థాన్ అంచనా వేయలేకపోయింది. దాడులు ప్రారంభమయ్యే క్షణం వరకూ మోడీ ఎక్కడా తన హావభావాలు వ్యక్తం చేయలేదు. ఎంతో ప్రశాంతతతో గంభీరంగానే వ్యవహరించారు.

అంతవరకు అన్ని కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా దాడులు చేయించి పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేయించారు. బాలాకోట్ దాడులకు ముందుకూడా మోడీ ఈ విధంగానే ప్రశాంతంగా వ్యవహరించారు. పాక్ దృష్టి మరల్చి పెద్ద పులిలా పంజా విసిరి దెబ్బకొట్టడంలో ప్రధాని మోడీ మరోసారి పైచేయి సాధించారు. ఏమరపాటుగా పాకిస్థాన్ ఉన్నవేళ అదను చూసి పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పుల్వామా ఉగ్రదాడికి ప్రతీకారంగా 2019 ఫిబ్రవరి 26న బాలాకోట్‌పై భారత్ దాడులు చేసింది. ఆ దాడికి 48 గంటల ముందు ప్రధాని మోడీ ఎప్పటిలాగానే ఎంతో ప్రశాంతంగా తన పనుల్లో నిమగ్నమయ్యారు.

ఈసారి కూడా మంగళవారం రాత్రి ఎబిపి నెట్‌వర్క్ నిర్వహించిన 'ఇండియా ఎట్ 2047' సదస్సులో మోడీ మాట్లాడుతూ సింధు జలాలు మన దేశానివే అని, ఇకనుంచి వాటిని దేశం దాటనివ్వబోమని స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాల కోసమే వాటిని వినియోగిస్తామని స్పష్టం చేశారు. దాదాపు 30 నిమిషాల పాటు సాగిన ప్రసంగంలో, ప్రధాని మోడీ ముఖంలో ఎక్కడా ఆపరేషన్ సిందూర్ ఛాయలు కనిపించకపోవడం విశేషం. దేశవ్యాప్తంగా బుధవారం నాడు మాక్ డ్రిల్స్‌కు పిలుపు ఇవ్వడం యుద్ధ సన్నద్ధతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారనే సంకేతాలు వచ్చాయి తప్ప మెరుపుదాడుల ఆలోచనలు దాయాది పాకిస్థాన్ ఊహకు రాలేదు. ఈ నిశ్శబ్ద నిశీధి సమయ వ్యూహాన్ని నెరవేర్చడంలో మోడీ చాతుర్యత ప్రశంసలను పొందుతోంది. భారత్ గతంలో జరిపిన మెరుపుదాడుల కంటే ఇప్పుడు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ పూర్తిగా భిన్నమైంది. 2016లో ఉరి సంఘటన తరువాత నిర్వహించిన మెరుపుదాడులు, 2019లో బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్స్ సహా గతంలో ఎన్నడూ ఇటువంటి దాడులు చేపట్టలేదు.

సాంకేతికపరంగా ఈ ఆపరేషన్ అత్యంత బలమైనది. ఎంతో ఖర్చుతో కూడుకున్నది. అంతేకాదు ఉగ్రవాదం విషయంలో గతంలో అనుసరించిన వైఖరి పూర్తిగా మారిపోయిందనే బలమైన సంకేతం పాక్‌కు వెళ్లింది. ఉగ్రవాద మూలాలను పెకలించడంలో భారత్ ఎలాంటి వ్యూహమైనా రూపొందించి లక్షాన్ని సాధించగలదన్న వాస్తవాన్ని పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల నెట్‌వర్క్‌కు హెచ్చరించినట్టయింది. ఆపరేషన్ సిందూర్‌పై పహల్గాం బాధిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. మన కుమార్తె సిందూరమే ఆపరేషన్ సిందూర్ అని గర్వంగా చెప్పుకుంటున్నారు. ఆపరేషన్ ప్లాన్ అమలు చేసిన మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నారు. పది రోజుల్లోనే భారత్ ఈ విధంగా ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తుందని, పహల్గాం దాడిలో అమరులైన వారికి ఈ విధంగా ఆత్మశాంతి అందజేస్తుందని ఊహించలేకపోయామని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దేశమంతా ఆపరేషన్ సిందూర్‌కు జేజేలు పలుకుతూ పార్టీలకు, మతాలకు అతీతంగా సంబరాలు జరుపుకుంటున్నారు.

దాడికి బలైన సంతోష్ జగ్‌దలే భార్య ప్రగతి జగ్‌దలే ఈ ఆపరేషన్ పేరు వినగానే తన కళ్లల్లో నీళ్లుతిరిగాయి. మన కుమార్తెల సిందూరం తుడిచిపెట్టిన ఉగ్రవాదులకు ఇదే సరైన సమాధానం అని స్పందించారు. సంతోష్ జగ్‌దలే కుమార్తె అశ్విరి స్పందిస్తూ ఉగ్రవాదుల వల్ల సోదరీమణులు తమ సిందూరం కోల్పోయారని, దానికి గుర్తుగా ఈ దాడులకు ఆపరేషన్ సిందూర్ అని పేరు పెట్టడం హృదయాన్ని కదిలించిందని భావోద్వేగానికి గురయ్యారు. ఇంత బాధలోనూ ఈ ఆపరేషన్ వల్ల ఆనందపడుతున్నామన్నారు. ప్రతీకారం తీర్చుకోడానికి తెగువ చూపించిన ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ ఈ ఆపరేషన్ సిందూర్ దేశానికి గర్వకారణంగా అభివర్ణించారు.

పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం జరిపిన దాడులు గురించి ఇతర దేశాలకు భారత్ వెల్లడించింది. ఈ దాడులపై ప్రపంచ దేశాల నేతలు తమ స్పందన తెలియజేశారు. ప్రపంచానికి శాంతి కావాలి తప్ప ఘర్షణలు వద్దని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఇరుగుపొరుగు దేశాలైన భారత్, పాక్ సంయమనం పాటించాలని చైనా సూచించింది. అమాయకులపై దాడి చేసి దాక్కోవడం కుదరదనే విషయాన్ని ఉగ్రవాదులు తెలుసుకోవాలని ఇజ్రాయెల్ హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వం పిలుపుపై బుధవారం సాయంత్రం 4 గంటలకు దేశవ్యాప్తంగా 224 జిల్లాల్లోని 259 ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ ప్రారంభమైంది. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతోపాటు విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పిస్తున్నారు.

# భారత వీరత్వానికి ప్రతీక మహారాణా ప్రతాప్‌సింగ్



రాజస్థాన్‌లోని మెవార్ రాజ్య 13వ రాజు మహారాణా ప్రతాప్ 09 మే 1540న రాజపుత్ర కుటుంబానికి చెందిన ఉదయ్ సింగ్–జైనంత బాయి దంపతులకు జన్మించారు. చిన్నతనంలోనే యుద్ధ నైపుణ్యాలు, వినూత్న పోరాటాలు, గుర్రపు స్వారి, సాయుధ కత్తి సాహసాలు, రాజకీయాలు లాంటి అంశాల్లో శిక్షణ పొంది నిష్ణాతులు అయ్యారు. 1572లో తండ్రి ఉదయ్ సింగ్ మరణానంతరం మేవర్ 13వ రాజుగా బాధ్యతలు చేపట్టారు. 1567 – 68లో చిత్తోర్‌గఢ్ ముట్టడి అనంతరం మేవార్ ప్రాంత సారవంతమైన భూములు మొఘలుల వశం అయ్యాయి. ఆరావళి ప్రాంత అడవులతో కూడిన ప్రాంతం రాణా ప్రతాపుడి నియంత్రణలోనే ఉండేది.

అక్బర్‌ను ధిక్కరించిన ధీశాలి:

మొఘల్ చక్రవర్తి అక్బర్ మేవార్ నుంచి గుజరాత్‌కు స్థిరమైన శాశ్వత మార్గం నిర్మించాలని అనుకున్నాడు. అప్పటికీ రాజపూత్ రాజులు అక్బర్‌కు సామంత రోజులుగానే ఉండేవారు. అక్బర్‌కు సామంతరాజు ఉండడానికి మొదటి సారి నిరాకరించారు రాణా ప్రతాప్. ఈ విషయంలో రాణా ప్రతాప్‌కు అక్బర్‌కు మధ్య విభేదాలు పెరిగి హల్దీఘూటీ యుద్ధానికి దారి తీసింది. 18 జూన్ 1576న రెండు రాజ్యాల మధ్య యుద్ధం జరిగింది. అధిక సైన్యం కలిగిన మొఘలులు విజయం సాధించారు. మేవార్ సైన్యానికి భారీ నష్టాలు వచ్చాయి. యుద్ధ సమయంలో హల్దీఘూటీ వద్ద ఉన్న ఇరుకైన కనుమ దారి వద్ద రాణా ప్రతాప్ సైనిక దళాలు మోహరించడం, మొఘల్ సైన్యంతో 6 గంటలు యుద్ధం కొనసాగడం, మహారాణా గాయపడి కొండల్లో తప్పించుకోవడం జరిగింది. మహారాణా ప్రతాప్‌న, వారి కుటుంబ సభ్యులను కూడా పట్టుకోకపోవడంతో మొఘలుల విజయం నిరర్థకం అయ్యింది.


మెవార్ రాజ్య పునర్నిర్మాణం:

నంతరం ససైన్యంతో అజ్ఞాతం లోంచి బయటకు వచ్చి మేవార్ పశ్చిమ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకోగలిగారు. 1582లో మొఘలుల నుంచి దావర్ వద్ద 36 సైనిక స్థావరాలను స్వాధీనం చేసుకొని తన కిరీటంలో మరో కలికితురాయిని చేర్చుకోగలిగారు. ఓటమి పొందినప్పటికీ, తిరిగి తన సైన్యాన్ని ఏర్పరచుకుకొని మళ్ళీ రాజ్య స్థాపన చేయుకోవడం జరిగింది. 1585లో అక్బర్ తన మకాంను లాహొర్‌కు మార్చడంతో మేవార్ రాజ్యాన్ని కొంత వరకు విస్తరించుకొని చావంద్? అనబడే నూతన రాజధానిని నిర్మించాడు. 1597 జనవరి 19న చావంద్ వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన ప్రతాపుడు తన 56వ ఏట కన్ను మూసారు. రాణా ప్రతాప్ పెద్ద కుమారుడు అమర్ సింగ్ తర్వాత రాజయ్యాడు.

ఒంటరిగా, మరే ఇతర రాజపుత్ర రాజ్యాల మద్దత్తు లేకుండా మొఘల్ సామ్రాజ్యాన్ని ధిక్కరించిన రాణా ప్రతాప్ శౌర్య ప్రతాపాలు, ఆత్మగౌరవం, విలువలతో కూడిన జీవితం తర్వాత వచ్చిన ఛత్రపతి శివాజీకి కూడా మార్గ నిర్దేశం చేయడం విశేషం.

# నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'

## మే 9...తొలితరం తెలుగు నటి కొమ్మూరి పద్మావతీదేవి వర్ధంతి సందర్భంగా




తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతి రేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసు కున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27-8-1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాథ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. "జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతుబిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయిం చాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. వెంకటగిరి జమీందార్లు. 'రైతుబిడ్డ' చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగలబెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నించ డంతో అల్లర్లు చోటు చేసు కున్నాయి. జమీందారీ వ్యవస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం బిల్లు పెట్టిన కొన్నేళ్లకు ముందే రామబ్రహ్మం 'రైతు బిడ్డ'ను తీసి దర్శకుడిగా తానెంత ముందు చూపు గల వాడినో నిరూపించు కున్నారు. అందుకే మదరాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి 'రైతు బిడ్డ' సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు. 'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు. కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశించారు. మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930–32) బొల్లిని ముని స్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకిత మిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు. కొమ్మూరి పద్మావతీదేవి చెన్నై లో 1970 మే 9 తేదీన పరమపదించారు

# ఉదార జాతీయ వాది... మితవాది గోఖలే

## మే 9... గోపాల కృష్ణ గోఖలే జయంతి



స్వాతంత్ర్య సమరంలో తెరముందు కనిపించి, పోరాట యోధులుగా, త్యాగ ధనులుగా, ప్రజా నాయకులుగా చరిత్ర పుటలకు ఎక్కిన వారు కొందరైతే, సమర నేపథ్యంలో తెర వెనుక నిశ్శబ్దంగా కార్యకలాపాలు సాగించిన వారెందరో. లక్ష్యం ఒకటే స్వాతంత్ర్య సాధన. మార్గాలు, కార్యాచరణ మార్గాలు వేరు.

స్వాతంత్ర్య సమరంలో నిరంతరం కదలాడుతూ, గాంధీజీ, నేతాజీ, తిలక్, లాలాలజపతి రాయ్, టంగుటూరి ప్రకాశం లాంటి యోధులు ముందు వరుసలో ఉంటే, నిశ్శబ్దంగా, నిర్మాణాత్మకంగా, ఆచరణాత్మకంగా ఉద్యమాలకు ఊపిరిపోసి, లక్ష్య సాధనలో తమ జీవితాల్ని జాతికి ధారపోసి, తెర వెనుక నిలిచిన వారెందరో... అలాంటి తెర వెనుక కార్యసాధకులలో అగ్రగణ్యులు గోపాలకృష్ణ గోఖలే.

ఆయన ఆంగ్లంలో నిష్ణాతుడవడమే మాకుండా పాశ్చాత్య రాజకీయాలను అవగాహన చేసుకున్నారు. పాశ్చాత్య తత్వ శాస్త్రాన్నీ ఆకళింపు చేసుకున్నారు.

భారతీయ, పాశ్చాత్య సంస్కృతుల మధ్య సమన్వయకర్తగా నిలిచిన గోపాలకృష్ణ గోఖలేను అటు శ్వేత జాతి పాలకులు, ఇటు దేశీయ అధిక సంఖ్యాక నేతలు విశ్వసించారు. అలాంటి భిన్న వ్యక్తిత్వ కారణంగానే గాంధీ, ముహమ్మద్ అలీజిన్నా లాంటి వారిని ఆకట్టుకొని, వారిని తమ రాజకీయ 'గురువు' గా భావించేలా చేసింది.

గోపాలకృష్ణ గోఖలే (మే 9, 1866 – ఫిబ్రవరి 19, 1915) మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలోని కోట్లుక్‌లో 1886 మే 9న ఒక సాంప్రదాయిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు.

విశ్వవిద్యాలయ స్థాయి విద్యను అభ్యసించిన తొలితరం భారతీయులలో ఆయన ఒకరు. జస్టిస్ రణడే శిష్యరికంలో భారతీయ అర్థశాస్త్రాన్ని అభ్యసించి, పూనాలోని ఫెర్గ్యూసన్ కళాశాలలో చరిత్ర, రాజకీయార్థ శాస్త్ర ఆచార్యునిగా చేరారు. తరువాత ఆ కళాశాల ప్రిన్సిపాల్ అయ్యారు. ఆ సమయంలోనే ఆయన పదవికి రాజీనామా చేసి భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు.

1900 సంవత్సరంలో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన గోఖలేకి అక్కడ ఫిరోజ్‌షా మెహతా సహచర్యం లభించింది. 1902 లో వైస్రాయ్ కౌన్సిల్ సభ్యులయ్యారు. ఆ సమయంలో అస్తవ్యస్తమై ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ గురించి గోఖలే ఉపన్యసించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ఆయనలోని ఆర్థిక వేత్తను ప్రపంచానికి పరిచయం చేసింది. 1905 లో బెనారస్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో అధ్యక్షుడిగా ఎన్నికైనపుడు గోఖలే చేసిన ప్రసంగం నేటికీ అత్యుత్తమ ప్రసంగాలలో ఒకటిగా కీర్తించ బడుతోంది. 1902 నుంచి 1915లో మరణించే వరకు భారత శాసన మండలి సభ్యుడిగా ఉన్నారు. గొప్ప విద్యావేత్తగాను, పార్లమెంటేరియన్ గాను ఘనమైన చరిత్ర ఉంది.

1905లో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని ఏర్పాటుచేశాడు. బ్రిటీష్ వారి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించ కున్ననూ భారతీయులలో జాతీయతా భావాన్ని పెంపొందించ డానికి విశేష కృషిచేశారు. విదేశాలలో వున్న భారతీయుల హక్కుల సాధన పట్ల శ్రద్ధ క్రమంలో, దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించిన గాంధీ పరిచయం అయ్యారు. అలా వారి పరిచయం గురుశిష్యుల బంధంగా అభివృద్ధి చెందింది.

భారతదేశంలో రాజ్యాంగ సంస్కరణల ప్రక్రియకు ఊతం అందించిన మాంటెగ్ చెమ్స్‌ఫర్డ్ చట్ట రూపకల్పనలో, బెంగాల్ విభజన జరిగిన సందర్భంలో, భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రలో, బ్రిటిష్ ఇండియా చరిత్రలో గోఖలే పాత్ర ఎన్నదగినది.

(1905) కాశీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక సభలలో విదేశీ వస్తు బహిష్కరణ వంటి కీలక నిర్ణయం తీసుకున్న సభలకు అధ్యక్షునిగా గోఖలే ఉండడం గమనార్హం. బ్రిటిష్ పాలనకు విధేయత చూపిస్తూ దేశ వ్యవహారాలను నడిపించడంలో ఆయన మితవాదిగా ముద్ర వేసుకున్న నేపథ్యం. సైద్ధాంతిక భేదాలు ఉన్నా, గోఖలే తన ప్రత్యర్థులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించారు.

బొంబాయిలో, గోఖలే... బ్రిటిష్ ప్రభుత్వ కఠినమైన భూ ఆదాయ విధానాలను వ్యతిరేకించారు. ఉచిత మరియు నిర్బంధ ప్రాథమిక విద్యను సమర్థించారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడటానికి వెనకాడలేదు.

గోఖలే సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ ని స్థాపించారు. గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పొలిటిక్స్ అండ్ ఎకనామిక్స్ (గోఖలే ఇన్‌స్టిట్యూట్ అనే పేరుతో ప్రసిద్ధి). భారత్ లో ప్రాచీన ఆర్థికశాస్త్ర విద్యాలయం. ఇది మహారాష్ట్ర పుణె లోని జింఖానా ప్రాంతంలో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారి ఆర్థిక సహాయముతో స్థాపించబడిన విద్యాలయం. నేటికినీ సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారే ఈ విద్యాలయానికి ట్రస్టీలు.

గోఖలే పిలుపు మేరకే గాంధీజీ 1915లో దక్షిణాఫ్రికాను వీడి శాశ్వతంగా భారత దేశానికి వచ్చారు. పలువురిని ప్రభావితం చేసిన గోపాల కృష్ణ గోఖలే గాంధీజీ వచ్చిన దాదాపు నెల రోజులకే

ఫిబ్రవరి 19, 1915న గోఖలే తుదిశ్వాస విడిచారు

# సామాన్య వ్యక్తి నుండి డాక్టర్ రేటు వరకు...

**కాకర్లకు డాక్టరేట్ నారాయణపేట కే అదృష్టం**




నారాయణపేట టౌన్ మే 08(వుదయం ప్రతినిధి) తెలంగాణలోని మారుమూల ప్రాంతం కర్ణాటకకు సమీపంలో ఉన్న నారాయణపేట పట్టణానికి చెందిన ఓ సామాన్య వ్యక్తి అయినా కాకర్ల భీమయ్య నారాయణమ్మ లకు డాక్టరేట్ అవార్డు రావడం నారాయణపేట కే అదృష్టమని సాక రాధాకృష్ణ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఓ చిరుద్యోగం చేస్తూ సమాజ సేవలో నిమగ్నమైన ఆయన గతం నుండి నేటి వరకు చేస్తున్న సేవలను గుర్తించి డాక్టరేట్ అవార్డు ఇవ్వడం ఇదే నిజమైన డాక్టరేట్ అవార్డుగా భావించాలని ఆయన పేర్కొన్నారు. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ విరిటల్ ఇనిస్టిట్యూట్ కన్యాకుమారి వారు ఈ నెల 3న ఈ అవార్డు అందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి అవార్డులు కాకర్ల భీమయ్య నారాయణమ్మ లు భవిష్యత్తులో మరిన్ని పొందాలని ఈ సందర్భంగా కోరారు. అంతేకాక వార్డులో సైతం పలు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నారని ఇకముందు ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని వారు భీమయ్యను కోరారు. డాక్టరేట్ అవార్డు గ్రహీత కాకర్ల భీమయ్య నారాయణమ్మ మాట్లాడుతూ ఈ అవార్డుతో తనకు మరింత బాధ్యత పెరిగిందని సామాజిక సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగిస్తానని ఆయన అన్నారు. తాను చేస్తున్న సేవలకు గుర్తించి ఈ అవార్డు రావడానికి గల కారణం తన వార్డు ప్రజలు పట్టణ జిల్లా ప్రజల సహకారం ఎంతో ఉందని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి గుర్తింపులు తనకు అందించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిటి వెంకటేష్, గురునాథరెడ్డి, ఉషప్ప ముదిరాజ్, రవికుమార్ లతోపాటు తదితరులు ఉన్నారు.

# మూడు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు.

**-నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి, బ్లాక్ అధ్యక్షుడు ఎడ్ల.**





ఖానాపురం మే 8 (వుదయం ప్రతినిధి) మండల కేంద్రంతో పాటు మండలంలోని బుధరావుపేట, పెద్దమ్మగడ్డ గ్రామాల్లోని ఇందిరమ్మ ఇండ్లకు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేస్తున్నట్లు తెలుపుతూ లబ్ధిదారులు ప్రభుత్వా నియమ నిబంధనల మేరకు తప్పనిసరిగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మోడె%శీ% ఎల్లాగౌడ్, జిల్లా యూత్ నాయకుడు శాఖమూరి ముఖేష్ చౌదరి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే ముస్తాపా, మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షంరెడ్డి, ఎస్ కె లాల్ సాహెబ్, నాయకులు బిక్కీ మురళి, వీరమనేని సాగర్ రావు, దేవినేని వేణుగోపాల్ రావు, పాల్స రమేష్, చాంద్ పాషా, ఎల్లంశెట్టి ప్రసాద్, మాయల ఏకాంబరం, సారయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ సంబరాలు



మధిర మే 8, (వుదయం ప్రతినిధి) పాకిస్తాన్ సరిహద్దుల్లో బుధవారం తెల్లవారుజామున భారత ఆర్మీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. స్విమ్మర్స్ సభ్యులందరూ జాతీయ జెండాలు పట్టుకొని భారత ఆర్మీకి జేజేలు పలుకుతూ భారత జవాన్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రచార కార్యదర్శి లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ పెహల్గాన్ లో జరిగిన దాడికి ప్రతీకారంగా త్రివిధ దళాలు కలిసి లస్కరే తోయిబా తీవ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పారని దాదాపు 90 మంది ముష్కరులను ఈ ఆపరేషన్ లో అంతమొందించారని భారత్ జోలికి వస్తే పరిణామాలు ఏ విధంగా ఉంటాయో చూపించారని ఇది కేవలం ట్రైలర్ మాత్రమే అసలు సినిమా ముందు ఉంది అని ఇంతటి ఘన విజయం సాధించిన త్రివిధ దళాల జవాన్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. శీలం నరసింహారావు మాట్లాడుతూ భారతదేశ సార్వభౌమాధికారాన్ని సమగ్రతను కాపాడుకుంటుందని భారత్ ఏ దేశం జోలికి వెళ్ళదు ఎవరైనా భారత్ జోలికి వస్తే చూస్తూ ఊరుకోదు ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసుకుని ఆపరేషన్ అభ్యాస్ నిర్వహించటానికి సిద్ధంగా ఉందని ప్రపంచ దేశాలన్నీ భారత్ కు మద్దతు ఉన్నాయని పాకిస్తాన్ ఇకనైనా బుద్ధితెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, చుక్కా రాంబాబు, పల్లపోతు ప్రసాద రావు, చల్లా సత్యనారాయణ, జంగా శ్రీనివాస రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, కష్టాల సతీష్ ఇన్ స్టైల్ రాము, చలువాది రాజశేఖర్, వేముల నవీన్ కుమార్, కంచి పోగు ఆదాం, ఏలూరు దుర్గా ప్రసాద్ కొల్లి నరసింహారావు, నీరుకొండ మురళి, కొత్తూరు నరసింహారావు, చలువాది వరుణ్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

# రైతు కూలీల బతుకులతో ఆటలాడుకుంటున్న పాలకవర్గాలపై ఉద్యమించుదాం.



ధర్మసాగర్మే 8 (వుదయం ప్రతినిధి) హనుమకొండ జిల్లా :దేశ వ్యవసాయ రంగాన్ని సమీక్షించి సుస్థిర అభివృద్ధి కొరకు సాగు భూమిని భూమిలేని నిరుపేద దళిత బహుజనులకి పంపిణీ చేయాలని ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర నాయకులు నేదునూరి రాజమౌళి పాలకవర్గాలని డిమాండ్ చేశారు. గురువారం హసన్ పర్తి మండలం జయగిరి గ్రామంలో శాఖ సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ నేషనల్ కమిషన్ ఫర్ ఫార్మర్స్ పేరుతో రైతులకు కనీస మద్దతు ధర పంట పండించడానికి అయినా మొత్తం ఉత్పత్తి ఖర్చు వ్యయానికి 50 శాతం లాభం మార్జిన్ కలిపి ఇవ్వాలని 2004లో సూచించినప్పటికీ ఇప్పటికీ ఇవ్వకపోవడం ద్వారా రైతులు, వారిపై ఆధారపడిన వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతు సంక్షేమం కోసం పెట్టుబడి డబ్బులు, కరెంటు సబ్సిడీ, విత్తనాలు అందచేయడం ద్వారా ఆహార ఉత్పత్తులు పెరిగి వ్యవసాయ రంగం అభివృద్ధి చెంది దేశం వృద్ధి చెందుతుందన్నారు. వ్యవసాయ రంగం మీద ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు పెరగాలన్నారు. మౌలిక సదుపాయాలను రైతుకు అందుబాటులో తేవాలి బేషరత్తుగా రైతు రుణాలు మాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 26,27 తేదీలలో హసన్పర్తి మండల కేంద్రంలో జరుగు హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభలను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జయగిరి గ్రామ నూతన శాఖ ఎన్నుకొనడం జరిగింది. శాఖ కార్యదర్శిగా గడ్డం చంద్రమౌళి, సహాయ కార్యదర్శిలుగా నన్నే బోయిన జంపయ్య, పిట్టల రవి లను ఎన్ను కొనడం జరిగింది. రేణిగుంట్ల ఎల్ల స్వామి రేణిగుంట్ల సాంబయ్య, రేణిగుంట్ల సంజీవ, గొర్రె ప్రభాకర్, రేణిగుంట్ల కమలాకర్, అశోక్, దండ బోయిన రవీందర్, ఆర్ కిష్టయ్య, యాటకాయల కుమారస్వామి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరై ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



మధిర మే 8 (వుదయం ప్రతినిధి) మధిర మండలం మర్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపర్తి వెంకటేశ్వర్లు మరియమ్మ దంపతుల కుమార్తె శ్రీలేఖ వరప్రసాద్ల వివాహ నిశ్చయ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్. అనంతరం దేశినేని పాలెంకు చెందిన మందలపు నరసింహారావు కుమారుడు విజయ్ కుమార్ భార్గవిల వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మండ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవులకిరణ్, అవుల మురళి మర్లపాడు గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు కూరపాటి కృష్ణ వేల్పుల ప్రసాద్ కొంగల వీరాస్వామి, కొండూరు నాగేశ్వరావు తాటిపర్తి శ్రీనివాస్ వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఓంకార్ శతజయంతి సభ పోస్టర్ ఆవిష్కరణ.

**ఎంసి పి ఐ(యు) జిల్లా కమిటీ సభ్యులు గుగులోతు అరుణ్ నాయక్**



రాయపర్తి మే 8( వుదయం ప్రతినిధి):వరంగల్ జిల్లా మచ్చా పూర్ వద్ద ఆసియా ఖండంలో అతి పెద్ద స్మారక స్తూపం వద్ద మే 12 వ తేదీన సాయంత్రం 4 గం లకు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి ప్రారంభ సభ ను ప్రజలు , ప్రజా తంత్ర వాదులు, మేదావులు, కవులు, కళాకారులు, విద్యార్థి,యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా నాయకులు అరుణ్ నాయక్ పిలుపునిచ్చారు. వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు పీడిత ప్రజల ప్రియతమ నేత అసెంబ్లీ టైగర్ ఎంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ భూస్వామ్య దోపిడీ విధానాలపై అనేక పోరాటాలు చేసిన విప్లవ వేధుడు ఓంకార్ అని అన్నారు. లక్షలాది భూములను పంచి పేద ప్రజల నివాస స్థలాలను నిర్మాణం చేసిన ఏకైక కమ్యూనిస్టు యోధుడు నర్సంపేట నుంచి ఐదుసార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుపొందిన పేదల పెన్నిధి ఓంకార్ నేటి తరానికి ఆదర్శుడు మహనీయుడు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి సభను పీడిత తాడిత ప్రజలు కవులు కళాకారులు మేధావులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ కోటియా నాయక్, గుగులోతు రాములు, గణేష్, వీరన్న నాయక్, కృపాకర్ తదితరుల నాయకులు పాల్గొన్నారు.


# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




జయశంకర్ భూపాలపల్లి మే 08(వుదయం ప్రతినిధి) రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు గురువారం రేగొండ మండలంలోని దమన్నపేట రైతు వేదిక మరియు తిరుమలగిరి గ్రామంలోని జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద రేగొండ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సంబంధిత సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 11 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 8 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ప్రజల దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, రైతులు భూ సంబంధిత సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తు స్వీకరించిన సమయంలోనే సంబంధిత రిమార్క్స్ కూడా నమోదు చేయాలని విచారణకు సులువుగా ఉంటుందని సూచించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రజలకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తు లు ఆధారంగా నోటీసులు జారీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డిఓ రవి, తహసీల్దార్లు శ్వేతా, సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి తో నేటి యువతరం ఉద్యమించాలిలి



కొత్తగూడ మే 08(వుదయం ప్రతినిధి ):బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడకట లాడించిన మన్యం పోరాట వీరుడు అల్లూరి సీతారామరాజు101వ వర్ధంతి సందర్భంగా లాడాయిగడ్డ గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం (పి వై ల్) మండల అధ్యక్షుడు ఈసం రామస్వామి అధ్యక్షతన సభ నిర్వహించి క్రొవోత్తుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ కొత్తగూడ మండలం ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్ (రాయుడు)ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడ లాడించి మన్యం ప్రాంతంలో ఆదివాసి గిరిజన పేద ప్రజల విముక్తి కోసం రాజీలేని పోరాటం చేసిన గిరిజన పోరాట యోధుడు కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు అని వారు అన్నారు. ఆ పోరాటాల ద్వారానే ఆదివాసి ప్రజలకు అనేక హక్కులను సాధించుకున్నారని వాటిని నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం గిరిజన రాష్ట్రపతిని నియమిచ్చి ఆమె తోనే విప్లవ సాయుధ పోరాటాల ద్వారా సాధించుకున్న ఆదివాసి గిరిజన హక్కులను తూట్లు పొడుస్తూ నీరు గారుస్తున్నాయని అన్నారు. అందులో భాగంగానే జీవో నెంబర్ 3 ని రద్దు చేశారని. పిసా, 1/70 యాక్టు తదితర చట్టాలను లెక్కచేయకుండా ఆదివాసి జీవిస్తున్న ఐదవ, ఆరవ షెడ్యూల్ ప్రాంతాలలో వారికి సంబంధం లేకుండా కేంద్ర బలగాలను దింపి ఆపరేషన్ కహారు పేరుతో అమాయక ఆదివాసి ప్రజలను వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కపట నీతిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వారు అన్నారు. అదే కామ్రేడ్ అల్లూరి సీతారామరాజుకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో భూక్య శంకర్, పసునూరి రాజమల్లు, గట్టి సురేందర్, గుగ్గిళ్ళ వెంకన్న, భూక్య పూర్ణ చందర్, జామ్లు, పిట్టల దేవేందర్, బిచ్చు, రవి, వెంకన్న, రామ్ సింగ్, నరేష్, శ్రీను, రవీందర్, తదితర విద్యార్థి యువకులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల విధులు నిర్వహణకు డ్యూటీ రోస్టర్ తయారు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి మే 08(వుదయం ప్రతినిధి) సరస్వతి పుష్కరాల విధులు నిర్వహణకు డ్యూటీ రోస్టర్ తయారు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు గురువారం సరస్వతి పుష్కరాల విధులు, పనులు పర్యవేక్షణపై రెవెన్యూ, పంచాయతి రాజ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పుష్కరాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నారని అన్నారు. తహసీల్దార్లు, ప్రోటోకాల్ విధులు, ఎంపీడీఓలు పారిశుధ్య విధులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఘాట్ వద్ద రెండు రోజుల్లో మొత్తం పారిశుధ్య పనులు పూర్తి చేసి పరిశుభ్రం చేయాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షణ చేయాలని అన్నారు. పుష్కర విధులు కేటాయించిన అధికారులు శుక్రవారం నుండి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సమయం చాలా తక్కువ ఉందని పనులు, ఏర్పాట్లు. ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. సరస్వతి. మాతా విగ్రహం ప్రారంభోత్సవం, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్, ఉచిత అన్నదానం ఇలా ప్రతి అంశాన్ని పర్యవేక్షణ చేసేందుకు నియమించిన అధికారులు శుక్రవారం నుండి పటిష్ట పర్యవేక్షణ చేయాలని, వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత సైన్యం కు మద్దతుగా

**-ఆపరేషన్ సింధూర్ సంఘీభావ ర్యాలీ**




నారాయణపేట టౌన్ మే 08(వుదయం ప్రతినిధి) పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో భారత సైన్యానికి మద్దతుగా వారికి సంఘీభావం తెలుపుతూ గురువారం నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సివిఆర్ భవన్ నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర గా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి పాక్ సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో అసువులు బాసిన భారత పౌరులకు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి. వేణుగోపాల్ లు మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా ఉగ్రవాద నిర్మూలనకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దేశ భద్రత కు నిదర్శనం అన్నారు. సైన్యం నిర్వహించిన దాడులు దేశం గర్వపడేలా చేశాయన్నారు. దేశంలో ని ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా అందరం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సరాఫ్ నాగరాజు,ఆర్టివో బోర్డ్ సభ్యుడు పోషల్ రాజేష్,మాజీ కౌన్సిలర్ లు వినోద్, సూర్యకాంత్, మారుతీ,కార్తీక్,యువజన కాంగ్రెస్ నాయకులు కుర్వ మనోజ్, మసి పవన్, గడ్డం. వినోద్, బండి ఆనంద్,మాజీద్ పాషా,సిద్ధన్ లక్ష్మణ్, జనార్దన్,హసనుద్దీన్, చాకలి మోహన్ తదితరులు పాల్గొన్నారు

# వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యాపారాన్ని కొనసాగించుకోవాలి




జయశంకర్ భూపాలపల్లి మే 08(వుదయం ప్రతినిధి) వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యాపారాన్ని కొనసాగించుకోవాలని మహాదేవపూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ వ్యాపారస్తులకు ఆదేశించారు ఈ నెల 15వతేది నుండి కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో జరగబోయే సరస్వతి పుష్కరాల దృష్ట్యా దర్శనానికి వచ్చే యాత్రికులకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించే కార్యక్రమాలను చేపట్టారు దానిలో భాగంగా రోడ్ల వెంట దుకాణదారులు రోడ్లను ఆక్రమించి పందిర్లు మరియు ఇతర సామాన్లు రోడ్లపైకి వేస్తూ రోడ్లపై వెళ్లే వాహనదారులకు పాదచారులు ఇబ్బందులు కలిగించకుండా కొత్తగా ఏర్పాటు చేయబోయే దుకాణాలు కానీ ప్రస్తుతం నిర్వహిస్తున్న దుకాణాలు యజమానులు గ్రామపంచాయతీ అనుమతి తోపాటు లైసెన్సు తీసుకోవాలి అని లేకుండా వ్యాపారాలు నిర్వహించరాదు అని ముఖ్యంగా దుకాణాల నుంచి వచ్చే వ్యర్థాలను రోడ్లపై విచ్చలవిడిగా వేయకుండా ప్రతి ఒక్క దుకాణంలో చెత్త డబ్బాను ఉపయోగించలని అని ప్లాస్టిక్ పాలిథిన్ సంచుల అమ్మకం వాడకంపై నిషేధం అమలులో ఉన్నందున వీటిని ఎవరైనా అమ్మిన లేదా వాడిన పంచాయతి రాజ్ చట్టాన్ని అనుసరిస్తూ జరిమానా తో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు హోటల్లోని ఆహార పదార్థాలు మరియు హోటల్ రూముల రేట్లు నియంత్రణ కోసం విజిలెన్స్ టీం ఏర్పాటు చేయవలసినదిగా కమిషనర్ దేవదాయ శాఖ ఆదేశించారని హోటల్ యజమానులు దుకాణదారులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యాపారస్తులు వ్యాపారాన్ని కొనసాగించాలని అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

# రైతు ఉత్పత్తిధారుల సంస్థ (ఎఫ్పీఓ) ఆధ్వర్యంలో మల్కే పల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





కాసిపేట మే 8 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని మల్కేపల్లి గ్రామంలో గురువారం బెల్లంపల్లి రైతుల ఉత్పత్తిదారుల కంపెనీ (ఎఫ్ పీ ఓ) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిడిఎం అబ్దుల్ రఫూఫ్ తహసిల్దార్ బోజన్న, మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ పాల్గొన్నారు ఈ సందర్భంగా డి డి ఎం అబ్దుల్ రఫూఫ్ మాట్లాడుతూ ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం రైతులకు మధ్యవర్తులు లేకుండా నేరుగా ప్రభుత్వం నుండి మంచి ధరలు పొందే అవకాశం కల్పిస్తుంది అని ఎఫ్పీఓ లు రైతుల ఆదాయం పెంచడంలో కీలక పాత్ర పోషిస్థాయని అందరూ అందులో సభ్యత్వం పొందాలి అని అన్నారు మండల తహసీల్దార్ భోజన్న మాట్లాడుతూ రైతు రైతుల ధాన్యం రైతుల సంస్థ ద్వారా కొనటం సంతోషంగా ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎఫ్పీఓ చైర్మన్ ఎంబడి కిషన్ మాట్లాడుతూ, "మా కంపెనీ రైతుల సంక్షేమం కోసం నాబార్డ్ వారి సహకారంతో, 500 మంది రైతుల భాగస్వామ్యంతో 2019 సంవత్సరంలో ఏర్పడిందని. అందులో భాగంగానే రైతుల ఉపయోగం ఉంటుందని ఈ వరి కొనుగోలు కేంద్రం మా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని వివరించారు. ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పథకాలు రైతులకు సకాలంలో అందేలా మా శాఖ కృషి చేస్తుంది అని. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు ప్రయోజనం పొందాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ రైతు పర్వతి మల్లయ్యను సత్కరించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కళావతి, ముత్తె బానయ్య, మల్లేష్, జానార్ధన్, బక్కన్న మాజీ ఎంపీపీ సిడం జంగు, మాజీ జడ్పిటిసి సతన్న, సీఈఓ కుమార్ స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పేటలో ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు





నారాయణపేట టౌన్ మే 08(వుదయం ప్రతినిధి) రాష్ట్ర రవాణాశాఖ, బీ.సి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ జన్మదినం ను రాష్ట్ర రవాణా సంస్థ అథారిటీ బోర్డు సభ్యుడు పోషల్ రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోషల్ రాజేష్ మాట్లాడుతూ మంత్రి వర్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనునిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రథసారథిలా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడే మంత్రి వర్యులని భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. నారాయణపేట నియోజక వర్గ శాసన సభ్యురాలు డాక్టర్ పర్ణికారెడ్డి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలు రాష్ట్రానికి వన్నెతెచ్చాయని కొనియాడారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి మజ్జిగ లస్సీ నీ సరఫరా చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బండి వేణుగోపాల్ , సరఫ్ నాగరాజు,మాజీ కౌన్సిలర్ లు కార్తీక్,వినోద్ లు,నారాయణపేట టౌన్ ప్రెసిడెంట్ సలీం,కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోజ్,సూతరి సతీష్,జనార్ధన్ లు ,డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు ముస్తఫా ఫరూక్ లు పాల్గొన్నారు.

# సైలెన్సర్లు మార్పడి చేసి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా చేస్తే చట్టపరమైన చర్యలు.

జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్
అధిక శబ్దం కలిగించే 130 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్స్ ధ్వంసం...
రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు పాటించి జిల్లా పోలీసులకు సహకరించండి...





జగిత్యాల మే 08 (వుదయం ప్రతినిధి) శబ్ద కాలుష్యాన్ని నిరోధించేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా అధిక శబ్దం కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లను వినియోగిస్తున్న ద్విచక్ర వాహనాల పై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు గత కొన్ని రోజులుగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ద్విచక వాహనదారులు అధిక శబ్దం కలిగించే సైలెన్సర్ మాడిఫై చేసి అధిక శబ్దాలతో సౌండ్ పొల్యూషన్ చేస్తూ సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురి చేస్తున్న 130 వాహనాల సైలెన్సర్స్ లను జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయడం జరిగింది ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్ర వాహనలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనీఖీలు చేపట్టడం జరిగిందన్నారు మాడిఫైడ్ సైలెన్సర్లను వాడితే ఆ వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేస్తాం డ్రైవింగ్ లైసెన్సును కూడా రద్దు చేయొచ్చు ప్రజల ఆరోగ్యం శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్స్‌ను కొనసాగిస్తూనే ఉంటుంది ఇలాంటి చర్యలు వలన శబ్ద కాలుష్యంతో పాటు రోడ్డు ప్రమాదాల ప్రమాదం కూడా తగ్గుతుందని ఎస్పీ తెలిపారు జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని కోరారు ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న వాహనాలను గమనిస్తే సమీప పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్ టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్ ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సిబ్బంది పాల్గొన్నారు

# ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి



జయశంకర్ భూపాలపల్లి మే 08(వుదయం ప్రతినిధి) ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి ఆయుభోద్దీన్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ఈనెల 10వ తేదిన హనుమకొండలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేస్తున్న ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలనీ కోరారు ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ నందగిరి రజినీకాంత్ అధ్యక్షతన నిర్వహించే కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ రావు మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డితో పాటు రాష్ట్ర కార్యవర్గం ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఉమ్మడి జిల్లాలలోని తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమానికి ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సంఘాల నాయకులు తోపాటు వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిపి తెలంగాణ ఉద్యమ పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రకారం ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించుటకు తమ వంతు కృషి చేయాలని తెలిపారు ఉద్యమకారులందరు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దమ్మపేట ములకలపల్లి మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జారె



మే 8 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): దమ్మపేట ములకలపల్లి మండలాల్లో పర్యటించిన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముందుగా దమ్మపేట మండలం పూసుకుంట కట్కూరు గిరిజన గ్రామాలను బాహ్య ప్రపంచానికి అనుసంధానం చేయడం కోసం ముమ్మరంగా జరుగుతున్న బీటీ రహదారి పనులు పరిశీలించారు అనంతరం ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో సురభి వారి వివాహ వేడుక, ములకలపల్లిలో చిట్టిబొమ్మ వారి వివాహ వేడుకలలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు అనంతరం వారి చేతులతో షన్మి శ్రీ మెడికల్%&%జిరాక్స్ నూతన షాప్ ప్రారంభించారు దమ్మపేట మండలం బాలరాజుగూడెం గ్రామంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మిత్రులు కల్లూరి వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో రెండు మండలాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# సైలెన్సర్లు మార్పడి చేసి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా చేస్తే చట్టపరమైన చర్యలు.

-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్
-అధిక శబ్దం కలిగించే 130 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్స్ ధ్వంసం...
-రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు పాటించి జిల్లా పోలీసులకు సహకరించండి...

జగిత్యాల మే 08 (వుదయం ప్రతినిధి) శబ్ద కాలుష్యాన్ని నిరోధించేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా అధిక శబ్దం కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లను వినియోగిస్తున్న ద్విచక్ర వాహనాల పై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు గత కొన్ని రోజులుగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ద్విచక వాహనదారులు అధిక శబ్దం కలిగించే సైలెన్సర్ మాడిఫై చేసి అధిక శబ్దాలతో సౌండ్ పొల్యూషన్ చేస్తూ సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురి చేస్తున్న 130 వాహనాల సైలెన్సర్స్ లను జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయడం జరిగింది ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్ర వాహనలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనీఖీలు చేపట్టడం జరిగిందన్నారు మాడిఫైడ్ సైలెన్సర్లను వాడితే ఆ వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేస్తాం డ్రైవింగ్ లైసెన్సును కూడా రద్దు చేయొచ్చు ప్రజల ఆరోగ్యం శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్స్‌ను కొనసాగిస్తూనే ఉంటుంది ఇలాంటి చర్యలు వలన శబ్ద కాలుష్యంతో పాటు రోడ్డు ప్రమాదాల ప్రమాదం కూడా తగ్గుతుందని ఎస్పీ తెలిపారు జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని కోరారు ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న వాహనాలను గమనిస్తే సమీప పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్ టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్ ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సిబ్బంది పాల్గొన్నారు



# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం


-నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట టౌన్ మే 08(వుదయం ప్రతినిధి) లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలన్నారు. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000 లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000 ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500 చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కోసం 8555813317 నంబర్ లో సంప్రదించాలని సూచించారు.

# డివిజన్ లో మౌలిక వసతులు ఏర్పాటు చేయండి.

మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్



కుత్బుల్లాపూర్, మే 8,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.పి వివేకానంద ను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలసి డివిజన్ కాలనీలో వాకింగ్ ట్రాక్, లైబ్రరీ బిల్డింగ్, బస్తి దవఖాన, రోడ్డు ప్యాచ్ వర్క్స్, ఓపెనింగ్ జిమ్స్, ఎస్ ఎన్ డీ పీ నాలా వల్ల బ్లాక్ అయినా మంజీరా పైప్ లైన్ రిపేర్ సమస్యల గురించి వివరించి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.
అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బద్రి, డెవలప్మెంట్ అధ్యక్షులు కృష్ణయ్య, రమణ, డివిజన్ వాసులు తదితరులు పాలొగొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి.

బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్, మే 8,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శంబిపూర్ కృష్ణ తెలిపారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకల్లో వివాహ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంకర్ నాయక్, ఆనంద్ కుమార్, బి అర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ వి ఓ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ విజయం పట్ల సంబరాలు.



కోదాడ టౌన్ మే 8(వుదయం) పాకిస్తాన్ లో ఉగ్రవాదులను తుద ముట్టించేందుకు భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. గురువారం కోదాడ పట్టణంలోని ఐ వి ఓ రోడ్డులో గల 100 అడుగుల జాతీయ జెండా వద్ద దేశ మాజీ సైనికులు, ఐ వి ఓ సభ్యులు భారత్ మాతాకీ జై, జై భారత్, జై హింద్, జై జవాన్, జై కిసాన్ అంటు జాతీయ జెండాలు చేతపట్టి నినాదాలు చేశారు. ఐవివో సూర్యపేట జిల్లా అధ్యక్షులు నేషనల్ పిల్లర్ వెటరన్ డాక్టర్ గుండా మధుసూదన్ రావు మాట్లాడుతూ ఆడపడుచుల సింధూరన్ని తుడిచిన ముష్కరులకు భారత జవాన్లు తగిన బుద్ధి చెప్పారని ఉగ్రవాదుల స్థావరాలపై నిప్పుల వర్షం కురిపించి 80 మందికి పైగా ఉగ్రవాదులను తుదిముట్టించిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటరన్ డిస్ట్రిక్ట్ ట్రెజరర్ కె.వెంకన్న ,పాట్రన్ జగిని ప్రసాద్, డిస్ట్రిక్ట్ అడ్వైజర్ సామినేని రమేష్ ,జిల్లా యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ అడమ్ సేకు శ్రీనివాస రావు, డిస్ట్రిక్ట్ సెక్రటరీ జి.నవీన్ బెలిదె భరత్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ (వెస్ట్), షేక్ రహీమ్ యూత్ వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ , ఐ వి వో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

జయశంకర్ భూపాలపల్లి మే 08(వుదయం ప్రతినిధి) ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి ఆయుభోద్దీన్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ఈనెల 10వ తేదిన హనుమకొండలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేస్తున్న ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలనీ కోరారు ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ నందగిరి రజినీకాంత్ అధ్యక్షతన నిర్వహించే కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ రావు మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డితో పాటు రాష్ట్ర కార్యవర్గం ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఉమ్మడి జిల్లాలలోని తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమానికి ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సంఘాల నాయకులు తోపాటు వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిపి తెలంగాణ ఉద్యమ పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రకారం ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించుటకు తమ వంతు కృషి చేయాలని తెలిపారు ఉద్యమకారులందరు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భైంసా సీఐ గోపీనాథ్ గారికి ఆత్మీయ సత్కారం

ఆనందిత ఫౌండేషన్ సేవలను పరిచయం




ముధోల్, మే8 (వుదయం ప్రతినిధి) భైంసా టౌన్ సీఐ జి. గోపీనాథ్ ఇటీవల రాష్ట్ర స్థాయిలో ప్రఖ్యాతి పొందిన బెస్ట్ పోలీస్ అవార్డు మరియు జీ టీవీ తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ 2025' అవార్డు అందుకున్న సందర్భంగా ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ వ్యక్తిగతంగా ఆత్మీయ సత్కారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక సందర్భంలో అంబేద్కర్ సూర్యుడు అనే పుస్తకాన్ని ఆయనకు అందించడం జరిగింది. ఈ పుస్తకం ఆత్మవిశ్వాసం, స్ఫూర్తి, సమానత్వం గురించి అంబేద్కర్ విలువలను ప్రతిబింబిస్తుంది. ఆయన నడిచిన మార్గం నేటి యువతకు మార్గదర్శకం. అలాగే, ఈ సత్కార కార్యక్రమంలో నా జీవిత సేవా పథంలో ముఖ్యమైన భాగమైన ఆనందిత ఫౌండేషన్ గురించి కూడా సీఐ గోపీనాథ్ కు వివరించడం జరిగింది. ఆనందిత ఫౌండేషన్ గత ఐదేళ్లుగా నిరంతరం విద్య, వ్యక్తిత్వ వికాసం, సమాజ సేవలలో ఉత్తమ సేవలు అందిస్తున్న సంగతి గోపీనాథ్ కు వివరించడం ఎంతో గర్వకారణంగా ఉంది. మా ఫౌండేషన్ అందిస్తున్న పర్సనాలిటీ డెవలప్‌మెంట్, ఉచిత శిక్షణ కార్యక్రమాలు, రక్తదానం సేవలు మరియు పేద విద్యార్థులకు సహాయం వంటి కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. ఈ సత్కారం కార్యక్రమం ద్వారా, పోలీస్ సేవలు, సామాజిక సేవలు కలిసి సమాజ నిర్మాణంలో ఒక అన్యోన్యతను చూపించాయి. భవిష్యత్తులో భైంసా టౌన్ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని ఆశిస్తూ సీఐ కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జయశంకర్ భూపాలపల్లి మే 08(వుదయం ప్రతినిధి) నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని మహాదేవపూర్ మండల విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మండలంలోని కాళేశ్వరం సబ్స్టేషన్ పరిధిలోని గ్రామలలో నేడు(శుక్రవారం) 33కేవీ లైను మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు

# కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం అభినందనీయం. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



కోదాడ టౌన్ మే 8(వుదయం) నగరాలకే పరిమితమైన కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం అభినందనీయమని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోదాడ హుజూర్నగర్ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు. వ్యాపార దృక్పథంతో కాకుండా వైద్యులు సేవా దృక్పథంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రజలకు విద్య వైద్యం అత్యంత ఆవశ్యకమని కోదాడలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రశంసనీయమన్నారు. అభివృద్ధికి చెందిన అంశాలపై తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. వైద్యశాలలో అత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలను నిర్వాహకులు డాక్టర్ శివప్రసాద్ రావూరు మంత్రికి వివరించారు. అనంతరం డాక్టర్ శివప్రసాద్ రావూరు మాట్లాడుతూ వైద్యశాలలో హైదరాబాద్ వంటి నగరాలకు దీటుగా గుండె ఊపిరితిత్తులు మెదడు నరాలు మూత్రపిండ వ్యాధులు, క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి విభాగానికి అనుభావజ్ఞులైన వైద్యులు వైద్య పరికరాలు వ్యాధి పరిశోధక యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. వైద్యశాల అన్నివేళలా అందుబాటులో ఉంటుందన్నారు అనంతరం వైద్యశాల యాజమాన్యం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించింది ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ రావూరు శివప్రసాద్, డాక్టర్ నరేందర్ ఎస్ వి ఎస్ హాస్పిటల్ వైద్యుల బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, కోదాడ హుజూర్నగర్ ఐఎంఏ వైద్యులు కోదాడ హుజూర్నగర్ పట్టణాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మాదారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక

-ఎంపీడీవో కృష్ణయ్య ఆధ్వర్యంలో



ఊర్కొండ న్యూస్ 08 వుదయం ప్రతినిధి ఈరోజు మాదారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక కొరకు మండల స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్వ్యూలకు మాదారం, గుడిగానిపల్లి, రాచాలపల్లి, రేవల్లి, తిమ్మన్నపల్లి గ్రామాలనుండి 175 దరఖాస్తుదారులు హాజరు కావడం జరిగింది. ఇంటర్వ్యూలు నిర్వహించిన వారిలో శ్రీ యం. శ్రీనివాసులు, మండల ప్రత్యేక అధికారి గారు, ఈ. కృష్ణయ్య, ఎంపీడీఓ గారు, శ్రీ హరిష్చంద్ర ప్రసాద్, యుకో బ్యాంకు మేనేజర్, శ్రీ లక్ష్మణ్ ఎంపీఓ గారు, శ్రీ సంతోష్, ఏపీఎం గారు, శ్రీ రామకృష్ణ, బి సి కార్పొరేషన్ బాధ్యులు, శ్రీ వెంకటేష్, శ్రీ రవికుమార్, శ్రీ ఖాజా ఎంపీడీఓ కార్యాలయ%శీ% ఊర్కొండ సిబ్బంది, రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భద్రత ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం

-అన్ని శాఖల సమన్వయంతో... యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి:
-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




బెల్లంపల్లి, మే8 (వుదయం ప్రతినిధి) రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అధ్యక్షతన రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లా పరిధిలోని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, ప్రధానమైన ఇండస్ట్రియల్ సంస్థల అధికారులు, భద్రతాధికారులు, కమిషనరేట్ పరిధిలోని డిసిపిలు ఏసిపిలతో భద్రతా పరిస్థితులపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు ప్రధాన మైన సంస్థల ప్రాంతాల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ రక్షణ వ్యవస్థ, భద్రతా వ్యవస్థను కట్టదిట్టం చేయాలని అధికారులకు పోలీస్ కమిషనర్ ఆదేశించారు. రామగుండం కమిషనరేట్ ప్రాంత రక్షణ పరంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ అన్ని శాఖల యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. అని ఇండస్ట్రియల్ సంస్థల వద్ద భద్రతను పెంచాలి. అత్యవసర సర్వీసులు అందించే విభాగాల ఉద్యోగులు, అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి, నిరంతర నిఘా, పర్యవేక్షణ చేపట్టాలని సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేయడానికి చర్యలు అన్ని భద్రత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనరేట్ పరిధిలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్., పెద్దపెల్లి డిసిపి కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, సుధేష్ జంకర్ సి ఐ ఎస్ ఏ /ఏసీ, సర్వర్ సిఐఎస్ఎఫ్ కమాండెంట్, ఎస్ ఏ. రాజు, డిప్యై. కమాండెంట్,చందన్ కుమార్ సమత ఎన్టిపిసి ఈడి, లలిత్ కుమార్ ఆర్ జి వన్ జీఎం, రాముడు జిఎం. ఆర్ జి – టూ, ఎం సుదర్శన్ రావు ఆర్ జి త్రీ జి ఎం, ఎం శ్రీనివాస్ జి ఎం శ్రీరాంపూర్, ఉదయ్ ఆర్ ఎఫ్ సి ఎల్ సి జి ఎం., సోమనాథ్ సంక డిజిఎం హెచ్ఆర్ ఎన్ టి పి సి, భగవాన్ రెడ్డి మంచిర్యాల్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, అనిల్ కుమార్ పెద్దపల్లి డిస్టిక్ ఫైర్ ఆఫీసర్,బి. రాంబాబు ఏ ఈ ఈ పార్వతీ పంప్ హౌస్, రాకేష్ రెడ్డి, హెచ్ పి సి ఎల్ , రామగుండం, రవి రాజ్ ఐఓసీఎల్ రామగుండం, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసిపిఎం రమేష్ మంచిర్యాల ఐఎఫ్ఎస్సి జైపూర్ ఏసిపి ఆర్ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, సి ఐ ఎస్ ఎఫ్ , సి ఆర్ పీ ఎఫ్ అధికారులు, సింగరేణి ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్, తదితర సంస్థల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు



ఖానాపూర్, మే 8(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానను గురువారం రోజున ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో దవాఖానాలు ఏర్పాటు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంత ప్రజలు పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.డాక్టర్లు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలన్నారు.ఈ ప్రాంతంలో మరిన్ని దవాఖానాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ కలసి దయాలసిస్ సెంటర్ లను ఏర్పాటు చేయాలని కోరామని,త్వరలో దయాలసిస్ సెంటర్ ఏర్పాటు కాబోతోందన్నారు.అనంతరం అదే గ్రామానికి చెందిన సిరిపల్లి బీరయ్య, శ్రీనివాస్ లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ హరీష్ రాజ్,డాక్టర్ ఉమా శ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి,ఇసాక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూ వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి కొప్పుల



ధర్మపురి మే 08(వుదయం విలేఖరి): పట్టణంలో గురువారం బీఆర్ఎస్ నాయకుడు పురాణపు.సాంబు కోడలు లక్ష్మీ ప్రసన్న వెంకట గోపాల కృష్ణ దత్ ల వివాహం ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా ఈ వివాహ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథి గా పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, సంగి సత్తెమ్మ, అయ్యోరి రాజేష్ ,అక్కనపల్లి సునీల్ ,ఇందారపు రామన్న , సౌల భీమయ్య, చిలువేరి శ్యాంసుందర్, ఓడ్నాల మల్లేశం, సంగి శేఖర్,గడ్డం బాలరాజు, చిర్నేని.నరసయ్య,ఎస్డి యూనూస్, స్తంభంకాడి .మహేష్, చుక్క రవి, సంగి.శ్రీను,బండారి అశోక్,కల్లెపు రాజిరెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 2.75 లక్షల రూపాయల విలువగల అయిదున్నర కిలోల గంజాయి పట్టివేత



మే 8 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి): ఎనిమిదవ తారీకు గురువారం ఉదయం నిషేదిత గంజాయిని ఏడుగురు మగ వ్యక్తులు,మూడు మోటారు సైకిళ్లపై ఊట్లపల్లి వైపు నుండి అశ్వారావుపేట వైపుకి వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వాహన తనిఖీలు చేస్తుండగా అశ్వారావుపేట పోలీసులు భద్రాచలం రోడ్డులోని హెచ్.పీ పెట్రోలు బంకు వద్ద పట్టుకుని విచారించడమైనది.వీరి వద్ద నుండి 5.5 కేజీల గంజాయి,06 సెల్ఫోన్లు,03 మోటారు సైకిళ్ళు స్వాదీనపరచుకోవడమైనది. నిషేదిత గంజాయితో పట్టుబడిన ముద్దాయిలు షేక్ ఫిరోజ్ ఖాన్, అశ్వారావుపేట .గండికోట.ప్రభు కుమార్ అశ్వారావుపేట పసుపులేటి.గోపీచంద్ అశ్వారావుపేట పుట్టా.జగదీష్ వేగవరం,జంగారెడ్డిగూడెం మండలం, ఆవుల.సుధీర్ రెడ్డి .ఇర్లపాడు, శావల్యాపురం-మండలం తిరువీధుల కార్తీక్ ఉప్పలూరు,కంకిపాడు-మండలం. బుల్లా సంజయ్ ఓ.చంపాపేట్, హైదరాబాద్,పెనుమూలి,దుగ్గిరాల-మండలం మరియు వీరితో పాటు పరారీలో ఉన్న గంజాయి వ్యాపారి అయిన .రాము సప్లయర్ మరియు కొంత మంది వినియోగదారులు ఉన్నారని తెలిసింది. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడమైనది. గంజాయి పట్టుకున్న వారిలో అశ్వారావుపేట సిఐ పి.నాగరాజు,ఎస్సై టి.యాయతి రాజు,మరియు హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర రావు, కానిస్టేబుళ్ళు హరిబాబు,కృష్ణ ప్రసాద్, పి.రమేష్ రావు,రామకృష్ణ,నరేష్ బాబు .భానుచందర్,.వెంకటేశ్వరరావు, .సంతోష్ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలిగా ఉంటూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న సూరేపల్లి సుజాత.

-సుజాత తీరును తీవ్రంగా ఖండిస్తున్నా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి.



నర్సంపేట, మే 8 (వుదయం ప్రతినిధి) నర్సంపేట బిజెపి పట్టణం అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి పాల్గొని వారు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పై సోషల్ మీడియాలో ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్ట్ దుర్మార్గం అని ఆపరేషన్ సింధూర్ పై యావత్ ప్రపంచమంతా భారత్ కు మద్దతు ఇస్తుంటే సుజాతలాంటి కొంతమంది అర్బన్ నక్సల్స్ దేశ సమగ్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారని వీరి మాటలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. 26 మంది మహిళల సింధూరాన్ని తుడిచేసిన నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదు? ముఖ్యమంత్రి సహా రాష్ట్ర ప్రభుత్వం కూడా సైనిక చర్యలకు సంఘీభావం తెలిపింది. కానీ ? రాష్ట్ర ముఖ్యమంత్రి నియమించిన వ్యక్తే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మౌనమేల? సీఎం వెంటనే సూరెపల్లి సుజాతపై చర్యలు తీసుకోవాలని తీసుకోకుంటే తగిన గుణపాఠం చెబుతాం అన్నారు. ఒక మహిళగా ఉండి మహిళలు చేత నిర్వహించబడిన ఆపరేషన్ సిందూర్ ను ఎగతాళి చేయడం దుర్మార్గం, దేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) కూనమల్ల పృథ్వీరాజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రం సరిత, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక ప్రసాద్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటి



మే 8 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట మండల కేంద్రంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్ ఇటీవలే కారు ప్రమాదం జరగగా వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారిని పరామర్శించన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి , కాసాన్ చంద్రమోహన్ , సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు...

# సరస్వతీ పుష్కరాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఐ జి చంద్రశేఖర్ రెడ్డి,





జయశంకర్ భూపాలపల్లి మే 08(వుదయం ప్రతినిధి) ఈ నెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజుల పాటు జరిగే కాళేశ్వరం సరస్వతీపుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు మల్టీ జోన్ ఐజీ .చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి కాళేశ్వరంలో దేవాలయ పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ఏరియాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తుల క్యూ లైన్ లు, పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఐ జి మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున తెలంగాణతో పాటు, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ నుంచి భక్తులు హాజరవుతారని, భక్తులకు ఇబ్బందుకు కలగకుండా పకడ్బంది చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అంతకు ముందు కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ఐ జి కి దేవాలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం, భూపాలపల్లి, డీఎస్పీలు రామ్ మోహన్ రెడ్డి, సంపత్ రావు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మహాదేవపూర్ సీఐ రాం చందర్ రావు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహుని చందనోత్సవం

-అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు
-నమో నరసింహ నామంతో మా ర్మోగిన ఆలయం



ధర్మపురి మే 08 (వుదయం విలేకరి): ప్రాచీన ప్రముఖ పుణ్య క్షేత్రం ధర్మపురి శ్రీలక్ష్మి నారసింహ స్వామి వారినవరాత్రోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు గురువారం కార్యనిర్వ హణాధికారి సంకటాల.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు స్వామివారికి చందనోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుండి పురుష సూక్తం, శ్రీ సూక్త ,కల్పోక్త ,న్యాస పూర్వక షోడశో పచార పూజ, సహస్రనా మార్చన, పంచోపనిషత్ లతో, మాన్య సూక్తం తో రుద్రాభిషేక పూజలు, విశేష పూజలు, సప్తా హారతి,భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి చందనోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చందనంతో శ్రీ యోగ, ఉగ్రనరసింహ స్వామివారి మూల విరాట్ లకు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందానోత్సవం లో ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో వేదపండి తులు బొజ్జా. రమేష్ శర్మ,ప్రవీణ్ కుమార్ శర్మ,ముఖ్య అర్చకులు నంబి. శ్రీనివాసచార్యులు,ఉప ప్రధాన అర్చకులు నెరేళ్ల. శ్రీనివాసచార్యు లు, సి హెచ్ రమణయ్య, అర్చకులు,నంబి. నరసింహ మూర్తి, నెరేళ్ల సంతోష్,ఒద్దిపర్తి. కళ్యాణ్, సముద్రాల.వంశీ, చక్రపాణి. కిరణ్,బొజ్జా.సంతోష్, బొజ్జా. సంపత్,బొజ్జా.రాజగోపాల్,సీనియర్ అసిస్టెంట్ అల్వాల్. శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఒకరు మృతి



కాసిపేట మే 8 (వుదయం విలేకరి) కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధి కోమటి చేను గ్రామానికి చెందిన జాడి శంకర్,(59) తండ్రి పేరు బానయ్య, , వృత్తి కూలీ, కాశీరాం వాడ దేవాపూర్, లో నివసించే జాడి శంకర్ సంవత్సరం నుండి ఫిట్స్ వ్యాధి వస్తుండగా చికిత్స చేయిస్తున్న ఇప్పటివరకు తగ్గలేదు, ఇదే క్రమంలో తన సొంత గ్రామం అయిన కోమటి చేను గ్రామ శివారులో మృతుడికి గల చేనుకి గురువారం ఉదయం 11 గంటల సమయంలో పని నిమిత్తం వచ్చి తిరిగి ఇంటికి వెళ్లకపోవడంతో మృతుడి కొడుకు జాడి సత్యనారాయణ, మృతుడి ఆచూకీ కోసం, వారి చేను వద్దకు రాత్రి 8:30 గంటలకు వచ్చి చూడగా మృతుడు తమ చేనులో కిందపడి చనిపోయి ఉన్నాడని, మృతుడు అనారోగ్యం వల్ల గాని లేదా వడదెబ్బ వల్ల గాని చనిపోయి ఉండవచ్చు అని మృతుడి కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని కాసిపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన తహాశీల్దార్ రాంబాబు.



మధిర మే 8 (వుదయం ప్రతినిధి) గురువారం మధిర తహసిల్దార్ రాంబాబు సిబ్బంది చేతుల మీదుగా ఆఫీసులో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారం తో మంజూరైన 42 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ దార బాలరాజు,కర్నాటి రామారావు, ఖమ్మంపాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పా వెంకయ్య బాబు, బీసీ సెల్ అధ్యక్షులు బుచ్చి రామయ్య, తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్, దూదేకుల జానీ తదితరులు పాల్గొన్నారు

# నెక్సస్ కు అగ్రస్థాయి రేటింగ్‌లు

## క్లైమేట్, నీటి సంరక్షణ పట్ల నిబద్ధతకు సీడీపీ గుర్తింపు



ముంబై, మే 8, 2025 %-% శీతోష్ణస్థితి మార్పులకు వ్యతిరేకంగా పోరాటంలో అత్యుత్తమ నిబద్ధతకు లానెక్సెస్‌ను క్లైమేట్ ప్రొటెక్షన్ ఇన్షియేటివ్ సీడీపీ సత్కరించింది. ప్రస్తుత మదింపులో సీడీపీ ఈ స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీకి "వాతావరణ" విభాగంలో "%ూ%" టాప్ గ్రేడ్‌ను ఇచ్చింది. దీంతో సీడీపీ మూల్యాంకనం చేసిన 24,700 కంటే ఎక్కువ కంపెనీలలో లానెక్సెస్ టాప్ 2 శాతంలో ఉంది. శీతోష్ణస్థితి పరిరక్షణలో తమ కార్యకలాపాలను ముఖ్యంగా పారదర్శకంగా, సమగ్రం గా నివేదించే మరియు సంబంధిత ప్రాజెక్టులను అమలు చేసే కంపెనీలకు "%ూ%" గ్రేడ్ ఇవ్వబడుతుంది. అలా చేయడానికి, అవి శాస్త్రీయంగా మంచి లక్ష్యాలను నిర్దేశించు కోవడం, శీతోష్ణస్థితి పరిరక్షణ ప్రణాళికను రూపొందించడం వంటి తమ వ్యూహాలు, చర్యలను ప్రదర్శించాలి. లానెక్సెస్ 2012 నుండి సీడీపీకి శీతోష్ణస్థితి పరిరక్షణ సంబం ధిత డేటాను వెల్లడిస్తోంది. అంతేగాకుండా, నీటి వనరులను సురక్షితంగా, బాధ్యతాయుతంగా ఉపయోగించుకో వడం పట్ల లానెక్సెస్ నిబద్ధతను సీడీపీ మదింపు వేసింది. ఆ సంస్థ "%ూ%-" గ్రేడ్‌ను అందించింది. "మా ఉత్పత్తులు మరియు నైపుణ్యంతో మేము సుస్థిర అభివృద్ధికి గణనీయ సహకా రాన్ని అందిస్తాం. అదే సమయంలో, మా కొనుగోలుదారులు వారి సుస్థిరత్వ లక్ష్యాల ను సాధించడంలో మేం సహాయం చేస్తాం. సీడీపీ పునరుద్ధరించబడిన టాప్ రేటింగ్ శీతోష్ణస్థితి పరిరక్షణ పట్ల మా నిబద్ధతను నొక్కి చెబుతుంది మరియు మేం సరైన మార్గంలో ఉన్నామని తెలియచేస్తుంది" అని లానెక్సెస్ ఏజీ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యుడు హుబర్ట్ ఫింక్ అన్నారు.

లానెక్సెస్ ఏజీ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యుడు హుబర్ట్ ఫింక్ అన్నారు.నెక్సస్ కు అగ్రస్థాయి రేటింగ్‌లు క్లైమేట్, నీటి సంరక్షణ పట్ల నిబద్ధతకు సీడీపీ గుర్తింపు ముంబై, మే 8, 2025 %-% శీతోష్ణస్థితి మార్పులకు వ్యతిరేకంగా పోరాటంలో అత్యుత్తమ నిబద్ధతకు లానెక్సెస్‌ను క్లైమేట్ ప్రొటెక్షన్ ఇన్షియేటివ్ సీడీపీ సత్కరించింది. ప్రస్తుత మదింపులో సీడీపీ ఈ స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీకి "వాతావరణ" విభాగంలో "%ూ%" టాప్ గ్రేడ్‌ను ఇచ్చింది. దీంతో సీడీపీ మూల్యాంకనం చేసిన 24,700 కంటే ఎక్కువ కంపెనీలలో లానెక్సెస్ టాప్ 2 శాతంలో ఉంది. శీతోష్ణస్థితి పరిరక్షణలో తమ కార్యకలాపాలను ముఖ్యంగా పారదర్శకంగా, సమగ్రం గా నివేదించే మరియు సంబంధిత ప్రాజెక్టులను అమలు చేసే కంపెనీలకు "%ూ%" గ్రేడ్ ఇవ్వబడుతుంది. అలా చేయడానికి, అవి శాస్త్రీయంగా మంచి లక్ష్యాలను నిర్దేశించు కోవడం, శీతోష్ణస్థితి పరిరక్షణ ప్రణాళికను రూపొందించడం వంటి తమ వ్యూహాలు, చర్యలను ప్రదర్శించాలి. లానెక్సెస్ 2012 నుండి సీడీపీకి శీతోష్ణస్థితి పరిరక్షణ సంబం ధిత డేటాను వెల్లడిస్తోంది. అంతేగాకుండా, నీటి వనరులను సురక్షితంగా, బాధ్యతాయుతంగా ఉపయోగించుకో వడం పట్ల లానెక్సెస్ నిబద్ధతను సీడీపీ మదింపు వేసింది. ఆ సంస్థ "%ూ%-" గ్రేడ్‌ను అందించింది. "మా ఉత్పత్తులు మరియు నైపుణ్యంతో మేము సుస్థిర అభివృద్ధికి గణనీయ సహకా రాన్ని అందిస్తాం. అదే సమయంలో, మా కొనుగోలుదారులు వారి సుస్థిరత్వ లక్ష్యాల ను సాధించడంలో మేం సహాయం చేస్తాం. సీడీపీ పునరుద్ధరించబడిన టాప్ రేటింగ్ శీతోష్ణస్థితి పరిరక్షణ పట్ల మా నిబద్ధతను నొక్కి చెబుతుంది మరియు మేం సరైన మార్గంలో ఉన్నామని తెలియచేస్తుంది" అని లానెక్సెస్ ఏజీ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యుడు హుబర్ట్ ఫింక్ అన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



లక్షెట్టిపేట, మే 08 (వుదయం ప్రతినిధి): రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టి పేట మండలంలోని ఇటిక్యాల, కొత్తూరు, నెల్కివెంకటాపూర్, మోదెల, చందారం, దౌడెపల్లి, పాతకొమ్ముగూడెం, కొత్తకొమ్ముగూడెం, గంపలపల్లి, తిమ్మాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు రశీదు జారీ చేయాలని, రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్‌లో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు ఆటోమేటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు స్థానికంగా మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని, ఈ క్రమంలో పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ సేవలను విస్తృతపరచండి.

## పోస్టల్ అవార్డుల ప్రధాన ఉత్సవంలో పోస్టల్ సూపరిండెంట్ వీరభద్ర స్వామి.



మధిర మే 8 (వుదయం ప్రతినిధి) పోస్టల్ సేవలను ప్రజలకు చేరువయ్యేలా విస్తృతపరచాలని పోస్టల్ సూపరిండెంట్ వీరభద్ర స్వామి అన్నారు. గురువారం మధిర సబ్ ఆఫీసులో పోస్టల్ మధిర సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ వై. కోటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గత వార్షిక సంవత్సరంలో పోస్టల్ సేవలను అత్యుత్తమంగా అందించిన వారికి పోస్టల్ సూపరిండెంట్ వీరభద్ర స్వామి చేతులు మీదగా వివిధ కేటగిరీల్లో బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పోస్టల్ సూపరిండెంట్ వీరభద్రస్వామి మాట్లాడుతూ ప్రజలకు చేరువయ్యేలా పోస్టల్ డిపార్ట్మెంట్ పథకాలను విస్తృత పరచాలని పోస్టల్ మరియు గ్రామీణ తపాలా సిబ్బందిని ఆయన కోరారు. నేడు పోస్ట్ ఆఫీస్ ద్వారా ఎన్నో పథకాలు ఉన్నాయని, చిన్న పిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ల వరకు సేవింగ్స్ పథకాలు ఉన్నాయని వీటిని గురించి వారికి తెలియపరిచి ఈ పథకాల లాభాలను వారికి అందే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఎస్.బి, ఆర్డి, టిడి, ఎస్ఎస్ఎ లాంటి పథకాలతో పాటు ఆర్.పి.ఎల్.ఐ, పి.ఎల్. ఐ లాంటి పథకాలను ప్రజలకు చేరువు చేయాలని ఆయన కోరారు. అంతేకాక పోస్ట్ ఆఫీస్ ద్వారా యాక్సిడెంట్ పాలసీలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించాలని ఆయన కోరారు. పోస్టల్ పేమెంట్ బ్యాంకు ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల్లో విస్తృత సేవలు అందించాలని ఆయన కోరారు. భారతదేశంలో అతి నమ్మకమైన వ్యవస్థ పోస్ట్ ఆఫీస్ మాత్రమేనని ఈ వ్యవస్థ పై ప్రజల్లో పూర్తి నమ్మకం ఉందని పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా సేవలు విస్తృతపరచాలని పోస్టల్ సిబ్బందిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు మరియు గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు

# పాఠశాల విద్యార్థులకు తెలంగాణ రైసింగ్ ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం.



మధిర మే 8 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని సి.పి.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రైసింగ్ అనే కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత శిక్ష వేసవి శిక్షణ శిబిరంలో మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రైజింగ్ అనే కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి వారికి డ్రాయింగ్,క్యారం బోర్డ్,వాలీబాల్,డాన్స్ తదితర ఆటలలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహద పడుతాయి



రామకృష్ణాపూర్ మే 08 (వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో జుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సింగరేణి వారి సౌజన్యంతో సమ్మర్ క్యాంప్ లో భాగంగా యోగ, కరాటే, సెల్ఫ్ డిఫెన్స్, కలరి, కర్ర సాము శిక్షణ పొందుతున్న పిల్లలను సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది పిల్లలు ఉదయం లేవకుండా రాత్రంతా మొబైల్ లో గేమ్స్ ఆడుకుంటూ టీవీలు చూసుకుంటూ సమయాన్ని వృధా చేస్తున్నారు,కానీ ఇక్కడకి వచ్చిన మీరందరూ చాలా శ్రద్ధతో యోగా, కరాటే, కర్ర సాము, కలరి వంటి విద్యలను నేర్చుకుంటున్నారు. ప్రతి తల్లిదండ్రులు ఇదే విధంగా పిల్లలను సమ్మర్ క్యాంపులో పాల్గొనేలా చూడాలని, వారి మానసిక ఉల్లాసానికి ఇది ఎంతో దోహదపడుతుందని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల సమయాన్ని వృధా చేయకుండా అన్ని విద్యలు నేర్పించాలని అన్నారు. కరాటే లో 24 సంవత్సరాలు అనుభవం కలిగినటువంటి మాస్టర్ జులశ్రీనివాస్ ని కేరళ నుండి వచ్చినటువంటి కలరి,కర్ర సాము గురువుగారైన యశ్వంత్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏల్పుల సత్తయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి:

## బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ



బెల్లంపల్లి, మే8 (వుదయం ప్రతినిధి) ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ అన్నారు. గురువారం బెల్లంపల్లి మండలం కన్నాల పైలెట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో ఆయన సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. కన్నాల గ్రామ పంచాయతీలో 56 ఇళ్ళు మంజూరు కాగా ఇప్పటి వరకు 34 మాత్రమే ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. 8 మంది లబ్దిదారులు బేస్ మెంట్ స్థాయి వరకు నిర్మించుకున్న వారికి మొదటి విడత లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిందన్నారు. మిగతా 22మంది లబ్దిదారులకు మార్కవుట్ ఇచ్చిన నిర్మాణ పనులు ప్రారంభించని లబ్దిదారులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మహేందర్, ఎంపిఓ వేదాల శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ బోర్లకుంటా శ్రీనివాస్, మాజీ జెడ్పిటీసీ కారుకురి రామచందర్, నాయకులు భూమయ్య,మహేష్, మల్లేష్, భరత్, జిల్లపల్లి వెంకటస్వామి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టాలి


## -ఎస్సీఆర్పీఎస్ జాతీయ సలహాదారు నర్సయ్య



పెద్దవంగర, మే 8 (వుదయం ప్రతినిధి): భారత రాజ్యాంగంపై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టాలని ఎస్సీఆర్పీఎస్ జాతీయ సలహాదారు గుండాల నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం జలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మార్చేందుకు మనువాదులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో బీజేపీ ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. న్యాయ, విద్యా వ్యవస్థలను మనువాదులతో నింపేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. పూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. జనాభా ప్రాతిపదికన షెడ్యూల్ కులాల హక్కులను సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సోమారపు వీరస్వామి, ఉపాధ్యక్షుడు మంగలపల్లి రామస్వామి, గుడాల ప్రకాష్ రావు, జలగం జంపయ్య, చిలుక సైదులు, చింతల ఐలయ్య, చిలుక సిద్దు, చెడుపాక యాకస్వామి, రాంపాక సతీష్, దంతాలపల్లి మహేష్, సుంకరి యాకన్న, చిలుక శ్రీహరి, అయిత గణేష్, జలగం మహేందర్, జలగం యాకన్న తదితరులు పాల్గొన్నారు.

### మే 12న అన్నమయ్య కళాక్షేత్రంలో హరినామ సంకీర్తన

తిరుపతి మే 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీ మే 12న అన్నమయ్య జయంతి సందర్భంగా అన్నమయ్య కళాక్షేత్రంలోని గోపాల్ బాబా ఆశ్రమంలో 10 నుంచి 12 గంటల వరకు వెంకటేశ్వర స్వామి నామస్వరన చేయాలని రాష్ట్ర జిల్లా స్థాయి సమన్వయకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామీజీ తెలిపారు.. ఈ సందర్భంగా



తిరుపతి అనుబంధ క్షేత్రాల్లో హరినామ సంకీర్తన జరగాలి భక్తుల విన్నవించారు. తిరుమల కొండపై కూల్చివేసిన అన్నమాచార్యుల విగ్రహం హనుమంతుని విగ్రహం అన్నమయ్య విగ్రహం తిరిగి పనులు నిర్మించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో హరినామ సంకీర్తన జరగాలి ఇవి నెరవేర్చాలని అన్నమయ్య జయంతి సందర్భంగా వెంకటేశ్వర స్వామి నామ స్మరణ చేయడం జరుగుతుందని తెలిపారు.

# పత్రికల పై దాడి.. ప్రజాస్వామ్యం పై దాడి

-సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై పోలీసుల దాడి ని ఖండిద్దాం
-పత్రికల హక్కులను కాలరాస్తే సహించేది లేదు
-నిరసనలో జర్నలిస్టులు
-సాక్షి ఎడిటర్ ఇంటి పై ఏపీ పోలీసుల దాడి నీ నిరసిస్తూ జర్నలిస్టుల ఆందోళన



నాగర్ కర్నూల్ మే 08(వుదయం ప్రతినిధి) పత్రికల పై దాడి ప్రజాస్వామ్యం పై దాడి అని సీనియర్ జర్నలిస్టులు అన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై ఆంధ్రప్రదేశ్ పోలీసుల దాడిని నిరసిస్తూ గురువారం సాయంత్రం జర్నలిస్టుల ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు కంది కొండ మోహన్, పరిపూర్ణం, అహ్మదుల్లా ఖాన్,శేఖరా చారి, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ వెంకటేష్, సిపిఎం నాయకులు పోదిల రామయ్య లు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై కక్ష సాధింపుగా పోలీసులతో దాడి చేయించిందని వారు ఆరోపించారు. పత్రికా స్వేచ్ఛను భంగం కలిగించే చర్యలకు పాల్పడితే జర్నలిస్టు కుటుంబం సహించే పరిస్థితి లేదని వారు హెచ్చరించారు. పత్రికలు ఏవైనా తాము జర్నలిస్టుగా వేరువేరు పత్రికలలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలను ఏ ప్రభుత్వాలు పూనుకున్న ఎదిరించి పోరాడుతామని హెచ్చరించారు. ఏపీ ప్రభుత్వం ఇలాంటి చర్యలను మానుకోవాలని రాజకీయ కక్షలకు పత్రికలను భాగస్వాములను చేయడం తగదని వారన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై మరోమారు ఇలాంటి ఘటనలకు పాల్పడితే జర్నలిస్టు సంఘాలుగా ఉద్యమాలకు తెరతీస్తామని హెచ్చరించారు. మరొకసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని వారన్నారు. కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రా నిక్ మీడియా జర్నలిస్టులు రాం లక్ష్మణ్, బాలస్వామి, రాజేష్ గౌడ్, దర్వేశ్, కొండకింది మాధవరెడ్డి, ఏటిగడ్డ వెంకటేష్, మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, సత్యం, ప్రసాద్, వినయ్ గౌడ్, శ్రీశైలం, సైదులు, పరమేష్, శ్యామ్, మహమ్మద్ దస్తగిరి, విజయ్, సాదిక్, సునిగిరి సురేష్,మహమూద్, టీ.ప్రదీప్, సయ్యద్ రబ్బాని,మహమ్మద్ రహీం, వెంకటేష్, టీవీ 5 సత్యం, రియాజ్, మహమ్మద్ సమీర్, విఠల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు

## -పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు సంపత్, భార్గవరామ్



బెల్లంపల్లి, మే8 (వుదయం ప్రతినిధి) తెలుగుదేశం పార్టీలో ప్రజల్లో ఉంటూ కష్టపడ్డ వారికే పదవులు దక్కుతాయని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు వాసాల సంపత్, ఓరగంటి భార్గవరామ్ అన్నారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లో తెలుగుదేశం పార్టీ నూతన మండల కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పార్టీలో పదవులు రావాలంటే నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలను వెలికితీస్తూ ప్రజలలో మమేకం కావాలి తప్ప పార్టీ పేరు చెప్పుకొని తిరగడం సమంజసం కాదన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులుగా మణిరాం సింగ్, ప్రధాన కార్యదర్శి జీవరత్నం, కోశాధికారి అంబాల మహేందర్, తాండూరు మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సాగర్ , కోశాధికారి బీర్కూరు శ్రీనివాస్, నేన్నెలా మండల అధ్యక్షులు ఠాకూర్ గణేష్ సింగ్, ఉపాధ్యక్షులు శంకర్, కోశాధికారి రాములు, బెల్లంపల్లి రూరల్ అధ్యక్షులు గద్దల నారాయణ, కాసిపేట మండల్ సోగాలసాగర్, కన్నపెల్లి మండల అధ్యక్షులు గోమాస పోషమల్లు లను అధికారికంగా ధ్రువీకరించి సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్టీఏ మెంబెర్ బాదర్ల జోషి ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం మే 08( వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను రవాణా శాఖ బోర్డు సభ్యులు బాదర్ల జోషి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు, బ్రెడ్ పంచిన అనంతరం జ్యోతి అనాధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పెప్పర్ స్ప్రే ను సైతం ఎదుర్కొని పోరాడిన యోధుడు పొన్నం ప్రభాకర్ అని ప్రజల మనిషిగా, ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో ఉండే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యులు కనకరాజు, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, బాలాజీ, కున్సోత్ కిషన్, మాజీ కౌన్సిలర్ తలుగు అనిల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన బాధ్యతని సక్రమంగా వినియోగించుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## పార్టీ శ్రేనులకు ఎంపీ ఈటల రాజేందర్ పిలుపు







మేడ్చల్ మల్కాజ్గిరి మే 8 (వుదయం ప్రతినిది)బీ ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు ఇచ్చిన బాధ్యతని సక్రమంగా వినియోగించుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ దిశ దశ లను కార్యకర్తలకు మార్గనిర్దేశం చేసారు. మేడ్చల్ మల్కాజ్గిరి రూరల్ జిల్లా! దమ్మాయిగూడ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా తోట నరేష్ పటేల్ ను మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు ' బుద్ధి శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు మరియు జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిదంగా రాష్ట్ర బిజెపీ మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి (పెద్ది)మోహన్ రెడ్డి , మేడ్చల్ రూరల్ జిల్లా గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల విక్రంరెడ్డి ,మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి లను మర్యాదపూర్వకముగా కలిసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా తోట నరేష్ మాట్లాడుతూ నాకు దమ్మాయిగూడ మున్సిపల్ బిజెపి అధ్యక్షులుగా ఈ అవకాశాన్ని కల్పించినందుకు తనపై నమ్మకం ఉంచి తనకిచ్చిన బాధ్యతను సక్రమంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తూ, దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి తొడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్, బీజేవైఎం కార్యదర్శి విక్రమ్ సింగ్,శేఖర్ చారి, జిల్లా ఓబీసీ మోర్చా కృష్ణ, బిలకంటి దర్మేందర్, బిజెపి 7వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ గోవర్ధన్ రెడ్డీ, పద్మావతి, బిజెపి సీనియర్ నాయకులు చక్రపాణి, రగునాథ్ సింగ్, లక్ష్మారెడ్డి, భూత్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, డాక్టర్ బాలయ్య, డాక్టర్ ఆంజనేయులు కుమార్, ఆనంద్, వెంకటేశ్వర్లు, చిరంజీవులు, రవీందర్ రెడ్డీ, ప్రభాకర్, లింగా సంతోష్, సుధాకర్, ప్రణీత్, పూర్ణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలుపై క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశం.

### అదనపు కలెక్టర్ బి ఎస్ లత



జగిత్యాల మే 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా అదన కలెక్టర్ బి ఎస్ లత అధ్యక్షతన జిల్లా సమీకృత కార్యాలయం లో యాసంగి 20245 కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు పై క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మదన కలెక్టర్ బిఎస్ లతా మాట్లాడుతూ 428 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు 26 వేల 557 మంది రైతుల దగ్గర నుండి 19 లక్షల 17 వేల 940 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు ఇందులో 26,516 మంది రైతుల వద్ద నుండి దొడ్డు రకం 19 లక్షల 14 వేల రైతుల దగ్గర నుండి సన్న రకం వరి ధాన్యం 3150 క్వింటాళ్ల కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు దానికి గాను 26,557 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 303.57 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు తదుపరి దీనికి సంబంధించిన పౌరసరఫరాల క్షేత్ర సహాయ సిబ్బంది రోజువారి వారి పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతులకు వరి ధాన్యం అమ్ముకోవడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటూ తగు నివేదికలు సమర్పించాలని కొనుగోలు కేంద్రాలలో రైస్ మిల్లులలో సరిపడు హమాలీలను సమకూర్చుకునెలా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ జిల్లా సహకార శాఖ అధికారి పౌరసరఫరాల క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు

# ధాన్యం సేకరణ సజావుగా.



జగిత్యాల మే 08 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ధాన్యం చేయబడిన సజావుగా నడుస్తుందని జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ తెలిపారు బుధవారం జగిత్యాల వ్యవసాయ మార్కెట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ జగిత్యాల ధాన్యం కొనుగోడు కేంద్రంలో రైతులు ధర్నా చేసిన నేపథ్యంలో గురువారం జిల్లా సహకార అధికారి జిల్లా పౌరసరఫరాల అధికారి జితేంద్ర ప్రసాద్ చలిగల్ మార్కెట్ యార్డును సందర్శించారు ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి ప్రకటన జారీ చేశారు చలిగల్ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లుకు తరలించినట్లు ఈ అంశంలో రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లనట్లు జిల్లా సహకార అధికారి ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలో గన్ని సంచుల కొరతలేదని రైతులకు తగినన్ని గన్ని సంచులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా సహకార అధికారి వివరించారు గురువారం జిల్లాలో ఒక లక్ష 52,000 క్వింటాల ధాన్యం కొనుగోలు చేసినట్లు దాన్ని సేకరణలో జగిత్యాల జిల్లా రాష్ట్రంలో 5వ స్థానంలో ఉన్నట్లు జిల్లా సహకార అధికారి ఆ ప్రకటనలు వివరించారు

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

### ముమ్మరంగా సాగుతున్న శిబిరాలు - క్రీడాకారుల నుండి అనూహ్యస్పందన
### లిసందడిగా కొనసాగుతున్న స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ క్యాంప్స్లి





హైదరాబాద్ మే 8 (వుదయం ప్రతినిది ): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని స్పోర్ట్స్ స్టేడియాలతో పాటు 32 జిల్లా కేంద్రాల్లో ఈ ఉదయం నుండి ఈ శిబిరాలకు అనూహ్య స్పందన కనిపిస్తోంది రాష్ట్రవ్యాప్తంగా జూన్ 6వ తేదీ వరకు కొనసాగనున్న ఈ శిబిరాలలో పాల్గొంటున్న యువ క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అందజేసింది. క్రీడా సామాగ్రిని అందించడంతోపాటు ఆయా క్రీడాంశాల్లో అసిస్టెంట్ కోచులుగా వ్యవహరించే అర్హులైన సీనియర్ ప్లేయర్లకు గౌరవ వేతనం కూడా పెంచింది. దీనితో ప్రతి 20 మంది క్రీడాకారులకు ఒక కోచ్ చొప్పున వివిధ క్రీడాంశాల్లో శిక్షణ అందిస్తున్నారు. ఈ శిబిరాలలో పాల్గొనే క్రీడాకారులు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. గతంలో 2500 మంది క్రీడాకారులు నగరంలో వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనగా, ఇప్పటికే దాదాపు ఐదు వేల మంది ఈ శిబిరాల్లో పాల్గొనడానికి మంది ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇంకా ప్రతిరోజు కూడా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకునే వారి సంఖ్య పెరుగుతూ వస్తుంది.గతం కంటే రెట్టింపు వేసవి శిక్షణ శిబిరాలు ఏదో మొక్కుబడిగా నామమాత్రంగా నిర్వహించకుండా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అందుబాటులోకి తీసుకురావడం పిల్లలతో పాటు పేరెంట్స్ ను కూడా క్యాంపులలో భాగస్వామ్యం చేయడం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయడం అలాగే రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత ఈ మధ్య విరివిగా ప్రచారం చేయడం మొదలైన అంశాలను కలిపి ఈసారి గతం కంటే రెట్టింపైన స్పందన, ఉత్సాహం లభిస్తోంది.

### -సందడిగా స్టేడియాలు

ఈ సంవత్సరం జంట నగరాల స్టేడియంలో ప్రయోగాత్మకంగా ఈ వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనే విద్యార్థుల తల్లిదండ్రులకు యోగా మరియు జుంబా డాన్స్ ఉచితంగాకార్యక్రమాలు ఏర్పాటు చేస్తుండడం తో పిల్లలతో పాటు తల్లిదండ్రులు పాల్గొనడంతో స్టేడియాల్లో సందడి కనిపిస్తుంది . శిబిరాల్లో పాల్గొనే క్రీడాకారులకు అన్ని రకాల మెడికల్ సదుపాయాలు మరియు మంచినీటి వసతి కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్టం చేయడంతో ఈ సంవత్సరం ఈ క్యాంప్స్ కు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఛాంపియన్ లను తీర్చిదిద్దడమే లక్ష్యంగా... సమ్మర్ కోచింగ్ క్యాంపు కేవలం టైంపాస్ కి మాత్రమే కాకుండా
ఈ క్యాంపు లలో మంచి ప్రతిభ కన పరిచిన విద్యార్థినీ విద్యార్థుల సమాచారాన్ని సంక్షిప్తం చేసి ఆన్లైన్లో వారు నమోదు చేసుకున్న వివరాల ద్వారా ఆయా క్రీడా పోటీల సందర్భంగా ఆసక్తి ఉన్నవారిని ఆయా క్రీడా పోటీలలో పాల్గొనే విధంగా స్పోర్ట్స్ స్కూల్ అకాడమీల సెలక్షన్ల సందర్భంగావారికి సమాచారం ఇవ్వాలని స్పోర్ట్స్ అథారిటీ అధికారులు భావిస్తున్నారు. అంతేకాకుండా వారికి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే విధంగా ఏడాది పొడుగునా ఏదైనా కార్యక్రమాలు నిర్వహిస్తే వారిని అందులో భాగస్వామ్యం చేసే విధంగా ఆలోచనలుచేస్తున్నారు.తల్లిదండ్రులకు ఉచిత యోగ/ జుంబా డాన్స్ ఏర్పాటు చేయడంతో ప్లేయర్స్ తో పాటు పేరెంట్స్ ఉత్సాహం మునుపెన్నడూ లేని విధంగా ఈసారి స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ క్యాంపులలో యువ క్రీడాకారులుజోష్ తో పాల్గొంటున్నారు. కేవలం సరదా కోసం సమ్మర్ క్యాంపులు లో పాల్గొనడమే కాకుండా అభవిషత్తు ఛాంపియన్లను తీర్చిదిద్దే విధంగా ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల లక్ష్యంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది

# జువ్వాడి భవన్లో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు...

### -కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్న కాంగ్రెస్ నేతలు...
### -మంత్రి పొన్నం ప్రభాకర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి...
### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో గురువారం తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం లతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ మంత్రి పోన్నం ప్రభాకర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజన్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి మ్యాకల నర్సయ్య చెట్పల్లి రంజిత్ గుప్తా ఏంబేరి సత్యనారాయణ చిట్యాల లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వడి కృష్ణారావు



కోరుట్ల మే 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల కోసం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో గురువారం సమావేశమైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు కోరుట్ల పట్టణంలోని సహాయ రవాణా అధికారి (ఆర్టీవో) కార్యాలయానికి ఐదు ఎకరాల స్థలం కేటాయించాల్సిందిగా విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు దీంతోపాటు కోరుట్ల నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షం ఈదురుగాలుల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని కోరారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి లు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కాసిపేట మే 8 (వుదయం విలేకరి) కాసిపేట తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసి, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో గ్రూపుకు 40 చొప్పున మొత్తం 160 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పదవ తరగతిలో సాధించిన మెరిట్ ఆధారంగా రోస్టర్ ప్రకారం ఎంపిక ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేయుటకు గడువు ఈ నెల 20 వ తేదీతో ముగుస్తుందని, ఈ నెల 26 వ తేదీ ఎంపిక జాబితా విడుదల చేసి 27 నుండి 31 వ తేదీ వరకు ధృవ పత్రాల పరిశీలన చేసి ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు.పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు %ఫ్ట్రజూ://183.82.97.97/ఎర్స్ర/అర్ముతీూ౹ఎఅఅ/జతీమ్ఫ్వ% వెబ్సైట్ ద్వారా ఎటువంటి దరఖాస్తు రుసుము లేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థిని స్వతంత్ర్య రాష్ట్ర స్థాయి 3 వ ర్యాంకు సాధించగా, 93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 100మంది బాలికలకు ఉచిత హాస్టల్ వసతి ఉంటుందని, పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# భారత సైనికుల... ఆపరేషన్ సిందూర్ సక్సెస్

### -భారీ ర్యాలీ నిర్వహించిన కోరుట్ల న్యాయవాదులు




కోరుట్ల మే 08 (వుదయం ప్రతినిధి) కాశ్మీర్ లోని పహాల్గాంలో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ తో పాటు పాక్లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ సైనికులు ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్రవాద శిబిరాలను సర్వనాశనం చేసిందని ఈ సక్సెస్ భారత్ సైనికులకు అంకితమని కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ అన్నారు భారత సైనికులు చేసిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల లోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు భారత్ పాక్ మధ్య జరుగుతున్న ఆపరేషన్ సిందూర్ లో భారత సైన్యం చూపిస్తున్న శౌర్యానికి సంఘీభావం తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు కోర్టు నుంచి జాతీయ రహదారి వెంబడి బైకులపై న్యాయవాదులు జాతీయ జెండాలు పట్టుకొని దేశభక్తి నినాదాలు చేస్తూ ప్రధాన కూడళ్ల వద్ద బాణా సంచా కాల్చారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ పాకిస్థాన్ లోని 9 ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే క్రమంలో దేశ రక్షణకు ఇది కీలకమైన అడుగని పేర్కొన్నారు ఆర్మీ వీరులు ధైర్య సాహసాలకు ప్రత్యేకంగా ఆపరేషన్ సింధూర్ నిలుస్తుందని మునుముందు భారత సైన్యం తీసుకునే చర్యలు ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లను పరిగెత్తిస్తుందని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు కస్తూరి రమేష్ జనరల్ సెక్రటరీ కొంపల్లి సురేష్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ సుతారి నవీన్ కుమార్ ఫసియోద్దీన్ లైబ్రరీ సెక్రెటరీ మర్రిపల్లి గంగాధర్ జూనియర్ ఎగ్జిక్యూటివ్ రాసభక్తుల రాజశేఖర్ సీనియర్ న్యాయవాదులు గంధ్ర ప్రవీణ్ కుమార్ తోకల రమేష్ ఆడెపు వినోద్ గాంధారి శ్రీనివాస్ గోసికొండ సురేష్ జూనియర్ నాయవాదులు అల్లె రాము బద్రి సృజన్ లావుడ్యా రాకేష్ గణేష్ వివేక్ శ్రీనివాస్ అనిల్ రాజు రాజేందర్ రమేష్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎఫ్ఆర్ఓ



జన్నారం, మే 8(వుదయం విలేకరి) ఉపాధి హామీ పనులను జన్నారం అటవీ రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ పరిశీలించారు.గురువారం ఇందనపల్లి రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా కూలీలు జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఈజీఎస్, అటవీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కొండగా కాంగ్రెస్ పార్టీ...

### ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల మే 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఏ బి కన్వెన్షన్ హాల్లో నిర్మించిన జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి జిల్లా ఎస్సీ బీసీ కిసాన్ సెల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా పరిశీలకు అంజన్ కుమార్ కత్తి వెంకటస్వామి లతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం పార్టీ రాష్ట్రంలో చేపడుతున్న పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ మండల బ్లాక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపిక కొరకు విధి విధానాల ప్రకటన తదితర అంశాలపై చర్చించడం జరిగింది అనంతరం ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృధి పథకాల ఫలాలు ప్రతి గడప గడపకు చేరవేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త పైన ఉందని పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి అండగా ఉంటామని పార్టీ పదవుల విషయంలో కూడా పార్టీ గెలుపు కోరకు కష్టపడిన వారికి మొదట ప్రాధాన్యత ఉంటుందని రానున్న లోకల్ బాడీస్ ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించే విధంగా నాయకులు కార్యకర్తలు కష్టపడాలని ఎక్కడైనా ఏమైనా లోపాలు ఉన్న మా దృష్టికి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన పార్టీ ముందుకు వెళ్లడం జరుగుతుందని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి మనకు అప్పజెప్పినప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ అప్పుల రాష్ట్రాన్ని మరల ఆర్థిక పరంగా గాడిలో పెడుతూ ముందుకు వెళ్లడం జరుగుతుందని నాకు 2018 సంవత్సరంలో పార్టీ టికెట్ ఇవ్వడం కష్టం అని తెలిసినప్పుడు పెద్దలు జీవన్ రెడ్డి నాకు టికెట్ ఇవ్వకుంటే తనకు కూడా టికెట్ ఇవ్వవద్దని చెప్పి నాకు పార్టీ టికెట్ ఇప్పించడం జరిగిందని అలాంటి జీవన్ రెడ్డి ని గౌరవంగా చూసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ పైన ఉందని ఏఐసిసి పిలుపు మేరకు ఎటువంటి ఆదేశాలు మాకు ఇచ్చిన మేము వాటిని నిర్వర్తిస్తామని కెసిఆర్ ప్రభుత్వంలో మన కార్యకర్తలను ఎన్నో ఇబ్బందుల గురి చేయడం జరిగిందని కొప్పుల ఈశ్వర్ ధర్మపురీ నియోజకవర్గ కార్యకర్తలాందరి పై అక్రమ కేసులు పెట్టీ ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని అలాంటి పరిస్థితుల నుండి ఈ రోజు పార్టీ అధికారంలోకి తెచ్చుకోవడం జరిగిందని అలాంటప్పుడు కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు ఉన్న ఎవ్వరు తొందర పడవద్దని కొంత సమయనం పాటించాలని ప్రతి కార్యకర్త కష్టసుఖాల్లో మేము వారికి అండగా ఉంటామని త్వరలోనే ఒక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్త కష్టసుఖాలు తెలుసుకుంటామని తెలిపారు

# ఆయుర్వేద వైద్యశాలను ప్రారంభించిన విశ్రాంత ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా




శేర్లింగంపల్లి: మే 08 (వుదయం ప్రతినిధి) శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నల్లగండ్ల లో నూతనంగా నిర్మించిన ఆయుర్వేద వైద్యశాలను ప్రముఖ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా ఆయుర్వేదం మన జీవన ప్రమాణాలలో ఒక భాగం అయిపోయి ఉందని ఆయన అన్నారు. పూర్వకాలంలో కేవలం ఆయుర్వేద వైద్యంతోనే మనుషులు వారి రుగ్మతలను పోగొట్టుకునే వారిని ఆయన తెలిపారు. అల్లోపతి వైద్యంలో లాగా ఆయుర్వేదంలో సైడ్ ఎఫెక్టులు ఏవి ఉండవని, మనుషులకు సంపూర్ణ ఆరోగ్య ఆయుర్వేదంతోనే మెరుగుపడేదని ఆయన తెలిపారు. నా చిన్నతనం నుంచి ఆరోగ్య రక్షణకు ఆయుర్వేదాన్ని ఆశ్రయించే వాళ్ళమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇందు ఆయుర్వేద హాస్పిటల్ నిర్వాహకులు మరియు వైద్యులు అయిన ప్రదీప్ నోరి మాట్లాడుతూ ఆయుర్వేదం మన జీవన శైలిలో ఒక భాగం అని ఆయన తెలిపారు. చిన్న చిన్న చిట్కాలతో ప్రారంభమైన ఆయుర్వేదం ఈరోజు ప్రపంచము గుర్తించే స్థాయికి ఎదిగిందని ఆయన తెలిపారు. కొందరిలో ఆయుర్వేదం పట్ల కొన్ని అపోహలు ఉన్నాయని, అది నిజం కాదని ఆయన తెలిపారు. పూర్వీకులు తాళపత్ర గ్రంథాలలో ఆయుర్వేద చికిత్స విధానాన్ని పొందుపరిచారని, అవి మానవాళి మనుగడకు ఎంతో దోహదపడుతున్నాయని ఆయన తెలిపారు. అత్యాధునిక వైద్యంతో పాటు అందరికీ అందుబాటులో ఈ ఇందు ఆయుర్వేద హాస్పిటల్ అందుబాటులో ఉంటుందని ఆయన తెలియజేశారు. మాకు ఈ ఆయుర్వేద వైద్యంలో 35 సంవత్సరాల అనుభవం ఉందని ఆయన తెలిపారు. దీర్ఘకాలిక రోగాల సైతం నయం చేయడంలో మాకు ప్రత్యేక స్థానం ఉందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ పవన్ మల్లాడి, డాక్టర్ వంశీధర్ అల్లం, డాక్టర్ సుష్మ, తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి ఆధార్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్కూడా వర్తిస్తాయి

హైదరాబాద్ మే 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీ: రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళలు ఆధార్ కార్డు చూపిస్తే వారికి జీరో టికెట్ జారీ చేసి ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు. అయితే చాలా ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లు అప్డేట్ చేయించిన ఆధార్ చూపిస్తేనే జీరో టికెట్లు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో ఓ ప్రయాణికుడు ఇదే విషయంపై ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ను ప్రశ్నించారు. తెలంగాణాలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు జీరో టికెట్ కోసం ఆధార్ ఉంటే చాలా..? ఖచ్చితంగా అప్డేట్ ఆధార్ కావాలా..? దయచేసి నిర్ధారించండి అని సజ్జనార్ను సదరు ప్రయాణికుడు కోరారు.దీనిపై ఎండీ సజ్జనార్ స్పందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ ఆధార్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, తదితర గుర్తింపు కార్డులను ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించి జీరో టికెట్లను తీసుకోవచ్చు. మహాలక్ష్మి-మహిళలకు ఉచిత రవాణా సదుపాయం స్కీమ్ అమలుకు ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికం కాదు అని వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు.






# బిజినెస్



## దేశవ్యాప్తంగా పలు ఎయిర్ పోర్టులు మూసివేత..!



ఆపరేషన్ సిందూర్ కింద భారతదేశం పాకిస్తాన్‌లోని జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంది. ఆపరేషన్ సింధూర్‌తో అప్రమత్తమైన పాక్ సరిహద్దుల్లో కాల్పులకు పాల్పడింది. దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేసింది.పహల్‌గామ్ ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని తొమ్మిది స్థావరాలపై మెరుపు దాడులు చేసింది భారత సైన్యం. అయితే అంతర్జాతీయ సరిహద్దుకు దగ్గర్లోని ఉగ్రవాదుల స్థావరాలను మాత్రమే భారత్ టార్గెట్ చేసింది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కి.మీ దూరంలోని బహవల్‌పూర్‌లో ఉన్న జైష్ ఏ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం మురిడ్కే, సాంబా ఎదురుగా సరిహద్దుకు 30 కి.మీ దూరంలో ఉన్న లష్కరే క్యాంప్‌పై దాడి చేసింది. అయితే ఆపరేషన్ సిందూర్‌లో 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఆపరేషన్ సింధూర్ కింద భారతదేశం పాకిస్తాన్‌లోని జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంది. ఆపరేషన్ సింధూర్‌తో అప్రమత్తమైన పాక్ సరిహద్దుల్లో కాల్పులకు పాల్పడింది. దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేసింది. కేవలం శ్రీనగర్ మాత్రమే కాదు..సరిహద్దులకు సమీపంలో ఉన్న జమ్మూ, అమృత్సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాల ఎయిర్‌పోర్టులను కూడా తాత్కాలికంగా మూసివేశారు. ఈ విమానాశ్రయాల ద్వారా వెళ్లే విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. పాకిస్తాన్‌పై భారతదేశం వైమానిక దాడి చేసిన నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన ప్రయాణీకులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. దీని ప్రకారం ఈరోజు మధ్యాహ్నం 12 గంటల వరకు దేశవ్యాప్తంగా ఎయిర్ ఇండియా విమానాలు రద్దు చేశారు.. ఇండిగో, స్పైస్ జెట్ ఎయిర్‌లైన్స్ కూడా తమ విమానాలను రద్దు చేసుకున్నాయి. తదుపరి ప్రకటన వచ్చేవరకు ఉత్తర భారతదేశంలోని విమానాశ్రయాలు మూసివేయబడతాయని ప్రకటించాయి. పాకిస్తాన్- పిఓకెలోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం దాడుల తర్వాత ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్‌లైన్స్, స్పైస్ జెట్ ప్రయాణీకులకు ముఖ్య ప్రకటన చేశాయి.. సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా ఎయిర్‌లైన్స్ ప్రయాణీకులు విమానాశ్రయానికి చేరుకోవటానికి ముందుగానే ఈ ప్రకటన గమనించాలని అభ్యర్థించింది. ఈ మేరకు బికనీర్, శ్రీనగర్, జమ్మూ, అమృత్సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాల సహా అనేక నగరాలకు విమానాలు రద్దు చేసినట్టుగా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ప్రకటించారు.


## బిఒబికి రూ.5,048 కోట్ల లాభాలు




గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) నికర లాభాలు 3 శాతం వృద్ధితో రూ.5,048 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.4,886 కోట్ల లాభాలు నమోదు చేసింది. ప్రభుత్వ రంగంలోని బిఒబి 2024-25కు గాను ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.8.35 డివిడెండ్‌ను ప్రకటించింది. ఇందుకు రికార్డ్ తేదిని 2025 జూన్ 6గా తీసుకుంది. గడిచిన క్యూ4లో బ్యాంక్ వడ్డీ ఆదాయం 3.6 శాతం పెరిగి రూ.29,583.40 కోట్లుగా చోటు చేసుకుంది. మార్కెట్ కాపిటలైజేషన్ ప్రకారం.. రెండో అతిపెద్ద పిఎస్‌యు బ్యాంక్ అయినా బిఒబి క్రితం మార్చి త్రైమాసికంలో వడ్డీ వ్యయం 10 శాతం పెరిగి రూ.19,622.39 కోట్లకు చేరింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.26 శాతానికి దిగివచ్చాయి. గతేడాది ఇదే త్రైమాసికం నాటికి 2.92 శాతం జిఎన్‌పిఎ చోటు చేసుకుంది. ఇదే సమయంలో నికర నిరర్థక ఆస్తులు 0.68 శాతంగా ఉండగా.. గడిచిన మార్చి ముగింపు నాటికి 10 బేసిస్ పాయింట్లు తగ్గి 0.58 శాతంగా నమోదయ్యింది. మొత్తం డిపాజిట్లు 10.3 శాతం పెరిగి రూ.14,72,035 కోట్లకు చేరాయి. గృహ రుణాలు 17.3 శాతం పెరిగి రూ.1,31,123 కోట్లకు చేరగా.. వాహన రుణాలు 20.3 శాతం పెరిగి రూ.46,549 కోట్లుగా నమోదయ్యాయి.

## జీఎస్టీ లేకుండా దుబాయ్ రేట్లకు

### చీప్‌గా బంగారం ఎలా కొనాలి?



హైదరాబాద్‌లో 22 క్యారెట్ బంగారం తులం ధర ఇటీవల కొండెక్కిన సంగతి తెలిసిందే. రూ. లక్షకు చేరువై తిరిగి పెరుగుతూ తగ్గుతూ ఊగిసలాడుతోంది. ఆభరణాల కొనుగోలు సమయంలో మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ, తరుగు ఛార్జీలు కలిసి మొత్తం ఖర్చును మరింత పెంచుతాయి. భారతదేశంలో బంగారం కేవలం పెట్టుబడి కాదు, సంస్కృతి, సంప్రదాయాలతో లోతుగా ముడిపడిన భాగం. ముఖ్యంగా మహిళలు పండుగలు, వివాహాలు, శుభ సందర్భాలలో బంగారు ఆభరణాలను కొనుగోలు చేసి ధరించడానికి ఆసక్తి చూపిస్తారు. ఈ సాంప్రదాయం బంగారం డిమాండ్‌ను ఎప్పటికీ ఉన్నత స్థాయిలో ఉంచుతుంది. అయితే, భారత్‌లో బంగారం ధరలు గరిష్ఠ స్థాయిలో ఉన్నాయి. దుబాయ్‌లో బంగారం కొనుగోలు చేయడం భారతీయులకు ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది, ఎందుకంటే అక్కడ బంగారం స్వచ్ఛత ఉన్నతంగా ఉండడమే కాకుండా ధరలు రీజనబుల్ గా తక్కువగా ఉంటాయి. అదనంగా, దుబాయ్‌లో బంగారం కొనుగోలుపై పన్నులు లేకపోవడం, దిగుమతి సుంకాలు అవసరం లేకపోవడం, పోటీతత్వం వల్ల అందించే ఆఫర్లు దీనిని మరింత లాభదాయకంగా చేస్తాయి. ఈ కారణాల వల్ల చాలా మంది దుబాయ్ నుంచి బంగారం తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తారు, కొందరు చట్టవిరుద్ధ మార్గాలను కూడా ఎంచుకుంటారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (సీబీఐసీ) నిబంధనల ప్రకారం, దుబాయ్‌లో 6 నెలలకు పైగా నివసించిన వ్యక్తులు కస్టమ్స్ డ్యూటీ చెల్లించి 1 కిలో వరకు బంగారాన్ని తమ బ్యాగేజీలో తీసుకురావచ్చు. ఈ పరిమితిని దాటితే, బంగారం సుంకం చెల్లించినదిగా (డ్యూటబుల్ గోల్డ్) నిరూపించి, రెడ్ ఛానెల్ ద్వారా కస్టమ్స్ విధానాలను పాటించాలి. ప్రస్తుతం భారత్‌లో బంగారం దిగుమతి సుంకం 6% గా ఉంది, దీనిని కొందరు తప్పించుకునేందుకు స్మగ్లింగ్‌కు ప్రయత్నిస్తారు, ఇటీవల కన్నడ నటి రన్యా రావు 14 కిలోల బంగారంతో బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన సంఘటన దీనికి ఉదాహరణ. కస్టమ్స్ సుంకం చెల్లించకుండా కూడా కొంత పరిమాణంలో బంగారం తీసుకురావచ్చు, అయితే దీనికి నిర్దిష్ట పరిమితులు ఉన్నాయి. పురుషులు రూ. 50,000 విలువ కలిగిన 20 గ్రాముల వరకు బంగారాన్ని (బార్లు లేదా నాణేల రూపంలో) తీసుకురావచ్చు. మహిళలు రూ. 1 లక్ష విలువ కలిగిన 40 గ్రాముల వరకు బంగారాన్ని (ఆభరణాలు, బార్లు లేదా నాణేల రూపంలో) వ్యక్తిగత వినియోగం కోసం తీసుకురావచ్చు. 15 ఏళ్ల లోపు పిల్లలు కూడా 40 గ్రాముల వరకు బంగారాన్ని (నగలు లేదా బహుమతుల రూపంలో) సుంకం లేకుండా తీసుకురావచ్చు. అయితే, కస్టమ్స్ అధికారులు బంగారం కొనుగోలు వివరాలు, రసీదులు, పిల్లల విషయంలో తల్లిదండ్రుల గుర్తింపు వంటి డాక్యుమెంట్లను పరిశీలిస్తారు. దుబాయ్ నుంచి బంగారం తెచ్చేటప్పుడు చట్టబద్ధమైన మార్గాలను అనుసరించడం ముఖ్యం. హాల్‌మార్క్ ఉన్న బంగారాన్ని కొనుగోలు చేయడం, కొనుగోలు రసీదులను సురక్షితంగా ఉంచడం అవసరం. స్మగ్లింగ్ వంటి అక్రమ మార్గాలు చట్టపరమైన ఇబ్బందులు, జరిమానాలు లేదా జైలు శిక్షకు దారితీయవచ్చు. బంగారం కొనుగోలు సమయంలో దుబాయ్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్లు, సీజనల్ డిస్కౌంట్లను వినియోగించుకోవడం ద్వారా ఖర్చును మరింత తగ్గించుకోవచ్చు. ఈ నిబంధనలను గమనిస్తూ, సరైన ప్రణాళికతో దుబాయ్ నుంచి బంగారం తెచ్చుకోవడం ఆర్థికంగా, సాంస్కృతికంగా లాభదాయకంగా ఉంటుంది.

## ఎలక్ట్రిక్ కారు కొనాలనుకునేవారికి బెస్ట్ ఆప్షన్లు..


మన దేశంలో ఎలక్ట్రిక్ కార్లకు డిమాండ్ పెరుగుతోంది. నెమ్మదిగా పర్యావరణ హిత వాహనాలు తమ ముద్ర వేస్తున్నాయి. అనేక రకాల మోడళ్లు మన దేశంలో అందుబాటులో ఉంటున్నాయి. ముఖ్యంగా సంప్రదాయ పెట్రోల్ డీజిల్ వాహనాల ధరలు పెరుగుతుండటం, వాటి మెయింటెనెన్స్ అధికమవడంతో పాటు పెట్రోల్ రేట్లు కూడా భారీ పెరగడంతో అందరూ ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గుచూపుతున్నారు. చాలా మంది ఈ కార్లపై అనేక రకాల సందేహాలు వ్యక్తపరుస్తున్నప్పటికీ వాటి సేల్స్ మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. అందుకు ప్రధాన కారణం అవి మెయింటెనెన్స్ ఫ్రీ కావడంతో పాటు పూర్తి పర్యావరణ హితం కావడమే. అయితే వీటి ధరలు కాస్త ఎక్కువగానే ఉంటున్నాయి. అయితే రూ. 10లక్షల లోపు కూడా మంచి బ్రాండ్ ఎలక్ట్రిక్ కార్లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో టాటా మోటార్స్, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ వంటివి ఉన్నాయి. భారతదేశంలో అత్యంత చవకైన ఎలక్ట్రిక్ కారు ఎంజీ కామెట్ ఈవీ. ఇది రూ. 7 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు అందుబాటులో ఉంది. దీనిలో బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ (బీఏఏఎస్) ఎంపికతో వస్తుంది. ఇది మరింత సరసమైనదిగా చేస్తుంది. ఎంజీ కామెట్ ఈవీ ఒక కాంపాక్ట్ డిజైన్‌ను కలిగి ఉంటుంది. ఇది నగర ట్రాఫిక్ లో ప్రయాణించడానికి అనువుగా ఉంటుంది. అంతేకాక రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎక్కువ ఇబ్బంది లేకుండా పార్క్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ ఈవీ హైవే డ్రైవింగ్‌కు తగినది కానప్పటికీ, నగరంలో, చుట్టుపక్కల రోజువారీ ప్రయాణానికి బెస్ట్ ఎంపికగా ఉంటుంది. క్యాబిన్ లోపల ఉన్న అనేక రకాల అప్ గ్రేడెడ్ ఫీచర్లు ఉంటాయి. ఇవి ఈ కారును మరింత ఆకర్షణీయంగా మారుస్తాయి. ఈ కారు భారతదేశంలో రెండవ అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ కారు. అలాగే ఇది దేశంలోనే అత్యంత సరసమైన టాటా ఎలక్ట్రిక్ కారు కూడా. ఇది రూ. 7.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు అందుబాటులో



ఉంది. టాటా టియాగో ఈవీ ఒక కాంపాక్ట్ డిజైన్‌తో వస్తుంది. ఇది నగరంలో, చుట్టుపక్కల రోజువారీ ప్రయాణానికి ఉద్దేశించిన సరసమైన, డబ్బుకు విలువైన ఈవీ కోసం చూస్తున్న వినియోగదారులకు ఆచరణాత్మక ఎలక్ట్రిక్ కారుగా ఉండటానికి వీలు కల్పిస్తుంది. టియాగో ఈవీ ఒకే చార్జ్‌పై 315 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలగుతుంది. టాటా పంచ్ ధర వాస్తవానికి రూ. 10 లక్షల స్లాబ్ కింద లేద. కానీ ఈ ఎలక్ట్రిక్ కాంపాక్ట్ ఎస్‌యూవీ బేస్ వేరియంట్ ధర రూ. 9.99 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఇది సాంకేతికంగా టియాగో ఈవీ, కామెట్ ఈవీలతో సమానంగా ఉంటుంది. పంచ్ ఈవీ గత రెండు నెలలుగా దేశంలో అత్యధికంగా అమ్ముడైన ఎలక్ట్రిక్ కారు కూడా ఇదే కావడం విశేషం. ఇది రెండు బ్యాటరీ ప్యాక్ ఎంపికలలో లభిస్తుంది. అవి 25 కేడబ్ల్యూహెచ్, 35కేడబ్ల్యూహెచ్. కాగా 25కేడబ్ల్యూహెచ్ వేరియంట్ 265 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది మరియు 35 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ఒకే చార్జ్‌పై 365 కిలోమీటర్ల రేంజ్ ని అందిస్తుంది.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ లవర్స్‌కు బ్యాడ్ న్యూస్..

రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 ఒక రిఫైన్డ్ 440cc LS ఇంజన్‌తో వస్తుంది. ఇది శక్తివంతమైన లో-ఎండ్ టార్క్‌ను అందించగలదు. స్క్రామ్ 411తో పోలిస్తే, ఇందులో 6-స్పీడ్ గేర్‌బాక్స్ ఉంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 బైక్‌కు సంబంధించి కస్టమర్లకు ఆందోళన కలిగించే వార్త వచ్చింది. కంపెనీ ఈ మోడల్ బుకింగ్, విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేసింది. నిజానికి చాలా మంది యూజర్లు బైక్ కొంత సమయం నడిచిన తర్వాత మళ్లీ స్టార్ట్ కాకుండా ఉందని ఫిర్యాదు చేశారు. స్క్రామ్ 440ని ఈ ఏడాది జనవరిలో లాంచ్ చేశారు. ఇది స్క్రామ్ 411 అప్‌డేటెడ్ వెర్షన్. ఇది హార్లే డేవిడ్‌సన్ X440, ట్రయంఫ్ స్క్రాంబ్లర్ 400X వంటి బైక్‌లతో నేరుగా పోటీపడుతుంది. కంపెనీ ఈ సాంకేతిక సమస్యను సరిచేయడానికి త్వరలో రీకాల్ ప్రకటించవచ్చని భావిస్తున్నారు. ఈ సమస్య స్క్రామ్ 440 అన్ని యూనిట్లలో కాకుండా సుమారు 2% యూనిట్లలో మాత్రమే ఉందని కంపెనీ స్పష్టం చేసింది. అయినప్పటికీ కస్టమర్ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కంపెనీ తాత్కాలికంగా దీని విక్రయాలను నిలిపివేసింది. సమాచారం ప్రకారం.., ఈ ఇంజన్ వైఫల్యం మాగ్నెటోలో ఉన్న వుడ్‌రఫ్‌కీ కి సంబంధించినది. ఇది చిన్నది కానీ ముఖ్యమైన కాంపోనెంట్. ఇది ఇంజన్ రొటేషన్ మెకానిజంలో సహాయపడుతుంది. ఈ కీ సరిగ్గా పనిచేయకపోతే



ఇంజన్ క్రాంక్ చేసిన తర్వాత కూడా స్టార్ట్ కాదు. ఈ సమస్య ముఖ్యంగా బైక్‌ను కొంత సమయం ఆపి మళ్లీ స్టార్ట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు ఎక్కువగా కనిపించింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తూ సంభావ్య రీకాల్ ప్రక్రియపై కూడా ఆలోచిస్తోంది. అలాగే, ప్రభావిత యూనిట్ల కస్టమర్లను వ్యక్తిగతంగా సంప్రదిస్తూ వారిని సర్వీస్ సెంటర్‌కు పిలిచి ఉచిత రిపేర్ ఆఫర్ అందిస్తోంది. బైక్ సైడ్ కవర్, మాగ్నెటో కవర్‌ను తెరిచి వుడ్‌రఫ్ కీని మార్చే ప్రక్రియకు సుమారు 1-2 గంటల సమయం పట్టవచ్చు. కంపెనీ అవసరమైన స్పేర్ పార్ట్‌లను ఇప్పటికే డీలర్‌షిప్‌లకు పంపింది. తద్వారా రిపేర్ పనిలో ఆలస్యం జరగదు.

# జాతీయం – అంతర్జాతీయం

## అమెరికా ఆంక్షలపై వెనిజులా అధ్యక్షుని ఆగ్రహం



అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ఆంక్షల పట్ల వెనిజులా అధ్యక్షులు నికొలస్ మదురో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ అమలు చేస్తున్న విధానాల వల్ల వెనిజులాలో తమ కంపెనీ కార్యకలాపాలు ప్రభావితమవుతున్నాయని, దీనివల్ల వెనిజులా నుండి తమ కంపెనీ వైదొలగితే అమెరికా ఇంధన భద్రతకు ముప్పు కలుగుతుందని చెవ్‌రాన్ సిఇఓ మైక్ విర్త్ హెచ్చరించారు. ఆ నేపథ్యంలో మదురో స్పందిస్తూ, అమెరికా, వెనిజులాల్లో మితవాద శక్తులు, సంస్థలు విధించే ఆంక్షల కారణంగా వాస్తవ నష్టం చెవ్‌రాన్ కంపెనీకి కలుగుతుందని మదురో పేర్కొన్నారు. వెనిజులాలోని ఫాసిస్ట్ మితవాద రంగాలు, అమెరికాలోని తీవ్రవాద రంగాలు ఈ ఆంక్షలను విధించాయని మదురో గుర్తు చేసుకున్నారు. వీటివల్ల రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం వుంటుందని, పైగా చెవ్‌రాన్ కంపెనీకి కూడా నష్టం జరుగుతుందన్నారు. ఈ చర్యలన్నీ అర్థం లేనివని మదురో తీవ్రంగా విమర్శించారు. చమురు దిగ్గజ కంపెనీతో ఒప్పందాన్ని ఉల్లంఘించేందుకు ట్రంప్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందంటూ తీవ్రంగా వ్యాఖ్యలు చేశారు. ఈ కంపెనీతో తాము కుదుర్చుకున్న ఒప్పందాలను గౌరవిస్తామని మదురో పునరుద్ఘాటించారు. చమురు ఉత్పత్తిని పెంచుతామని హామీ ఇచ్చారు. ట్రంప్ ప్రభుత్వం అర్ధంతరంగా తీసుకుంటున్న చర్యల వల్ల వెనిజులాలోకంపెనీ కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని మైక్ విర్త్ ఆందోళన వ్యక్తం చేశారు. మరింత సుస్థిరమైన, శాశ్వతమైన ఇంధన విధానం తీసుకురావాలని ఆయన అమెరికా ప్రభుత్వాన్ని కోరారు.

## అందుకే ఎల్ఇటి క్యాంపుపై తొలి దాడి చేశాం



న్యూఢిల్లీ : ఉగ్రవాదులకు పాకిస్తాన్ అండగా నిలుస్తుందని విదేశాంగ సెక్రటరీ విక్రమ్ మిస్త్రీ తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్ లో భారత పర్యటకులపై ఉగ్రదాడి జరిగిందని, ఈ దాడిలో 26 మంది కన్నుమూశారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై భారత విదేశాంగ శాఖ, రక్షణ శాఖ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ ఉగ్రదాడి వెనుక లాష్కరే తోయిబా కుట్ర ఉందని మండిపడ్డారు. లాష్కరే తోయిబా అనుబంధ సంస్థ టిఆర్ఎఫ్ ఈ దాడి చేసిందని విక్రమ్ స్పష్టం చేశారు. దాడి చేశామని సోషల్ మీడియాలో టిఆర్ఎఫ్ ప్రకటించిందన్నారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ అండగా నిలువడంతో ఆ దేశంపై దౌత్య, వాణిజ్య పరమైన ఆంక్షలు విధించామన్నారు. చాలా కాలం నుంచి పాకిస్తాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మూ కశ్మీర్ లో అభివృద్ధిని అడ్డుకునేందుకే ఉగ్రదాడి జరిగిందని, కశ్మీర్ ఆర్థికాభివృద్ధిని అడ్డుకునేందుకు తీవ్రవాదులు దాడి చేశారని మిస్త్రీ పేర్కొన్నారు. నియంత్రణ రేఖ నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముజఫరాబాద్ లోని ఎల్ఇటి క్యాంపుపై తొలి దాడి చేశామని రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు. ఎల్ఓసిలోని బింబల్ క్యాంపులో దాడి చేశామని, ఇక్కడే లాష్కరే తోయిబా ఉగ్రవాదులకు ట్రైనింగ్ దుయ్యబట్టారు. పాకిస్తాన్ లోని సర్జల్ క్యాంపుపై దాడి చేశామని, సర్జల్ క్యాంప్ ఎల్ఓసికి 8 కిలోమీటర్ల దూరంలో ఉందని, ముర్కిదే క్యాంపుపై దాడి చేశామని, ఇక్కడ నుంచి ముంబై పేలుళ్లకు ప్లాన్ చేశారని, కసబ్ ఇక్కడే ట్రైనింగ్ తీసుకున్నారని రక్షణ శాఖ అధికారులు వివరించారు. జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫోన్ చేశారు. సరిహద్దులో భద్రతపై ఒబర్ అబ్దుల్లాతో అమిత్ షా చర్చించారు. ప్రజల కోసం అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పహల్గమ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత వాయు సైన్యం బాంబులతో దాడి చేయడంతో వంద మంది తీవ్రవాదులు హతమైనట్టు సమాచారం.

## భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్తత..



న్యూఢిల్లీ : భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. జమ్ముకశ్మీర్ లోని ఎల్‌వోసి వెంట పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. పూంచ్-రాజౌరి, మెంధార్, భింబర్‌గలీలో కాల్పులు మోతమోగుతోంది. కుప్వారాలో పాక్ రేంజర్ల కాల్పులు జరపడంతో భారత్ తిప్పికొడుతోంది. ఆపరేషన్ సింధూర్‌లో కీలక ఉగ్రనేతల హతమయ్యారు. మురిద్కేలోని మర్కజ్ తయ్యబాపై ఆర్మీ మెరుపుదాడులు చేయడంతో లష్కరే తోయిబా నేత హాఫీజ్ అబ్దుల్ మాలిక్ హతమయ్యాడు. మాలిక్‌తో పాటు మరో ఉగ్ర నేత ముదాసిర్ మృతి చెందినట్టు సమాచారం. ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాక్ లో వంద మంది ఉగ్రవాదులు మృతి చెందినట్టు సమాచారం. త్రివిధ దళాల అధికారులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై త్రివిధ దళాల అధికారులతో రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. పాక్ తీవ్రవాదులపై దాడికి సంబంధించిన వివరాలను అధికారులు వెల్లడించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు రక్షణశాఖ సమీక్షిస్తోంది.

**-ఆపరేషన్ సింధూర్ సక్సెస్..**

**-దేశ వ్యాప్తంగా సంబురాలు**

శ్రీనగర్: పహల్గమ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ తీవ్రవాదులు స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత వాయు సైన్యం బాంబులతో దాడి చేసింది. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్ తీవ్రవాదుల అడ్డాలపై దాడులు చేయడంతో వంద మంది ఉగ్రవాదులు చనిపోయినట్టు సమాచారం. పాక్ ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం దాడి చేయడంతో యావత్ దేశం వ్యాప్తంగా సంబురాలు చేసుకుంటుంది. రాజస్థాన్, జమ్ము కశ్మీర్, పంజాబ్ రాష్ట్రాలలో స్థానికులు పటాసులు పేలువడంతో భారత్ మాతా కీ జై, జైహిందూ అంటూ సంబురాలు చేసుకున్నారు. ఎల్ఓసి వెంట కాల్పుల మోత మోగుతుండడంతో సరిహద్దు గ్రామాల ప్రజల భయంతో వణికిపోతున్నారు. పాక్, భారత్ సైనికులు సరిహద్దుల వెంట కాల్పులకు తెగపడుతుండడంతో ఎల్ఒపిలో ఉన్న గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పాక్, భారత సైనికుల మధ్య భీకర పోరు కొనసాగుతోంది. ఈ కాల్పుల్లో ఇప్పటి వరకు ఎనిమిది మంది దుర్మరణం చెందారు.

**-యుద్ధానికి సైరన్**

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకు న్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవా రం దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్ నిర్వహించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఈ క్రమంలో జమ్మూ, కశ్మీర్, ఉత్తరప్రదేశ్‌సహా పలు రాష్ట్రాల్లో మంగళవారమే మాక్‌డ్రిల్ ట్రయల్స్ నిర్వహించారు. బు ధవారం నిర్వహించనున్న మాక్ డ్రిల్స్‌లో అధికారులతోపాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీ ర్లు, హోంగార్డులు, ఎన్‌సిసి/ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువకేంద్రాలు, కళాశాలలు / పాఠశాలల విద్యార్థులను దీనిలో భాగస్వాముల్ని చేయనున్నా రు. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతోపా టు,విద్యార్థులు, యువకులు, ఎలా ప్రతిస్పందిం చాలో అవగాహన కల్పించాలని హోంశాఖ ఒక సర్కులర్‌లో తెలిపింది. జాతీయ స్థాయిలో బు ధవారం జరగనున్న మాక్ డ్రిల్‌ను 259 ప్రాంతాల్లో నిర్వహించనున్నారు. ఈ డ్రిల్స్ కు సంబంధించి మంగళవారం జరిగిన సమావేశంలో వివిధ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, సివిల్ డిఫెన్స్ చీఫ్స్ ఉన్నారు. 2010 లో నోటిఫై చేసిన 244 సివిల్ డిఫెన్స్ డిస్ట్రిక్ట్ పైనా ప్రత్యేక దృష్టి సారించారు. రాజస్థాన్, పంజాబ్, జమ్ముకశ్మీర్, పశ్చిమబెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లోని జిల్లాలే ప్రధానంగా అం దులో ఉన్నాయి. 259 లొకేషన్లను మూడు కేటగిరీలుగా విభజించారు. కేటగిరీ 1లో 13, కేటగిరి2 లో 201, కేటగిరి 3లో 45 ప్రాంతాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి హైదరాబాద్, విశాఖ పట్నాన్ని ఎంపిక చేశారు. 1971లో తూర్పు పాకిస్థాన్ ( ప్రస్తుత బంగ్లాదేశ్) , పశ్చిమ పాకిస్థాన్ లో పోరాడాల్సి రావడంతో దేశ వ్యాప్తంగా ప్రజలను అప్రమత్తం చేశారు. అంతకు ముందు 1962,65 యుద్ధాల సమయంలో కూడా మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్ నిర్వహించడం ఇదే మొదటి సారి.

**-పౌరుల ఆత్మరక్షణ కోసమే మాక్‌డ్రిల్**

న్యూఢిల్లీ : శత్రుయుద్ధ విమానాలు , క్షిపణులు,డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం , ఆత్మరక్షణ కోసం మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. గగనతల దా డుల హెచ్చరిక వ్యవస్థల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు , వాయుసేనతో హాట్‌లైన్, రేడియో కమ్యూనికేషన్‌ను వినియో గం లోకి తెచ్చేందుకు కంట్రోల్‌రూమ్‌లు, షాడో కంట్రోల్‌రూమ్‌ల పనితీరును పరీక్షించేందుకు మాక్‌డ్రిల్ నిర్వహిస్తారు. బ్లాక్‌అవుట్ సమయంలో తీసుకోవాల్సిన చర్యలను నేర్పించడం, వాటి ప్రభావాన్ని అంచనా వేయడం కోసం ఈ డ్రిల్స్ ఉపయోగపడతాయి. ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించే ప్లాన్ల ప నితీరును అంచనా వేసుకోవడానికి ఇవి అవకాశం కల్పిస్తాయి. బుధవారం డ్రిల్స్‌లో కీలక పరిశ్రమలు, ప్రభుత్వ భవనాలు, సైనిక ఔట్‌పోస్టులను విద్యుత్ స్టేషన్లు, కమ్యూనికేషను హబ్స్ కేమోప్లాజ్ చేయడాన్ని కూడా సాధన చేయనున్నారు. ఉపగ్రహాలు, ఇతర గగనతల నిఘా నుంచి తప్పించడానికి ఇలా చే యనున్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి మాక్‌డ్రిల్స్‌ను కొన్ని దేశాలు నిర్వహించాయి. 2025 మార్చిలో తైవాన్‌లో నిర్వహించారు. ఇక జపాన్‌లో 2023 నవంబర్‌లో జరిగాయి. ఫిన్లాండ్‌లో కూడా రష్యా ఆక్రమణ భయంతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. కాగా బుధవారం నాడు ప్రత్యేకించి సరిహద్దు రాష్ట్రాల్లో శత్రువుల విమానాల దాడి సమయంలో తమను తాము రక్షించుకునే విధానంపై పౌరులు, విద్యార్థులకు ఈ సందర్భంగా శిక్షణ ఇవ్వనున్నారు. ఎయిర్ రైడ్ సైరన్స్ పనితీరును పరీక్షించడం, సైరన్ ఇచ్చి ప్రజలను ఎలా అప్రమత్తం చేయాలనే అంశంపైనా ప్రధానంగా మాక్‌డ్రిల్ నిర్వహించనున్నారు. ఒడిశాలో పూరీ రథయాత్ర దృష్టా పోలీసులు ప్రత్యేక నిఘా ఏరాపటు చేయడంతో పాటుగా భద్రతను కట్టుదిట్టం చేశారు.

## ఉక్రెయిన్ డ్రోన్ దాడులు..

మాస్కో : ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ల దాడిని రష్యా సమర్ధవంతంగా తిప్పికొట్టిందని మాస్కో నగర మేయర్ సెర్గి సొబియానిన్ మంగళవారం ప్రకటించారు. దాదాపుగా వందకు పైగా డ్రోన్లను ఉక్రెయిన్ ప్రయోగించినట్లు భావిస్తున్నారు. వాటిలో ఒకటి మాస్కో దక్షిణ ప్రాంతంలో నివాస భవంతిని తాకినట్లు ఆ దాడులకు సంబంధించిన ఫోటోల ద్వారా తెలుస్తోంది. మంగళవారం తెల్లవారు జామున 1.16 గంటలకు ఐదు డ్రోన్లను అడ్డగించినట్లు సొబియానిన్ తెలిపారు. 2గంటల్లోగా మాస్కో వైపు డ్రోన్లను మరో నాలుగింటిని కూల్చివేసినట్లు తెలిపారు. ఈ దాడుల వల్ల ఎలాంటి నష్టం జరగలేదని మేయర్ చెప్పారు. దాడులు జరిగిన ప్రాంతాల్లో అత్యవసర సేవలందిస్తున్నామని, అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2.17 గంటలకు మరో పది డ్రోన్లు వివిధ దిశల నుండి మాస్కో వైపు దూసుకువచ్చాయని, వాటన్నింటినీ కూడా రష్యా వైమానిక రక్షణ వ్యవస్థ



సమర్ధవంతంగా నాశనం చేసిందని చెప్పారు. దీంతో మొత్తంగా 19 డ్రోన్లను అడ్డుకున్నట్లైందన్నారు. ఈ దాడుల సందర్భంగా ఒక డ్రోన్ నివాస భవంతిలోని పై అంతస్తును ఢ కొట్టినట్లు ఫోటోల ద్వారా తెలుస్తోంది. దాడుల కారణంగా మాస్కోలోని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. మే 9వ తేదీన విక్టరీ డే సందర్భంగా నిర్వహించే పరేడ్‌ను లక్ష్యంగా చేసుకోవాలని భావిస్తున్నట్లు ఉక్రెయిన్ నేతలు హెచ్చరికలు చేశారు. ఇదిలావుండగా, పరేడ్ సందర్భంగా 72 గంటల పాటు కాల్పుల విరమణ అమలు చేయాలని రష్యా నేత పుతిన్ చేసిన ప్రతిపాదనకు ఉక్రెయిన్ నో చెప్పింది. ఈ నేపథ్యంలో తమ కాల్పుల విరమణ ప్రతిపాదనకు ఇంకా కాలం చెల్లిపోలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మంగళవారం వ్యాఖ్యానించారు. గత వారం పుతిన్ ఏకపక్ష కాల్పుల విరమణను ప్రకటిస్తూ, 7వ తేది అర్ధరాత్రి నుండి 10వ తేది అర్ధరాత్రి వరకు అన్ని దాడుల కార్యకలాపాలు నిలిపివేస్తామని ప్రకటించారు.

## మన జలాలు మనకే

**-నరేంద్ర మోడీ కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ : “సింధునదీ జలాలు ఇదివరకు దేశం దాటి వెళ్లేవి. ఇప్పుడు బయటకు వెళ్లకుండా దేశ ప్రయోజనాలకే వినియోగమవుతాయి” అని ప్రధాని మో డీ మంగళవారం స్పష్టం చేశారు. ఎబిపి న్యూస్ ఈవెంట్‌లో పాల్గొన్న మోడీ పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకోవడాన్ని ప్రస్తావిస్తూ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మీడియాలో ఈ మధ్య జలాలపై జోరుగా చర్చ సా గుతోందని, గతంలో భారతీయ హక్కులు విదేశాల్లో ఉ ప్పొంగేవని, కానీ ఇక ముందు భారతీయ భూభాగంలో పారే జలాలు ఇక్కడి ప్రజల ప్రయోజనం కో సం, వారి పురోగభివృద్ధి కోసమే మన భూభాగంపైనే ఉప్పొంగి ప్రవహిస్తాయ ని అన్నారు. దశాబ్దాల నాటి సింధుజలాల ఒప్పందం రద్దు అయిన తరువాత బహిరంగంగా దానిపై మోడీ వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి. తమ ప్రభుత్వం గత పదేళ్లలో దేశ ప్రయోజనాల కోసం అనేక కఠినమైన నిర్ణయాలు తీసుకుందని, కా నీ గత ప్రభుత్వాలు ఈ విధంగా దృఢమై న నిర్ణయాలు తీసుకోవడంలో వెనుకంజ వేశాయని వ్యాఖ్యానించారు. ఏదైనా ము ఖ్యమైన నిర్ణయం తీసుకునేటప్పుడు ప్ర పంచం ఏం ఆలోచిస్తోందో అని ప్రజలు యోచిస్తుంటారని పేర్కొన్నారు. గత ప్ర భుత్వాలు నిర్ణయం తీసుకునే ముందు తాము ఓట్లు పొందగలుగుతామా లేదా తమ పదవి పదిలమా లేదా అని ఆలోచించేవని అందువల్లనే ముఖ్యమైన సం స్కరణలు ఆలస్యమయ్యేవని విమర్శించారు. ఈ విధంగా ఏదేశం ముందుకు వెళ్లలేదని ప్రధాని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు

**రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యం**

న్యూఢిల్లీ : రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడానికి వీలు కల్పిస్తూ కేంద్ర రహదారుల రవాణాశాఖ సోమవారం రాత్రి నోటిఫికేషన్ జారీ చేసింది. సోమవారం నుంచే ఇది అమలు లోకి వచ్చినట్టు అందులో ప్రకటించింది. రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో ఉచిత వైద్యం అందించాలని సుప్రీం కోర్టు గత జనవరిలో తీర్పువెలువరించిన నేపథ్యంలో కేంద్రం ఇప్పుడు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందుకు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం 2025 గా నామకరణం చేసింది. మోటారు వాహనం కారణంగా ఏ రహదారిలో ప్రమాదానికి గురైనా ఈ పథకం కింద ఆస్పత్రుల్లో రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు పొందవచ్చు. రోగులకు ట్రామా, పాలీట్రామా సేవలు అందించగల సామర్థం ఉన్న ఆస్పత్రులనూ ఈ పథకం కిందికి తీసుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌లో సూచించింది. రోడ్డు ప్రమాద బాధితుడిని ఆస్పత్రికి తెచ్చిన వెంటనే వైద్య సేవలు ప్రారంభించాల్సి ఉంటుంది. ఒకవేళ తమ వద్ద సౌకర్యాలు లేకపోతే వెంటనే మరో ఆస్పత్రికి పంపాల్సి ఉంటుంది. అందుకోసం సదరు ఆస్పత్రివారే రవాణా సౌకర్యాలు కల్పించాలి. బాధితుడు డిశ్చార్జి అయిన తర్వాత వైద్యసేవలు అందించిన ఆస్పత్రి అందుకు సంబంధించిన బిల్లును ప్యాకేజీకి అనుగుణంగా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ స్కీమ్ పర్యవేక్షణకు రోడ్ సెక్రటరీ కింద 11 మంది సభ్యులతో స్టీరింగ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నేషనల్ హెల్త్ అథారిటీ సిఇఒ, ఎంఒఆర్‌టిహెచ్ అడిషనల్ సెక్రటరీ సభ్యులుగా ఉంటారు. 2024 మార్చి 14న కేంద్ర రోడ్డు రవాణా , జాతీయ రహదార్ల మంత్రిత్వశాఖ ఛండీగఢ్‌లో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించింది. ఆ తరువాత ఆరు రాష్ట్రాలకు ఈ పథకాన్ని విస్తరించారు.

## జర్మనీ ఛాన్సలర్‌గా ఫ్రెడరిక్ మెర్జ్ విజయం



జర్మనీ ఛాన్సలర్‌గా కన్జర్వేటివ్ నేత, క్రిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్ (సిడియు) అభ్యర్థి ఫ్రెడరిక్ మెర్జ్ మంగళవారం ఎన్నికయ్యారు. పార్లమెంట్‌లో రెండో రౌండ్‌లో జరిగిన ఓటింగ్‌లో ఆయన గెలుపొందారు. తొలి రౌండ్‌లో పూర్తి మెజారిటీకి 316 ఓట్లు అవసరం కాగా, ఫ్రెడరిక్ మెర్జ్‌కు ఆరు ఓట్లు తక్కువగా 310 ఓట్లే లభించాయి. 325మంది సభ్యులు గల పార్లమెంట్‌లో ఈసారి ఆయనకు 325ఓట్లు లభించాయి. పార్లమెంట్‌లో స్వంత సంకీర్ణ కూటమికి 328 సీట్లు వున్నందున గెలుపు సులభమేనని భావించిన తరుణంలో అందుకు విరుద్ధంగా ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. మొదటి రౌండ్‌లో రహస్య ఓటింగ్ జరగ్గా ఆయన ఓడిపోయారు. రెండో రౌండ్‌లో 325 ఓట్లు గెలిచి జర్మనీ 10వ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సహకరిస్తాం



వాషింగ్టన్ : ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతుగా అన్నివిధాలా సహకారమందిస్తామని యుఎస్ హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కాలమానం ప్రకారం కాపిటల్ హిల్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో మైక్ జాన్సన్ మాట్లాడారు. భారత్‌లో జరుగుతున్న పరిణామాల పట్ల సానుభూతి ఉందని అన్నారు. తాము మిత్రదేశాలకు మద్దతుగా ఉండాలని కోరుకుంటున్నామని, భారతదేశం అనేక విధాలుగా తమకు చాలా ముఖ్యమైన భాగస్వామి అని భావిస్తున్నామని అన్నారు. భారత్ మరియు అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు బాగా పనిచేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సుంకాల గురించి తనను ఎవరూ ప్రశ్నించలేదని అన్నారు. భారతదేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతుగా అన్ని విధాలా సహకారం అందిస్తామని పునరుద్ఘాటించారు. జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో 26మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

## 100 డ్రోన్లతో మాస్కోపై ఉక్రెయిన్ దాడి

ఉక్రెయిన్‌పై రష్యా భారీ స్థాయిలో విరుచుకుపడడంతో కీవ్ పెద్ద ఎత్తున ప్రతీకార దాడులు చేస్తోంది. తాజాగా ఉక్రెయిన్ 100కు పైగా డ్రోన్లతో మాస్కో లోని డజనుకు పైగా ప్రాంతాలపై విరుచుకుపడింది. అయితే పలు డ్రోన్లను తాము సమర్ధంగా కూల్చేసినట్టు రష్యా పేర్కొంది. డ్రోన్ దాడుల కారణంగా మాస్కోకు సమీపం లోని 4 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది. మాస్కో లోని ప్రధాన ప్రాంతాల్లో ఉక్రెయిన్ దాడుల వల్ల మరో తొమ్మిది ప్రాంతీయ విమానాశ్రయాలు కూడా స్వల్పంగా ధ్వంసమయ్యాయని, దీంతోవాటిని మూసేయాల్సి వచ్చిందని రష్యా పౌర విమానయాన సంస్థ రోసావియాట్సియా వెల్లడించింది. మరోవైపు రష్యా సరిహద్దు వద్ద ఉన్న ఉక్రెయిన్ లోని ఖార్కివ్ నగరంపై రష్యా దళాలు 20 కి పైగా డ్రోన్లను ప్రయోగించాయి. ఈ దాడిలో నలుగురు గాయపడగా, దాదాపు 100 మార్కెట్ స్టాళ్లు ధ్వంసమయ్యాయి. మరో ప్రాంతంలో మాస్కో బాంబులు ప్రయోగించిన ఘటనలో ఏడుగురు పౌరులు గాయపడినట్టు స్థానిక అధికారులు పేర్కొన్నారు.

## ఫలితమివ్వని ప్రసూతి పథకం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ ప్రసూతి ప్రయోజన పథకం ఆశించిన ఫలితాలను అందించడం లేదు. ఈ పథకం ఏటా కేవలం ఇరవై శాతం శిశు జననాలకే ప్రయోజనం చేకూరుస్తోంది. 2013వ సంవత్సరపు జాతీయ ఆహార భద్రతా



చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) కింద దేశంలోని గర్భిణీ స్త్రీలు అందరికీ ఆరు వేల రూపాయలు అందించాల్సి ఉంటుంది. అయితే దానికి స్వస్తి చెప్పిన కేంద్ర ప్రభుత్వం%ొ%ప్రసూతి ప్రయోజన పథకాన్ని తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం మార్చిలో రాజ్యసభకు అందజేసిన వివరాల ప్రకారం ఈ పథకం కింద 2024-25లో కేవలం 54 లక్షల మంది లబ్ధిదారులకు మాత్రమే నగదు చెల్లించారు. 2022-23లో 73 లక్షల మంది లబ్ధిదారులకు నగదు అందజేశారు. 2023-24లో మాత్రం కేవలం 22.5 లక్షల మంది మాత్రమే ప్రయోజనం పొందారు. దేశంలో ఏటా 270 లక్షల శిశు జననాలు జరుగుతున్నాయని అంచనా. సంవత్సరానికి 270 శిశు జననాలు జరుగుతుంటే అందులో 90 శాతం మంది శిశువుల తల్లులకు ఆరు వేల రూపాయల చొప్పున నగదు అందజేయాలంటే ప్రభుత్వానికి రూ.14,500 కోట్లు ఖర్చవుతుంది. అయితే ప్రసూతి ప్రయోజన పథకమైన ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై)కు గత కొన్ని సంవత్సరాలగా కేటాయింపులు రెండు వేల కోట్ల రూపాయలు దాటడం లేదు. లబ్ధిదారులకు అందజేస్తున్న నగదు మొత్తాన్ని 2013 నుండి పెంచడం లేదు. వాస్తవానికి ద్రవ్యోల్బణంతో సర్దుబాటు చేస్తే అది మరింత తగ్గింది. ప్రసూతి ప్రయోజనాన్ని కనీసం రూ.12,000కు పెంచాలని ఆహార హక్కు కార్యకర్తలు కోరుతున్నారు.

# చక్కని ఆరోగ్యం

## ఈ 5 చిట్కాలు మీ బరువుతగ్గే లక్ష్యంలో, ఆహారప్రణాళిక నుండి 500 కేలరీలను తగ్గించగలవు.



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): అనవసర ప్రాంతాలలో చెడు కొవ్వు చేరిన కారణంగా, అధిక బరువుతోడై, అద్దంలో చూసుకున్న ప్రతిసారి సరైన శరీరాకృతి లేదని నిరాశకు గురవుతున్నారా?ఇది నిజమే అయితే, అధిక బరువు తగ్గడంలో, లేదా ఊబకాయం తగ్గించుకోవడంలో అనేక రకాల పద్ధతులను పాటించడం కూడా పరిపాటి. కానీ ఎన్ని రకాల పద్ధతులను అనుసరించినా కూడా సరైన ఫలితాలను పొందలేకపోవచ్చు. దీనికి ఏదో ఒక ప్రత్యేక కారణం ఖచ్చితంగా ఉంటుంది. అవునా కాదా? ఒక్కోసారి అది కాలరీల సమస్య కూడా కావొచ్చు. సరైన ఆహార ప్రణాళికను అనుసరిస్తున్నా కూడా, అందరి శరీర తత్వాలు జీవక్రియలు ఒకేలా ఉండవు. కాబట్టి, మీకు తగిన విధానం ప్రకారం మీరు ఆహార ప్రణాళికను నిర్మించుకోవలసి ఉంటుంది. అయితే కొన్ని సందర్భాలలో అధిక కాలరీలను తొలగించే క్రమంలో భాగంగా కొన్ని చిట్కాలను అనుసరించక తప్పదు కూడా. అటువంటి చిట్కాల%అ% అందివ్వడంలో భాగంగా ఈ వ్యాసం మీకు సహాయపడుతుంది. అమెరికన్ స్టాండర్డ్స్ ప్రకారం నిర్ధారించబడిన బి.ఎం.ఐ (బాడీ మాస్ ఇండెక్స్) లెవెల్స్, ఆరోగ్యకరమైన బరువుకు ప్రధాన సూచికగా ఉంటుంది. కానీ ప్రాంతాల వారీగా చూసినప్పుడు కొద్దో గొప్పో వ్యత్యాసాలు ఉండడం సర్వసాధారణం. ఒక్కోసారి బి.ఎం.ఐ స్టాండర్డ్స్ దాటి అస్తవ్యస్త ఫలితాలను చూపినప్పుడు దానిని ఊబకాయంగా వ్యవహరిస్తుంటారు. క్రమంగా బి.ఎం.ఐ క్రమబద్ధీకరించుకునే క్రమంలో అనేక కష్టాలకు లోనవుతుంటారు. కీళ్ల నొప్పులు, గుండె సంబంధిత వ్యాధులు, కాలేయ మరియు క్లోమ సంబంధిత సమస్యలు, జీర్ణవ్యవస్థ సమస్యలు, డిప్రెషన్, గర్భధారణ సమస్యలు మరియు ఇతరత్రా క్యాన్సర్ సంబంధిత సమస్యలు మొదలైనవి, ఈ అధికబరువుతో కూడిన ప్రతికూల సమస్యలుగా ఉన్నాయి. సరైన ఆహార ప్రణాళిక మరియు క్రమబద్ధమైన వ్యాయామ ప్రణాళిక ద్వారా జీవక్రియలను చక్కగా నిర్వహిస్తూ శరీర బరువును నియంత్రించవచ్చని మనం ఇదివరకు వ్యాసాలలో తెలుసుకున్నాము. అయితే ఇక్కడ ఆహార ప్రణాళిక నుండి ఐదు వందల కేలరీలను అదనంగా తొలగించే పద్ధతి గురించి వివరించబడినది. ఈ 5 చిట్కాలు మీ బరువుతగ్గే లక్ష్యంలో, ఆహారప్రణాళిక నుండి 500 కేలరీలను తగ్గించగలవు. ఈ 5 చిట్కాలు మీ బరువుతగ్గే లక్ష్యంలో, ఆహారప్రణాళిక 1. తక్కువ బ్రెడ్ తో కూడిన శాండ్విచ్ :బ్రెడ్ లేకుండా శాండ్విచ్ చేయడం అంటే ఆశ్చర్యం కలుగకమానదు. కానీ బ్రెడ్ లో అధిక మొత్తంలో కేలరీలు నిక్షిప్తమై ఉంటాయి, బ్రెడ్ మధ్యలో ఉంచిన స్టఫ్, టమాటాలు, కీరదోసకాయ, మాంసం మొదలైన పదార్ధాలతో నిండి ఉంటుంది. మరియు కొన్నిరకాల శాండ్విచ్ లలో గోధుమతో కూడిన చపాతీ కూడా ఉంటుంది. సన్నని చపాతీల కన్నా, బ్రెడ్ లో కేలరీల సంఖ్య అదనంగా ఉంటుంది. కావున బ్రెడ్ బదులుగా చపాతీతో శాండ్విచ్ తీసుకోవడం ద్వారా 500 కేలరీలు పైగా తగ్గించవచ్చు. 2. బ్లాక్ కాఫీ తీసుకోండి:మీరు ఒకవేళ కాఫీ ప్రేమికులు అయితే ఇది మీకు కొంచెం కష్టమైన విషయమనే చెప్పాలి. మామూలు సాధారణ కాఫీలో పాలు, చక్కెర మొదలైన పదార్ధాల సమ్మిళితం కారణంగా కేలరీల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. రోజు రెండు మూడు కాఫీలు పైన తాగేవారు, తమ ఆహార ప్రణాళికను క్రమబద్ధంగా నిర్వహించలేరు. కానీ సాధారణ కాఫీకి బదులుగా బ్లాక్ కాఫీ తీసుకోవడం ద్వారా ఈ అదనపు కేలరీలను తగ్గించవచ్చు. బ్లాక్ కాఫీలో పాలులో, చక్కెర వంటి అధిక కేలరీలు కలిగిన పదార్ధాలు ఉండవు. కేవలం వేడినీరు, కాఫీ పొడి మాత్రమే ఉంటుంది. కొందరు రుచి కోసం ఇతరత్రా మూలికలను జత చేస్తుంటారు కూడా. రోజులో రెండు మూడుసార్లు కనీసం బ్లాక్ కాఫీ తీసుకోవడం ద్వారా కేలరీలను తగ్గించడమే కాకుండా గుండె సంబంధిత సమస్యలకు సైతం చెక్ పెట్టవచ్చునని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. 3. ఇంట్లో చేసిన పండ్ల రసాలకు ప్రాధాన్యతనివ్వండిబయట షాపులలో, రెస్టారెంట్లలో లేదా హొటళ్లలో చేసే పండ్లరసాలలో అధికంగా నీరు, మంచు ముక్కలు మరియు కృత్రిమ చక్కెరలు ఇతరత్రా ఎసెన్స్ జత చేయడం మూలంగా గ్లాసుడు జ్యూస్లో కూడా పండ్ల ఆధారిత అవశేషాలు కనుగొనడం కూడా కష్టంగా ఉంటుంది. వీటిలో ప్రయోజనాలు లేకపోగా కేలరీల సంఖ్య అధికంగా ఉండి ఇతరత్రా ప్రతికూల సమస్యలకు ప్రధాన కారణాలుగా మారుతాయి. కావున ఎల్లవేళలా ఇంట్లో చేసిన పండ్లరసాలకి ప్రాధాన్యతనివ్వండి. క్రమంగా పండ్ల రసాలలో జత చేయదగిన ఇతరత్రా పదార్ధాల గురించిన అవగాహన కూడా ఉంటుంది. వీలైతే ఎటువంటి పదార్ధాలను జత చేయకుండా పండ్లరసాలను తీసుకోవడం ఉత్తమం. క్రమంగా అధిక కేలరీల నుండి బయటపడవచ్చు. 4. నెమ్మదిగా నమిలి మింగండి:ఆహారాన్ని వేగంగా నమిలి మింగడం కొందరికి అలవాటు, దీని కారణంచేత జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. మరియు మూత్రపిండాలకు వ్యర్ధాలను వేరు చేసే ప్రక్రియలో అధికభారం తలెత్తుతుంది. క్రమంగా మూత్రపిండ సంబంధిత వ్యాధులు, రక్తపోటు, హృదయ స్పందనల రేటు తగ్గడం, హార్మోనుల అస్తవ్యస్త ప్రభావాలు మొదలైన అనేక సమస్యలు తలెత్తుతాయి. కావున ఏ ఆహారాన్నయినా వీలైనంత నెమ్మదిగా నమిలి మింగడం మంచిది. అనేక అధ్యయనాల ప్రకారం నెమ్మదిగా నమిలి మింగడం ద్వారా ఆహారాన్ని క్రమబద్ధమైన మోతాదులో లేక తక్కువ మోతాదులో తీసుకునే అవకాశాలు ఉన్నాయి. నోటిలోని లాలాజలం అధికంగా ఉత్పత్తి జరిగి, ఆహారంతో చర్యలు జరపడానికి మరియు సరిగ్గా జీర్ణం అయ్యేందుకు దోహదపడుతుంది కూడా. 5. రాత్రి ఏడు గంటలకు ముందే మీ డిన్నర్ పూర్తి చేయండి :మీలో ఎవరికైనా రాత్రి వేళలలో ఏడు గంటల తర్వాత భోజనం చేసే అలవాటు ఉంటే వెంటనే మీ సమయాలను మార్చుకోవడం మంచిది. ఈ మధ్యనే జరిగిన ఒక జపాన్ అధ్యయనం ప్రకారం రాత్రి ఏడు గంటలకు పైన డిన్నర్ చేసేవారు 500 కేలరీల కన్నా అధికంగా శోషణకు గురవుతున్నారని తేలింది. మరియు శరీరంలోని జీవక్రియలు ఆ సమయంలో అధికమవడం ద్వారా, కొన్ని ప్రతికూల సమస్యలు కూడా ఎదుర్కొనవలసి వస్తుంది. మీరు మీ ఆహార ప్రణాళికలో ఐదువందల కేలరీలను తగ్గించాలని భావిస్తున్న ఎడల ఏడు గంటలకు ముందే "డిన్నర్" కు ఉపక్రమించవలసి ఉంటుంది. ఈవ్యాసం మీకు నచ్చినట్లయితే మీ ప్రియమైన వారితో పంచుకోండి. ఇటువంటి అనేక ఆరోగ్య, జీవన శైలి తదితర సంబంధిత విషయాల కోసం బోల్డ్స్కై పేజీని తరచూ సందర్శించండి. ఈ వ్యాసం పై మీ అభిప్రాయాలను, వ్యాఖ్యలను క్రింద వ్యాఖ్యల విభాగంలో తెలియజేయండి.

## మెడ నొప్పి: కారణాలు, లక్షణాలు మరియు చికిత్సా పద్ధతులు

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మన మెడ ప్రాంతంలో ప్రత్యేకంగా కలిగే నొప్పిని మెడనొప్పి అని పిలుస్తారు. మెడ నొప్పి అనేది దైనందిక జీవన విధానంలో సర్వసాధారణమైన అంశంగా ఉంటుదిబీ అయితే, ఒక్కోసారి దాని తీవ్రత తీవ్రంగా పరిణమించవచ్చు. మెడ భాగం మన శరీరంలోని అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో ఒకటిగా ఉంది. ఇది పుర్రెభాగం నుండి మొండెం మధ్య భాగం వరకు విస్తరించిన వెన్నుపూసతో అనుసంధానించబడి ఉంటుంది. మన శరీరంలో మెడలో కూడా పుర్రెకు మద్దతు ఇచ్చే ఎముకలు మరియు కండరాలు ఉంటాయి. క్రమంగా మెడ నొప్పి అనేది ఇతర భాగాల సమస్యలను సూచించడంలో కూడా ప్రధాన లక్షణంగా ఉంటుంది. సాధారణంగా అనేకమంది కాలానుగుణంగా, కొన్ని రకాల భంగిమల కారణంగా మెడనొప్పిని ఎదుర్కొంటూ ఉంటారు. కొన్ని సందర్భాలలో గాయాలు, ప్రమాదాల వంటి వాటివలన కూడా సంభవించవచ్చు. నొప్పి తీవ్రత దాని కారకాల మీద ఆధారపడి ఉంటుంది. .ప్రమాదం లేదా ఇన్ఫ్లమేషన్ కారణంగా మెడనొప్పి సంభవిస్తే, ఒక్కోసారి తీవ్రంగా మారి తక్షణ వైద్య సంరక్షణ అవసరాన్ని కలిగించవచ్చు. సాధారణ నొప్పిగా ఉన్నా కూడా దీర్ఘకాలికంగా ఉన్న ఎడల వేరే ఇతర సమస్యలకు లక్షణంగా కూడా ఉండవచ్చు. కావున, మెడనొప్పి విషయంలో నిర్లక్ష్యం పనికిరాదు. మెడనొప్పికి గల కారణాలు క్రింది విధంగా ఉన్నాయి:మెడ నొప్పి: కారణాలు, లక్షణాలు మరియు చికిత్సా పద్ధతులు 1. స్ట్రెయిన్ లేదా కండరాల సమస్య :స్ట్రెయిన్ లేదా కండరాల సమస్య అనేది, కండరాలు విపరీతంగా ఒత్తిడికి లోనవడం వల్ల కలిగే సాధారణ సమస్య. 2. చెడు భంగిమ :మెడలోని కణజాలం, స్నాయువులు మరియు కండరాలు అత్యంత మృదువుగా ఉంటాయి. కావున ఇబ్బందికరమైన లేదా చెడు కోణంలో ఎక్కువసేపు మెడను వంచడం ద్వారా మెడ కండరాల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా కంప్యూటర్ / ల్యాప్టాప్ ముందు పనిచేస్తున్నప్పుడు లేదా చెవికి మరియు భుజం మధ్య ఎక్కువసేపు ఫోన్ ఉంచి మాట్లాడడం మూలంగా లేదా నిద్రపోతున్నప్పుడు చెడు భంగిమల కారణంగా మెడనొప్పి కలిగే అవకాశాలు ఉన్నాయి. 3. కుదుపులు లేదా అదుర్లు :వ్యాయామం చేసే సమయంలో కాని లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు కానీ వాహనాలు నడుపుతున్న సమయంలో ఒక్కోసారి కుదుపులు లేదా అదుర్లకు శరీరం ప్రభావితం అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయి. క్రమంగా ఈ ప్రభావం మెడమీద ఎక్కువగా పడుతుంది. 4. అధిక ఒత్తిడి :ఒక్కోసారి బరువులను ఎత్తడంలో మరియు యోగాభ్యాసం(ఉదాహరణ:శీర్షాసనం) చేయు సమయంలో మెడ మీద అధిక ఒత్తిడి కలిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. క్రమంగా సున్నితమైన కండరాలు ఉన్న మెడ భాగం తీవ్ర ప్రభావానికి లోనై నొప్పికి కారణం అవుతుంది. 5. ప్రమాదం లేదా గాయం:శరీరంలోని మిగిలిన భాగాలతో పోల్చినపుడు మెడ భాగం అత్యంత సున్నితంగా ఉంటుంది. కావున ప్రమాదాలకు, గాయాలకు అధిక అవకాశాలు ఉంటాయి. ఈ గాయాలు చిన్నవి లేదా పెద్దవి కావచ్చు. కొన్ని సందర్భాలలో గాయాలు తగ్గుముఖం పట్టినా, మెడ కండరాల నొప్పులు మాత్రం దీర్ఘకాలికంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. పరిస్థితిని బట్టి ఎప్పటికప్పుడు వైద్యుని సంప్రదించడం మంచిది. 6. మెనింజైటిస్:మెనింజైటిస్ మెడనొప్పికి కారణమయ్యే అత్యంత సాధారణమైన వ్యాధి లేదా అనారోగ్యం. ఇది బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్ల వలన కలుగుతుంది. ముఖ్యంగా జలుబు లేదా శ్వాస సంబంధిత రోగాల మూలంగా మెనింజైటిస్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీని కారణంచేత మెడ భాగాలలో తీవ్రమైన వాపు మరియు నొప్పి కలుగుతుంటుంది. కొన్ని సందర్భాలలో వీటి తీవ్రత వలన మెడను పక్కకు కూడా తిప్పలేని పరిస్థితులకు లోనవడం పరిపాటి. 7. ఆర్థరైటిస్ :ఆర్థరైటిస్ సాధారణంగా తీవ్రమైన కీళ్లనొప్పులకు కారణంగా ఉంటుంది. మెడలోని కండరాల సున్నితత్వం మూలంగా, ఈ ఆర్థరైటిస్ వ్యాధికి గురైనవారు మెడ నొప్పులను కలిగి ఉండడం సర్వసాధారణమైన అంశంగా ఉంటుంది. ఆర్థరైటిస్ వ్యాధి కలిగినవారు మెడలోని డిస్క్ నష్టాలను చవిచూడవలసి వస్తుంది కూడా. క్రమంగా మెడ ఒకవైపునకు వంగి ఉండటం., మరియు మెడ బలహీనతకు కారణమవుతుంది. 8. గుండెపోటు:ఒకవేళ దీర్ఘకాలికంగా మెడనొప్పి వేధిస్తున్న ఎడల ఈస్థితి గుండెపోటు కూడా కారణం కావచ్చు. హృదయ కండరాలకు రక్తాన్ని సరఫరా చేసే సమయంలో రక్తం గడ్డకట్టడం మూలంగా గుండెపోటు కలిగే అవకాశాలు ఉంటాయి. క్రమంగా మెడ ప్రాంతాలలో కూడా రక్తం సరఫరాకు ఆటంకం ఏర్పడటం మూలంగా మెడ నొప్పి అనేది సర్వసాధారణమైన అంశంగా ఉంటుంది. పైన చెప్పిన ఈ 8 అంశాలు మెడనొప్పికి సర్వసాధారణమైన కారకాలుగా ఉన్నాయి. జీవనశైలిలో ఆరోగ్యకరమైన మార్పులు, క్రమం తప్పని వ్యాయామం,



మంచి ఆహార ప్రణాళిక, వైద్య పర్యవేక్షణ మొదలైన వాటిద్వారా శరీర జీవక్రియలను నిర్వహించుకోవడం అన్నిటికన్నా ఉత్తమం. సమస్య వచ్చాక వైద్యుని వద్దకు వెళ్ళడం కన్నా సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మిన్న అని పెద్దలు ఊరకనే చెప్పలేదు. ముఖ్యంగా దీర్ఘకాలిక మెడ నొప్పులు ఉన్నట్లయితే, అవి వేరే ఇతర వ్యాధులకు ప్రధాన లక్షణాలుగా కూడా ఉండే అవకాశాలు ఉన్నాయి. పైన చెప్పిన అంశాలతో పాటు శ్వాసకు సంబంధించిన జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. క్రమంగా ధూమపానం మరియు ఇతర కాలుష్య కోరలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. లేనిచో గొంతు ప్రాంతంలో ఇన్ఫెక్షన్లు లేదా ఇతర సంక్రమణ రోగాలు కలగడం ద్వారా గొంతు నొప్పి లేదా దవడ భాగములో నొప్పులు కలిగే అవకాశాలు ఉన్నాయి. కావున చిన్న సమస్య అని తేలికగా తీసుకోకుండా వైద్యుని సంప్రదించి తగు సూచనలు జాగ్రత్తలు పాటిస్తూ క్రమం తప్పకుండా మందులు తీసుకోవలసిన అవసరం ఉంది. ఒక్కోసారి చిన్న సమస్యలే ప్రాణాంతకంగా మారే అవకాశాలు లేకపోలేదు. ఈవ్యాసం మీకు నచ్చినట్లయితే మీ ప్రియమైన వారితో పంచుకోండి. ఇటువంటి అనేక ఆరోగ్య, వ్యాయామ, ఆహార, జీవన శైలి, ఆద్యాత్మిక తదితర సంబంధిత విషయాల కోసం బోల్డ్స్కై పేజీని తరచూ సందర్శించండి.

## ఆముదం చర్మంపై పిగ్మెంటేషన్ తగ్గించడంలో ఉపయోగపడుతుందా?



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): చర్మంపై పిగ్మెంటేషన్ లేదా ముదురు రంగు మచ్చలు, మనని ఒక పీడకలలా వెంటాడి, మన చర్మాన్ని నిస్తేజంగా మరియు కాంతిహీనంగా కనిపించేలా చేస్తాయి. మెలనోసైట్లు దెబ్బతిన్న ఫలితంగా నల్ల ప్యాచులు లేదా మచ్చలు చర్మంపై కనిపిస్తాయి. మెలనోసైట్లు మెలనిన్ ని ఉత్పత్తి చేస్తాయి. మెలనిన్ చర్మానికి రంగును ఇచ్చే కారకం. కనుక మెలనోసైట్లు దెబ్బతిన్నప్పుడు, ఇవి చర్మంపై నల్లని మచ్చలు మరియు ప్యాచులు ఏర్పడటానికి దోహదపడతాయి. సూర్య తపానికి అతిగా గురవడం, తరచుగా జుట్టును తొలగించుకుంటుండడం, అలెర్జీలు, హార్మోన్ల అసమతుల్యత, మద్యపానం మరియు ధూమపానం మొదలైన కారణాల వలన కూడా పిగ్మెంటేషన్ ఏర్పడుతుంది. అయితే, ఈ చర్మ సమస్యను గురించి అంతగా ఆందోళన చెందనవసరం లేదు. ఎందుకంటే, ఇది నివారణకు లొంగే సమస్య. ఆముదం ఈ విషయంలో మీకు సహాయపడుతుంది. ఆముదం విత్తనాల నిండి తీయబడే ఆముదం, ఒక లేత పసుపు రంగు నూనె. దీనిలో మన చర్మానికి అవసరమైన ఖనిజాలు మరియు ప్రోటీన్లు సమృద్ధిగా ఉన్నందున, మచ్చలు మరియు ప్యాచులు నయం చేయటానికి వాడతారు. ఆముదంలో ఉండే ఉన్న కొవ్వు ఆమ్లాల సహాయంతో, చర్మం యొక్క పిగ్మెంట్ సమస్యలను నివారించవచ్చు. దీనిని ఇంట్లో కూర్చొని ఉపయోగిస్తూ, మన చర్మ సమస్యను ఎలా పరిష్కరించుకోవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం. ఆముదం చర్మంపై పిగ్మెంటేషన్ తగ్గించడంలో ఉపయోగపడుతుందా? 1. ఆముదం మరియు పసుపుపసుపు నల్లని మచ్చలను మరియు పిగ్మెంటేషన్ ను తగ్గించే లక్షణాలు కలిగి ఉంది. ఆముదంతో కలిపినప్పుడు, ఇది మేని ఛాయను మెరుగుపరుస్తుంది. కావలసిన పదార్ధాలు: 1 స్పూన్ ఆముదం½ స్పూన్ పసుపు పొడితయారీ విధానంమీరు చేయాల్సిందల్లా, ఆముదం మరియు పసుపులను కలిపి ఒక మృదువైన పేస్ట్ ను తయారు చేయండి. ఈ పేస్టును, మీ ముఖానికి రాసుకుని, సుమారు ఒక గంటపాటు ఆరనివ్వండి. ఒక గంట తర్వాత, గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. వేగవంతమైన మరియు మెరుగైన ఫలితాలు త్వరగా రావాలంటే రోజుకు ఒకసారి ఇలా చేయండి. 2. ఆముదం మరియు విటమిన్ ఈ ఆయిల్:విటమిన్ ఈ ఆయిల్ లోని యాంటిఆక్సిడెంట్ లక్షణాలు, మేని ఛాయను మెరుగుపరచి, మృదువుగా మరియు సున్నితంగా తయారు చేస్తుంది.

కావలసిన పదార్ధాలు: 1 స్పూన్ ఆముదం1 విటమిన్ ఇ గుళికతయారీ విధానం:ఒక విటమిన్ ఈ గుళికను కత్తిరించి, దాని నుండి నూనెను వెలికితీసి, ఆముదంలో కలపండి. మీ మీద వర్తించు మరియు మీ మునివేళ్ల సహాయంతో ముఖం అంతటా రాసుకుని వలయాకారంగా పైకి కదలిస్తూ మృదువుగా మర్దన చేసుకోండి. 10-15 నిముషాల పాటు వదిలేసి మరియు మీ ముఖాన్ని తేలికపాటి క్లెన్సర్ తో కడుక్కోండి. 3. ఆముదం ఫేస్ ప్యాక్:ఆముదం చర్మంపై పిగ్మెంటేషన్ తగ్గించడంలో సహాయపడుతుంది దీనిలోని కొవ్వు ఆమ్లాలు చర్మానికి పోషణ అందించి, తేమను చేకూరుస్తాయి. కావలసిన పదార్ధాలు: 1 స్పూన్ ఆముదంగాజుగుడ్డజివాడే విధానం:ఇది చర్మంపై పిగ్మెంటేషన్ ను తొలగించటానికి చాలా సులభమైన పద్ధతి. ఆముదంలో గాజుగుడ్డని ముంచి మరియు ప్రభావిత ప్రాంతానికి వ్యతిరేక దిశలో ఒత్తుకోండి. మీ రక్త ప్రసరణకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా, మృదువుగా ఒత్తుకోండి. తరువాత ఒక గంట పాటు ప్రభావిత ప్రాంతంపై గాజుగుడ్డను ఉంచి, తరువాత తొలగించండి. తేడా త్వరగా గమనించాలంటే ఇలా ప్రతిరోజూ చేయండి. 4. ఆముదం మరియు తేనె:తేనెను సహజమైన బ్లీచ్ గా పనిచేసి, మేనిఛాయను మెరుగుపరచి మరియు మచ్చలు మరియు ప్యాచులను తొలగించడంలో సహాయపడుతుంది. దీనికి ఆముదంను జత చేసినప్పుడు, అది మీ చర్మాన్ని తేమను అందివ్వడంలో సహాయపడుతుంది.
కావలసిన పదార్ధాలు: 1 స్పూన్ ఆముదం1 స్పూన్ తేనె½ స్పూన్ నిమ్మ రసంతయారీ విధానం:మొదట, ఒక శుభ్రమైన గిన్నెలో, ఆముదం, తేనె మరియు నిమ్మరసంలను కలపాలి. ఈ మిశ్రమంతో కొద్ది నిమిషాల పాటు, మీ ముఖం మీద మృదువుగా మర్దన చేయండి. తరువాత, 30 నిముషాల పాటు అలా వదిలేయండి. 30 నిముషాల తరువాత, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. మంచి ఫలితాల కోసం ప్రతి రోజూ ఒకసారి ఈ పద్దతిని పాటించండి.

## నోటి దుర్వాసనకి చెక్ పెట్టండి ఇలా...!!

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): నోటి దుర్వాసన అనేది చాలా మందికి ఇది పెద్ద సమస్య. ఎన్ని జాగ్రత్తలు పాటించినా ఈ సమస్య కొందరి అలానే ఉంటుంది. సాధారణంగా శరీరంలో వివిధ జబ్బుల వల్ల, అనారోగ్యకరమైన అలవాట్ల వల్ల ఈ సమస్యలు తలెత్తుతాయి. అలాంటి సమస్యలను అధిగమించడానికి ఈ చిట్కాలను చదివి తెలుసుకోండి. ప్రతి రోజు బ్రష్ చెయ్యాలి..

.! ప్రతిరోజు ఉదయం సాయంత్రం పళ్ళు తోముకోవాలి. అలాగే టంగ్ క్లీనర్ తో శుభ్రపరుచుకోవాలి, రోజంతా తిన్న వివిధ ఆహార పదార్ధాల వల్ల చాలా చెడు పదార్థాలు చేరి ఉంటాయి.

అందువలన టంగ్ క్లీన్ చెయ్యడం వల్ల దుర్వాసన సమస్య తగ్గుతుంది. దుర్వాసన పోవడానికి తీసుకోవాల్సిన ఆహారం...! రోజు ఎన్నో ఆహారాలు తీసుకుంటాం అలాగే రోజుకో యాపిల్, క్యారట్ తీసుకుంటే నోటి దుర్వాసన రావడం తగ్గుతుంది. క్యారెట్, యాపిల్ బలంగా ఉండడం వలన పళ్ళపై ఒత్తిడి పెరిగి వాటిపై ఉంటున్న మలినాలు తొలగిపోయి శ్వాస శుభ్రంగా, తాజాగా, దుర్వాసన రాకుండా ఉంటుంది. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్స్, సాఫ్ట్ ఫుడ్స్ తీసుకున్నప్పుడు ఈ జాగ్రత్తలు పాటించవలసి ఉంది. గ్రీన్ టీతోనూ దుర్వాసన పోగొట్టుకోవచ్చు...! కాఫి తాగుతున్నారా..? అయితే తక్షణం మార్చుకోండి. కాఫీ కూడా నోటి నుంచి దుర్వాసన రావడానికి ఒక మూల కారణమట. అందుకే కాఫీకి బదులు గ్రీన్ టీ తాగడం వల్ల ఆరోగ్యాన్ని, శ్వాసను కూడా మెరుగు పరుస్తుంది. అందుకే మీరు కాఫీకి బదులుగా గ్రీన్ టీ తాగడం అలవాటు చేసుకుంటే మంచిది. చదివారుగా.. ఈ చిట్కాలను పాటించి మీ నోటి దుర్వాసనకు కూడా బై బై చెప్పండి.

## వేపపువ్వుల పచ్చడి తయారీ విధానం.....

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): వేపపువ్వును భారతీయులు ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. వేపపువ్వులో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వేపపువ్వులోని ఔషధ గుణాలు అనారోగ్య సమస్యలను తేలిగ్గా పరిష్కరిస్తాతాయి. వేపపువ్వులో యాంటీ బాక్టీరియల్, యాంటి సెప్టిక్ గుణాలుంటాయి. వేపపువ్వు చర్మానికి, జుట్టు, ఆరోగ్యానికి కూడా అద్భుత ఫలితాలను అందిస్తుంది. మరి ఇటువంటి వేపపువ్వుతో పచ్చడి ఎలా చేయాలో చూద్దాం. కావలసిన పదార్థాలు:వేపపూత – 2 స్పూన్స్పచ్చిమామిడికయా – 1బెల్లం తురుము – 4 స్పూన్స్చింతపండు గుజ్జు – 1 స్పూన్నీళ్లు – కప్పుకారం – చిటికెడుఉప్పు – తగినంతాతయారీ విధానం:ముందుగా చింతపండును నీటిలో ఓ అరగంట పాటు నానబెట్టుకుని దానిని గుజ్జులా తయారుచేసుకోవాలి. ఇప్పుడు సన్నగా తరిగిన మామిడికాయ ముక్కల్ని ఆ చింతపండు గుజ్జులో వేసి కలుపుకోవాలి. ఆ తరువాత బెల్లంపొడి వేసి బాగా కలుపుకుని అందులో ఉప్పు, కారం, వేపపువ్వు వేసి కలుపుకుంటే వేపపువ్వు పచ్చడి రెడీ.

## పుదీనాతో కుల్ఫీ ఐస్? ఎలా చేయాలో చూద్దాం?



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ప్రత్యేకమైన సువాసన మెదడుని సానుకూలంగా ప్రభావితం చేసే శక్తి పుదీనా ఆకుల సొంతం. దీనిలో ఔషధ గుణాలతో పాటు, జీవక్రియని సమర్ధంగా నడిపించే పోషకాలు కూడా అధికమే. పుదీనా ఆకుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచే విటమిన్ ఎ, సి అధికంగా ఉంటాయి. మరి ఇటువంటి పుదీనాతో కుల్ఫీ ఎలా తయారుచేయాలో చూద్దాం. కావలసిన పదార్థాలు:కివీపండ్లు – 3నిమ్మరసం – 1 స్పూన్కొబ్బరిపాలు – 4 కప్పులుమొక్కజొన్నపిండి – 2 స్పూన్స్చక్కెర – అరకప్పుయాలకులపొడి – 1/2 స్పూన్పుదీనా ఆకులు – 1 కప్పుతయారీ విధానం:ముందుగా అడుగు మందంగా ఉన్న గిన్నెలో కొబ్బరిపాలు, మొక్కజొన్నపిండిని కలుపుకుని పొయ్యిమీద పెట్టాలి. పాలు సగమయ్యాక ఆ మిశ్రమంలో చక్కెర, యాలకులపొడి వేసి మంట తగ్గించాలి. చక్కెర కరిగిన తరువాత ఇందులో కివీపండ్లు, పుదీనా గుజ్జు, నిమ్మరసం వేసి బాగా కలుపుకోవాలి. తరువాత ఆ మిశ్రమాన్ని మిక్సీలో పట్టి కుల్ఫీపాత్రల్లోకి వేసుకుని ఫ్రిజ్‌లో గట్టిగా అయ్యేంత వరకు పెట్టుకోవాలి. అంతే పుదీనా కుల్ఫీ రెడీ.

# సినిమా



## మాల్దీవుల్లో ఎంజాయ్ చేస్తూ అందాలతో అదరగొడుతున్న నికిత శర్మ



## డేటింగ్‌లో భాగ్య శ్రీ బోర్సే, రామ్


మాస్ మహారాజా రవితేజ హీరోయిన్ భాగ్య శ్రీ భోర్సే గురించి తెలుగు ప్రేక్షకులకి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది ఈ చిన్నది. మరాఠి బ్యూటీ భాగ్యశ్రీ భోర్సే కి తొలి సినిమా భారీ డిజాస్టర్ అయినా అమ్మడు మాత్రం ఓవర్‌నైట్ స్టార్ అయింది. దాంతో ఒక్కసారిగా అవకాశాలు వెల్లువలా వస్తున్నాయి. ప్రస్తుతం విజయ్ దేవరకొండ నటిస్తున్నకింగ్ డమ్ , దుల్కర్ సల్మాన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న కాంత వంటి చిత్రాల్లోనూ నటిస్తున్నారు. దీంతో పాటు మరో రెండు చిత్రాలు ఆమె చేతిలో ఉన్నాయి.ఒకవైపు తన గ్లామర్ తో , మరోవైపు డేటింగ్ రూమర్స్ తో భాగ్యశ్రీ ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ అవుతూ ఉంటుంది. గత కొద్ది రోజులుగా భాగ్య శ్రీ బోర్సే, రామ్ డేటింగ్‌లో ఉన్నారంటూ అనేక ప్రచారాలు జరుగుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. వీరిద్దరూ రాపో 22 సినిమాలో నటిస్తున్నారు. షూటింగ్ సమయంలో వీరి మధ్య ప్రేమ చిగురించిందని అనేక ప్రచారాలు జరుగుతున్నా దానిపై క్లారిటీ లేదు. తాజాగా రామ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా రాపో 22 సినిమాలో భాగ్య శ్రీ ఫోటోని షేర్ చేస్తూ.. హ్యాపీ బర్త్ డే BB! ఈ ఏడాది నీకు ప్రేమ, విజయాలు, సంతోషం దక్కుతాయని ఆశిస్తున్నా. అందుకు నువ్వు అర్హురాలివి. Love n Luck RAPO' అని రామ్ పోస్ట్ చేశారు .



## మరాఠా ధీశాలి రాణి ‘అహల్యా బాయి’ జీవితంపై సినిమా

రాణి అహల్యా బాయి హెూల్కర్ జీవితంపై సినిమా నిర్మించబోతున్నట్లు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ అధికారికంగా ప్రకటించారు. చాలాకాలంగా ఆమె జీవితాన్ని నేటి తరం యువతకు పరిచయం చేయాలని తాము అనుకుంటున్నట్లు ఆయన అన్నారు. మరాఠ ధీశాలి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు. రాణి అహల్యా బాయి 300వ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలను చేపట్టామని సీఎం అన్నారు. గతంలోనే అహ్మద్‌నగర్ జిల్లా పేరును అహల్యానగర్ గా మార్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అహల్యా బాయి మరాఠాలు పాలించిన మాల్వా సామ్రాజ్యపు హెూల్కరు వంశానికి చెందిన రాణి అని సీఎం దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. గతంలో ఆమె గురించి ఆయన ఇలా చెప్పారు. ‘ ప్రస్తుత అహ్మద్‌నగర్ జిల్లాలోని చౌంధీ అనే గ్రమంలో ఆమె జన్మించారు. మహిళా అభ్యుదయవాదిగా దేశం కోసం ఆమె ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నో దేవాలయాలతో పాటు ధర్మశాలలను ఆమె నిర్మించారు. ఆమె కారణం వల్లే నేడు కాశీలో మహాశివుడి గుడి ఉంది.’ అని ఒక వేదికపై దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. అందుకే ఆమె జీవితాన్ని సినిమాగా దేశ ప్రజలకు చూపించాలని అనుకున్నట్లు ఆయన అన్నారు. దేశంలోని అన్ని భాషల్లో అహల్యా బాయి జీవిత చరిత్ర విడుదల అవుతుందన్నారు. రీసెంట్‌గా ఛావా సినిమాతో మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ గురించి దేశం మొత్తం తెలుసుకుంది. ఇప్పుడు అదే ప్రాంతం నుంచి రాణి అహల్యా బాయి గురించి సినిమా ప్రకటన రావడంతో దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రయుల్లో ఆసక్తి కలుగుతుంది. త్వరలో ప్రారంభం కానున్న ఈ మూవీ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సినిమా నిర్మించేందుకు ఏకంగా మహారాష్ట్ర ప్రభుత్వమే ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.





## దేశం పిలిచినప్పుడు.. భారతసైన్యం వస్తుంది

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి చర్యకు సంబంధించి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి 1.44 గంటలకు ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. పాకిస్థాన్ దాదాపు 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేయగా.. ఇందులో 70 మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం. అయితే భారత సైన్యం చేసిన ఆపరేషన్‌పై ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. మేమంతా మీ వెంటే ఉంటామంటూ భారత సైన్యానికి మద్దతుగా పోస్ట్‌లు పెడుతున్నారు. తాజాగా మలయాళ నటుడు మమ్ముట్టి కూడా ఈ ఘటనపై ఎక్స్ వేదికగా స్పందించాడు. నిజమైన హీరోలకు వందనం! దేశం పిలిచినప్పుడు భారతసైన్యం వస్తుందని ఆపరేషన్ సింధూర్ మరోసారి రుజువు చేసింది. ప్రాణాలను కాపాడినందుకు, ఆశను నిలిపినందుకు మీకు ధన్యవాదాలు. మీరు దేశాన్ని గర్వపడేలా చేశారు. జై హింద్! అంటూ మమ్ముట్టి రాసుకోచ్చాడు.



## ఆ మార్పు కి నేను సిద్ధంగా ఉన్నాను: హీరో శ్రీవిష్ణు

‘నేను ఇండస్ట్రీకి వచ్చి పదహారేళ్ల అవుతుంది. ఈ పదహారేళ్లలో ఎక్కడ కూడా బోర్ కొట్టించని సినిమాలే చేశానని భావిస్తున్నాను. రానున్న రొజులలో చాలా మార్పులు రాబోతున్నాయి. పెద్ద రెవల్యూషన్ రాబోతుంది. నెక్స్ట్ జనరేషన్ కిడ్స్ రాబోతున్నారు. ఆ మార్పు కి నేను సిద్ధంగా ఉన్నాను. ప్రతి క్యారెక్టర్ లో ది బెస్ట్ ఇచ్చుకుంటూ వెళ్తున్నాను’ అన్నారు హీరో శ్రీవిష్ణు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం చసింగిల్ కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి కార్తిక్ రాజు దర్శకత్వం వహించారు. మే9న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హీరో శ్రీవిష్ణు మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. డైరెక్టర్ కార్తీక్ రాజు ఈ సినిమా కథ చెప్పినప్పుడు చాలా మంచి ఎంటర్టైనర్ అవుతుందని నమ్మకం కలిగింది. ఫైనల్ గా సినిమా చూసుకున్న తర్వాత చాలా పెద్ద ఎంటర్టైనర్ అవుతుందని అనిపించింది.ఇప్పటివరకు విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ కూడా చాలా పాజిటివ్ గా ఉన్నాయి. ఇదంతా టీమ్ ఎఫర్ట్ అని భావిస్తున్నాను. ఈ సినిమా క్లైమాక్స్ కొత్తగా ఉంటుంది. నా క్యారెక్టర్, వెన్నెల కిషోర్ గారి క్యారెక్టర్. ఇద్దరు హీరోయిన్స్ క్యారెక్టర్స్ ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. ఈ నాలుగు క్యారెక్టర్లు కూడా ఆడియన్స్ కి చాలా నచ్చుతాయి. క్లైమాక్స్ చాలా యూనిక్ గా ఉంటుంది. అందరిని ఎంటర్టైన్ చేస్తుంది. సినిమాని కంప్లీట్ గా హైదరాబాద్ లో తీసాం. హైదరాబాద్‌ని చాలా కొత్తగా చూపించాం. ఈ మధ్యకాలంలో హైదరాబాద్ ని ఇంత కొత్తగా ఎవరు చూపించలేదు. చాలా బెస్ట్ మూమెంట్స్ ని క్యాప్చర్ చేశాం. నేను ప్రతి క్యారెక్టర్ నీ ఎంజాయ్ చేస్తాను. డైరెక్టర్ తోనే ఎక్కువ ట్రావెల్ చేస్తాను. ఆ ట్రావెల్ లోనే 50% వచ్చేస్తుంది. తర్వాత లొకేషన్ లో ఇంకొంత క్యారెక్టర్ మీద కమాండ్ పెరుగుతుంది. ఈ సినిమాలో నా బాడీ లాంగ్వేజ్ కొత్తగా ఉంటుంది. ఇందులో లవ్‌స్టోరీ ఉంటుంది. దానికి తగ్గట్లుగానే నా బాడీ లాంగ్వేజ్ ఉంటుంది. గత చిత్రాలతో పోల్చుకుంటే ఈ సినిమాలో ఒక డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్ ఆడియన్స్ చూస్తారు. సినిమా ఒక హైపర్ ఎనర్జీతో వచ్చింది. దానికి తగ్గట్టు విశాల్ చంద్రశేఖర్ ఎనర్జిటిక్ సాంగ్స్ ఇచ్చారు. ఆర్ఆర్ చాలా బాగా చేశారు. చాలా కొత్తగా ఉంటుంది.

# ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం

-మొదటిపేజీ తరువాయి

హెచ్చరికలు జారీ చేశారు. "పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి" అన్నారు.

**ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం..**

"బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి అమరుడయ్యారు మహాత్ముడు. ఆయన ఇచ్చిన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈరోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నాం. ఆయన శాంతి సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకున్న భారతీయులు శాంతిని కోరుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే దిశగా కొనసాగుతున్నారు. మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా మా భూభాగంలో కాలుమోపి.. మా ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేయాలని అనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉంది. ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నాం" అన్నారు.



**సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ**

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఈ ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీగా ముందుకు సాగారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ ర్యాలీలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ విజయశాంతి, సచివాలయ ఉద్యోగులు, మాజీ సైనికాధికారులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు.

అంతకుముందు గురువారం సాయంత్రం ఈ సంఘీభావ ర్యాలీ సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సాగింది. అనంతరం పహల్గాం మృతులకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఘనంగా నివాళులర్పించారు. వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి.. వారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ప్రతీకార చర్యగా బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అందులోభాగంగా పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మూకల స్థావరాలను నేలమట్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ చర్య పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

# వారికే హైడ్రా అంటే భయం

-మొదటిపేజీ తరువాయి

తీసుకొచ్చినట్లు వెల్లడించారు. సికింద్రాబాద్ బుద్ధభవన్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. "బెంగళూరులో గత ఏడాది వేసవిలో నీటి కరవు వచ్చింది. ముంబయి, చెన్నై వంటి నగరాల్లో వరదలు వస్తే.. 2, 3 అంతస్తుల భవనాలు సైతం మునిగిపోయిన పరిస్థితుల్ని మనం చూశాం. దేశ రాజధాని దిల్లీలో కాలుష్యం పెరిగిపోయి జీవించలేని పరిస్థితి నెలకొంటున్నాయి. ఈ ఉపద్రవం నుంచి గుణపాఠం నేర్చుకోకపోతే నష్టం జరుగుతుంది. అందుకే అలాంటి నగరాల సరసన హైదరాబాద్ చేరకూడదనే ఉద్దేశంతోనే.. ఎవరెన్ని విమర్శలు చేసినా ఆక్రమణలను నియంత్రించదలచుకున్నాం" అన్నారు.

**చెరువులు కనుమరుగైతే.. మనుగడ ఉండదు**

"మన పూర్వీకులు మనకు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలి. చెరువులు కనుమరుగైతే మనకు మనుగడ ఉండదు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న నగరాన్ని కాపాడుకొనేందుకు హైడ్రా ఉపయోగపడుతుంది. మంచి పరిపాలన అందించేందుకు రాజ్యాంగాన్ని 76 ఏళ్లలో రాజ్యాంగాన్ని 100 సార్లకు పైగా సవరించుకున్నాం. నగరాభివృద్ధి కోసం కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు అప్పటి నిజాం సర్కార్‌ను కదిలించింది. కకావికలంగా మారిన హైదరాబాద్‌ను చూసి నాటి నిజాం కన్నీరు పెట్టుకున్నారు. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు మళ్లీ రావొద్దని భావించారు. గొప్ప ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిపించి హైదరాబాద్‌లో మూసీపై డ్రైనేజీ వ్యవస్థ నిర్మించారు. పాతబస్తీ అంటే.. వెనుకబడిన ప్రాంతంగా పేరు స్థిరపడిపోయింది. ఓల్డ్ సిటీ అంటే.. ఒరిజినల్ సిటీ అని భావించి అభివృద్ధి చేయాలని నిర్ణయించాం" అన్నారు.

**హైడ్రా.. ప్రజల ఆస్తులను రక్షించేది**

"హైడ్రా అంటే.. ఇళ్లు కూల్చేది అన్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేశారు. హైడ్రా అంటే ప్రభుత్వ, ప్రజల



ఆస్తులను రక్షించేది. చిన్న వర్షం వస్తే.. నగరంలో కాలనీలు మునిగిపోతున్నాయి. పేదల కాలనీలకు వెళ్లే దారులను పెద్దలు ఆక్రమిస్తున్నారు. కబ్జాకు గురైన చెరువులు, నాలాలు, కాలనీల రోడ్లను హైడ్రా రక్షిస్తోంది. వర్షం వస్తే.. రోడ్లపై కూలిన చెట్లను హైడ్రా నిమిషాల్లోనే తొలగిస్తోంది. లేక్‌వ్యూ ఫేస్‌తో చెరువుల పక్కన కొందరు ఫామ్‌హౌస్‌లు, గెస్ట్ హౌస్‌లు నిర్మించుకున్నారు. వాటి నుంచి వ్యర్థాలు, మురుగునీటిని చెరువుల్లోకి వదులుతున్నారు. చెరువులు, నాలాలు ఆక్రమించిన వారికే హైడ్రా అంటే భయం. వరదనీరు ప్రవహించాల్సిన నాలాలపై ఇళ్లు, అపార్టుమెంట్‌లు వెలిశాయి. మూసీ పక్కన పడుకుంటే అక్కడ కష్టాలు ఎలా ఉంటాయో ఆ నేతలకు తెలుస్తాయి" అన్నారు.

**భాజపా చేస్తే ఒప్పు.. మేం చేస్తే తప్పా?**

"మూసీని ప్రక్షాళన చేసి నగరవాసులకు మంచి జీవితం ఇవ్వాలని భావించాం. భాజపా ప్రభుత్వం గంగా నది, యమునా నదిని ప్రక్షాళన చేయలేదా? నదుల ప్రక్షాళన భాజపా చేస్తే ఒప్పు.. మేం చేస్తే తప్పా? మోదీ, యోగి చేస్తే గొప్ప.. తెలంగాణ ప్రజలు చేసుకుంటే తప్పా? మూసీలో ఆక్రమణలు తొలగిస్తే రియల్ ఎస్టేట్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల్లో అభివృద్ధి పనులు చేపడితే దాన్ని కూడా అడ్డుకున్నారు. ఐఎంజీ భారత్ అనే సంస్థ చేతిలో ఉన్న 400 ఎకరాల భూములను మేం కాపాడాం. 400 ఎకరాలు ప్రైవేటు వ్యక్తి చేతుల్లో ఉంటే గత ప్రభుత్వం పదేళ్లు పట్టించుకోలేదు. మా ప్రభుత్వం కోర్టులో పోరాడి 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. ఈ భూముల్లో కంపెనీలు నిర్మిస్తే లక్ష ఉద్యోగాలు వస్తాయని భావించాం. నగరం అభివృద్ధి కాకుండా, కొత్త ఉద్యోగాలు రాకుండా అడ్డుకున్నారు" అని విమర్శించారు.

# రేవంత్ ఫ్రస్టేషన్ దేనికి

**హైదరాబాద్ :** " నన్ను ఎవడూ నమ్మడం లేదు. అప్పులు పుట్టే పరిస్థితి లేదు. చివరికి బ్యాంకులు కూడా దొంగలను చూసినట్టు చూస్తున్నాయి. ఏ ప్రజా పథకం రద్దు చేయాలో మీరే చెప్పండి. వస్తున్నా ఆదాయం పింఛన్లకు, జీతాలకు, పాత అప్పుల వడ్డీలు కట్టడానికే సాలుతోంది"ఇవీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై చేసిన వ్యాఖ్యలు. ఒక రకంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసినట్టుగా ఆయన ప్రకటించారు.. ఇది రేవంత్ రెడ్డి అనుభవలేమి, కెసిఆర్ చేసిన రుణాలకు ఇది ఒక మచ్చు తునక. అయితే రేవంత్ రెడ్డి పదేపదే కేసీఆర్ వల్లే ఇదంతా అని చెప్తే జనాలు నమ్మే పరిస్థితి లేదు. స్థూలంగా చెప్పాలంటే ఇది రేవంత్ రెడ్డి చేత కానితనానికి నిదర్శనం. "వాస్తవానికి మూడు లక్షల కోట్ల అప్పు ఉందని అప్పుడు చెప్పారు. ఇప్పుడేమో అది 8.5 లక్షల కోర్టుగా కనిపిస్తోందని" రేవంత్ రెడ్డి నిర్వేదం వ్యక్తం చేస్తున్నాడు. ఇది ఒక రకంగా డిబేటబుల్ ప్రశ్న అయినప్పటికీ.. ఎన్నికల సమయంలో అన్ని హామీలు ఇచ్చినప్పుడు రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆర్థిక పరిస్థితి గురించి అవగాహన లేదా.. అంటే జనం ఓట్లు వేసిన తర్వాత.. తీరికగా ఇలాంటి సమాధానం చెబుదామని అనుకున్నారా.. జనాన్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఇలా మాట్లాడటం దీనికి సంకేతం.. అసలు ఈ జాబితాలో భారత రాష్ట్ర సమితి.. కాంగ్రెస్ పార్టీ రెండూ ఒకే తానులో ముక్కలు కదా. 2023 ఎన్నికల్లో కేసీఆర్ కూడా ఇలాంటి పథకాలే బొచ్చెడు అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టాడు. పోనీ అధికారంలోకి వస్తే కేసీఆర్ వీటన్నిటిని అమలు చేసేవాడా? తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే సత్తా లేదని రేవంత్ రెడ్డి అంటున్నాడు. ఇదే మాట మీద రేవంత్ రెడ్డి నిలబడి ఉంటాడా.. దాదాపు అసాధ్యం. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీకి కొంతలో కొంత ఆర్థిక సర్దుబాటు ఇచ్చే రాష్ట్రం తెలంగాణ మాత్రమే. కర్ణాటక నుంచి పెద్దగా ఫాయిదా లేదు. హిమాచల్ ప్రదేశ్ నుంచి అంతగా హార్దిక భరోసా ఉండదు. సో ఏతా వాతా చూస్తే రేవంత్ రెడ్డి కంటే ముందు మీనాక్షి నటరాజన్ తెర ముందుకు వస్తుంది.. అధికారులతో భేటీలు పెడుతుంది. అధికారం ముఖ్యం.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రేవంత్ రెడ్డి ముందు ఒక ఫైల్ పెడుతుంది. చివరికి ప్రభుత్వమే రాజీ పడాలి. సరెండర్ అవ్వాలి. ఎందుకంటే ఉద్యోగులతో ఏ ప్రభుత్వం కూడా యుద్ధాన్ని కోరుకోదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భవిష్యత్తులో చేసేది కూడా అదే.తమిళనాడు ముఖ్యమంత్రిగా జయ లలిత ఉన్నప్పుడు.. ప్రభుత్వ ఉద్యోగులకు చుక్కలు చూపించింది. ఉద్యోగులను తన కాళ్ళ మీద పడేవిధంగా చేసుకుంది. అయితే ఈ ఉదంతం రేవంత్ రెడ్డికి తెలియదా? రేవంత్ రెడ్డికి ఎవరూ చెప్పడం లేదా.. ఒకవేళ చెప్పిన రేవంత్ రెడ్డి వినిపించుకునే పరిస్థితి లేదా.. ప్రభుత్వ ఉద్యోగులు అంటే ఈ రాష్ట్రమనే కాదు దేశంలోని అని రాష్ట్రాలకూ ఒకరకంగా వాళ్ళు అల్లుళ్లు. ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ.. లోకం సర్వనాశనమైనా సరే.. రైతులు ఆత్మహత్య చేసుకున్నా.. మిడిల్ క్లాస్ ప్రజలు కన్నీళ్లు పెడుతున్నా.. నిరుద్యోగులు అవస్థలు పడుతున్నా.. జానే దాన్. ఎవడు ఎక్కడికి పోయినా పర్వాలేదు.. మేం చల్లగా ఉంటే చాలు అనుకునే ధోరణి ఉద్యోగులది.. ఇంత స్థాయిలో జీతాలు తీసుకుంటున్నప్పటికీ ఉద్యోగులలో జవాబు దారితనం ఉందా అంటే? వీసమెత్తు కూడా ఉండదు. పైగా ఉద్యోగుల జీతాల కోసమే రాష్ట్రాల ఆదాయంలో పావు వంతు వెళ్తోంది.. అనేక కేసుల్లో పట్టుబడుతున్నప్పటికీ ఉద్యోగ సంఘాల నాయకులు తాము పనితీరు మార్చుకుంటామని.. అవినీతికి పాల్పడమని ఇంతవరకు చెప్పిన దాఖలాలు లేవు. పోనీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లించిన రేవంత్ రెడ్డి ఉద్యోగుల మీద ఎప్పుడైనా దృష్టి సారించాడా? లేదా అవినీతి కేసుల్లో సీరియస్ గా ఎఫర్ట్ పెట్టాడా? ఇంతవరకు ఒక్కరికైనా శిక్ష పడిందా? కనీసం ఒక అవినీతి అధికారైన జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడా.. వందల కోట్లు మింగినా.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినా.. ఇప్పటికీ అదే డిపార్ట్మెంటల్ ఎంక్వయిరీ పేరుతో కేసుల్ని పక్కదారి మళ్ళి ప్రయత్నమే జరుగుతుంది. చివరికి అవినీతి కేసుల్లో ఇరుక్కుపోయిన ఉద్యోగులను అదే పోస్టులలో నియమించి తరిస్తోంది ఈ ప్రభుత్వం. ప్రక్షాళన పక్కనపెట్టి.. చేయాల్సిన పనులను పక్కనపెట్టి.. నన్ను కోసుకున్నా రూపాయి కూడా లేదని రేవంత్ రెడ్డి చెప్పడం నిజంగా పాలన లేమితనం..

## మందుపాతర పేలి ముగ్గురు పోలీసులు మృతి

**ములుగు :** తెలంగాణలోని ములుగు జిల్లా వాజేడులో మందుపాతర పేలుడు సంభవించింది. మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ముగ్గురు పోలీసులు మృతిచెందగా పలువురికి గాయాలు అయినట్లు సమాచారం. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం పోలీసులు కూంబింగ్ చేస్తుండగా మందుపాతర పేలినట్లు తెలిసింది. అయితే ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులు ధ్రువీకరించలేదు. ఆపరేషన్ కర్రెగుట్ట పేరుతో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని అటవీ ప్రాంతాన్ని పోలీసులు, కేంద్ర బలగాలు జల్లెడపడుతూ తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం రోజువారీ కూంబింగ్ కోసం వెళ్లిన సమయంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలడంతో ముగ్గురు పోలీసులు మృతి చెందినట్లు సమాచారం.

## ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన భారత సైన్యానికి సెల్యూట్ : ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి



**పరిగి :** దేశ రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా మద్దతు పలుకుతామని పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతమొందించిన భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం పరిగిలోని కొడంగల్ క్రాస్‌రోడ్డులో నిర్వహించిన ప్రదర్శనలో ఎమ్మెల్యే మాట్లాడారు. భారత సైన్యం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేసినందుకు సైన్యానికి సెల్యూట్ చెప్పారు. భారత దేశ పౌరులను, ఎల్లవేళలా దేశాన్ని కాపాడుతున్న సైన్యం సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. దేశ భద్రత విషయంలో పార్టీలకతీతంగా మద్దతు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, నాయకులు లాల్‌క్రిష్ణప్రసాద్, పాలాది శ్రీనివాస్, చిన్న నర్సింలు, విజయకుమార్‌రెడ్డి, హన్మంతు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్‌కి ఇండియన్ ఆర్మీ సరైన గుణపాఠం చెప్పింది

-మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్ధవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారతసైన్యంపై ప్రశంసలు కురిపించారు. ఇవాళ(గురువారం)కోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవడంతో ఈరోజు(మే8) సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని భారత సైన్యానికి సంఘీభావంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. అయితే, ఆర్మీ సంఘీభావ ర్యాలీ భద్రతపై పోలీసులు సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రతను అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్ పర్యవేక్షిస్తున్నారు. సెక్రటేరియట్ నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు సంఘీభావ ర్యాలీ చేయనున్నారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, అధికారులు, పోలీసులు పాల్గొననున్నారు. సంఘీభావ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## వేసవి ఎండల్లో అకాల వానలు.. ఎందుకీ వైపరీత్యం..

**హైదరాబాద్ :** వేసవి కాలంలో, ముఖ్యంగా మే నెలలో, తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 42?45 డిగ్రీల సెల్సియస్‌కు చేరుతాయి. అయితే, ఈ సంవత్సరం వాతావరణంలో ఆకస్మిక మార్పులు కనిపిస్తున్నాయి. విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ప్రకారం, ఈ అసాధారణ వర్షాలకు ఆరు ప్రధాన కారణాలు ఉన్నాయి.

**ఉపరితల ద్రోణులు, ఆవర్తనాలు:**

ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, బంగాళాఖాతం ప్రాంతాల్లో ఏర్పడే ఉపరితల ద్రోణులు తెలుగు రాష్ట్రాల్లో ఈదురు గాలులు, వర్షాలకు కారణమవుతున్నాయి.

అల్పపీడన ప్రభావం: బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనాలు ఆకస్మిక వర్షాలు, పిడుగులను తెస్తున్నాయి.

అధిక ఉష్ణోగ్రతలు: అధిక ఉష్ణోగ్రతలు సాయంత్రం వేళల్లో వాతావరణ అస్థిరతను సృష్టించి, వర్షాలకు దారితీస్తున్నాయి.

స్థానిక వాతావరణ అస్థిరత: సముద్రం నుంచి వచ్చే తేమ వాయువులు, ఉష్ణోగ్రతల వ్యత్యాసాలు స్థానికంగా వర్షాలను ప్రేరేపిస్తున్నాయి.

సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల: బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం తేమ స్థాయిలను పెంచి, వర్షాలకు కారణమవుతోంది.

అర్బన్ హీట్ ఐలాండ్ ఎఫెక్ట్: హైదరాబాద్, విశాఖపట్టణం వంటి నగరాల్లో పట్టణీకరణ వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి, సాయంత్రం వర్షాలు కురుస్తున్నాయి.

అకాల వర్షాల ప్రభావం..

ఈ ఆకస్మిక వర్షాలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ప్రభావం చూపాయి. ఆంధ్రప్రదేశ్‌లో పిడుగులు, ఈదురు గాలుల కారణంగా 8 మంది మరణించారు, వీరిలో తిరుపతి, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో బాధితులు ఉన్నారు. తెలంగాణలో భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

పంట నష్టం: మామిడి, అరటి, బొప్పాయి, వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నూజివీడులో 100 ఎకరాలకు పైగా మామిడి పంట నష్టపోగా, చిత్తూరు జిల్లాలో వర్షాలు, గాలులు మామిడి రైతులకు నష్టం కలిగించాయి. తెలంగాణలో 25,000 ఎకరాల్లో పంట నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేశారు.

ధాన్యం నష్టం: కొనుగోలు కేంద్రాల్లో ఉన్న 5,000 టన్నుల ధాన్యం తడిసి నాశనమైంది.

మౌలిక సదుపాయాల నష్టం: తెలంగాణలో చర్లపల్లి రైల్వే స్టేషన్, సిద్ధిపేటలోని టోల్ గేట్ పైకప్పులు గాలులకు దెబ్బతిన్నాయి.

**ప్రాంతాల వారీగా వర్షాల తీవ్రత**

ఆంధ్రప్రదేశ్: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి. కాకినాడలో మే 4న 100.5 మి.మీ. వర్షపాతం రికార్డయింది. ప్రకాశం, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.

తెలంగాణ: ఖమ్మం, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌లో సాయంత్రం వేళల్లో తేలికపాటి వర్షాలు, ఉదయం 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA**, ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 4-1-47, Kothur Janda, Hanmakonda, Warangal Urban - 506001, Telangana.
Editor : **SIRIKONDA MARIA**, **RNI No. TELTEL/2015/65064**, E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.